12-9Pg1exHMNWJQE.qxd:12-9Pg1exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 225 పేజీలు: 12 వెల: 6.50

సెమీ కండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్: ప్రధాని 5లో

విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ 4లో

# పూర్తిగా ఆదుకుంటాం

## ఏలేరు వరదబాధితులకు సిఎం చంద్రబాబు హామీ

### జరిగిన నష్టానికి పరిహారం అందిస్తాం

### ఏలేరు ఆధునీకరణకు కట్టుబడి ఉన్నాం: సిఎం



బుధవారం ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం ముంపుకు గురైన రాజుపాలెం గ్రామం పర్యటించారు. ఈ పర్యటనలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి జెసిబి ద్వారా రాజుపాలెం నీట మునిగిన వరి పొలాలను, జనవాసాలను పరిశీలించారు. ఎస్సీ కాలనీలోనికి వెళ్లి ముంపు బాధిత ప్రజలను పరామర్శించారు. ఏలేరు జలాశయం నుంచి నీటి విడుదల కారణంగా గండిపడిన ప్రాంతాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.. సిఎం చంద్రబాబుకు చూపించి, పరిస్థితులను వివరించారు. అనంతరం రాజుపాలెం గ్రామ సచివాలయం దగ్గర ముంపు ప్రభావిత ప్రజలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సిఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఏలేశ్వరం జలాశయానికి ఒకేసారి 47వేల క్యూసెక్కులు నీరు చేరడంతో 27వేల క్యూసెక్కుల నీటిని దిగు >>2

## వరికి ఎకరాకు 10 వేలు

### శనివారపుపేట కాజ్‌వేకు రూ. 15 కోట్లు: సిఎం చంద్రబాబు

**ఏలూరు,సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** వరదల కారణంగా దాదాపు అన్నీ ప్రాంతాలలోను రైతులు ప్రజలు నష్టపోయారని రైతుల బాధ వర్ణనాతీతమని సిఎం చంద్రబాబు అన్నారు.సోమవారం హెలికాప్టర్‌లో ఉండవల్లిలో బయలుదేరి ఏలూరు ప్రాంతంలోని ముంపుప్రాంతాలను ఆయన ఏరియల్ వ్యూ ద్వారా చూసారు. రోడ్డు మార్గం ద్వారా తమ్మిలేరు వరద ప్రవా >>2

# సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ భారత్



## 6 కోట్ల మందికి లబ్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్లకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని 70 ఏళ్లు నిండిన వృద్ధులందరికీ వర్తింపచేస్తు నిర్ణయం తీసుకుంది. దీనితో దేశంలోని ఆరుకోట్లమంది వృద్ధులకు ప్రయోజనం కలుగుతుంది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని కూడా పెంచేఎందుకు కేంద్రం భారీ నిధులు కేటాయించింది. అలాగే జలవిద్యుత్ ప్రాజెక్టులద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు నిధులు కేటాయించింది. కేబినెట్ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. దేశంలో 70 ఏళ్లపైబడిన సీనియర్ సిటిజన్లకు కూడా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యబీమా పథకం వర్తింపచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనిర్ణయంలో కేంద్రం గొప్ప మానవతా దృక్పథం ఉందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సుమారు ఆరుకోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఐదు లక్షలవరకూ ఉచిత చికిత్స సౌకర్యం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. 2018లో ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా పథకం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ హెల్త్‌కార్డులు అందిస్తారు. ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రిలోచేరితే ఈకార్డును ఉపయోగించి ఐదు లక్షలవరకూ వైద్యసేవలు ఉచితంగా అందుకుంటారు. తాజా కేంద్రనిర్ణయం వల్ల 4.5 కోట్ల వరకూ ఉన్న కుటుంబాల్లోని ఆరుకోట్ల సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరుగుతుందని వెల్లడించారు. >>2

# వరద నష్టం అంచనా వేస్తున్న కేంద్ర బృందం

## పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించిన అధికారులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు రాష్ట్రానికి ప్రత్యేక కేంద్ర బృందం వచ్చింది.వీరి పర్యటనకు వీలుగా రూట్ మ్యాప్ అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదికఉ అధికారులు రూపొందించారు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు.. వివిధ శాఖల అధికారులతో కేంద్ర బృందం భేటీ శాఖల వారీగా జరిగిన నష్టాన్ని వివరించింది. అధికారులు. ఎపిఎస్డిఎంఎ కార్యాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు రాష్ట్ర అధికారులతో కేంద్ర బృందం. సమావేశమైంది. వరద సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును వివరించిన అధికారులు, వరద ప్రభావిత ప్రాంత బాధితులకు కోటికి పైగా ఆహార ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశామని, వరద సహాయక చర్యల్లో భాగంగా బాధితులకు ఆహారం, త్రాగు నీరు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సాయం అందించామని వెల్లడించారు. వేలాది మంది ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముంపు ప్రాంతాలు, సహాయక చర్యలను కేంద్రబృందానికి అధికారులు వివరించారు. విజయ వాడ పురపాలక పరిధిలో దెబ్బతిన్న ప్రాంతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కేంద్ర బృందానికి చూపించిన అధికారులు, ఇళ్లలో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ పరికరాలు,వాహనాలు, గృహోపకరణాలను సిబ్బందితో మరమ్మత్తులు చేయిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమం డైరెక్టర్ డా.ఎ.ఎల్.వాగ్మెర్ నేతృత్వంలో నేడు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించనున్న కేంద్ర బృందం. కేంద్ర బృందంలో సభ్యులు అనిల్ సుబ్రహ్మణ్యం, కేంద్ర హోం వ్యవహారాల జాయింట్ సెక్రటరీ డా.ఎ.ఎల్.వాగ్మెర్ వ్యవసాయం రైతు సంక్షేమం, డైరెక్టర్, మహారాష్ట్ర, రాకేష్ కుమార్, రోడ్లు, రవాణా మరియు హైవేస్ చీఫ్ ఇంజినీర్ , విజయవాడ, ఆర్.బి.కౌల్, ఆర్థిక శాఖ కన్సల్టెంట్, న్యూఢిల్లీ, ప్రదీప్ కుమార్, గ్రామీణఅభివృద్ధిశాఖ డిప్యూటీ సెక్రటరీ డా.ఎస్.వి.ఎస్.పి.శర్మ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో శాస్త్రవేత్త. అధిక వర్షాలు, వరదల కారణంగా జరిగిననష్టాన్ని పరిశీలించి అంచనా వేసేందుకు ప్రత్యేకబృందం రాష్ట్రానికి వచ్చింది. >>2

## ప్రకాశం బ్యారేజ్ వద్ద సాగుతున్న

# బోట్ల తొలగింపు

### పడవలను ముక్కలు చేసి తీసేందుకు యత్నం

### నదిలో 12 అడుగుల లోతుకు వెళ్లి కటింగ్ చేస్తున్న బృందం



ప్రకాశం బ్యారేజివద్ద బోట్లను క్రేన్లద్వారా తొలగిస్తున్న దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లు తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీయడం సాధ్యం కాకపోవడంతో ముక్కలు చేసి తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నిన్న భారీ క్రేన్లతో బోట్లను తొలగించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉండటంతో అది సాధ్యపడలేదు. దీంతో నది లోపలికి దిగి పడవలను గ్యాస్ కట్టర్లతో ముక్కలు చేసే డ్రైవింగ్ టీంలను అధికారులు రంగంలోకి దించారు. విశాఖ నుంచి వచ్చిన పదిమంది డైవింగ్ సభ్యుల బృందం బుధవారం ఉదయం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని పనులు ప్రారంభించింది. ఆధునిక పరికరాలతో నది లోపలికి వెళ్లి భారీ పడవలను రెండు ముక్కలు చేసే పని ప్రారంభించారు. గతంలో పులిచింతల వద్ద గేటు కొట్టుకుపోయినప్పుడూ అలాగే పలు చోట్ల ఈ తరహా పనులు సమర్థవంతంగా చేసిన అనుభవం ఉన్న సీలయన్ సంస్థకు చెందిన డైవింగ్ టీం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టింది. ఆక్సిజన్ సిలిండర్లను తగిలించుకుని స్కోబా డైవింగ్ చేస్తూ నదిలో 12 అడుగులు లోపలికి వెళ్లిన సభ్యులు కట్టర్లతో బోట్లను ముక్కలుగా కోస్తున్నారు. పది మంది సభ్యుల్లో ఒక్కో విడతలో ఇద్దరు చొప్పున వెళ్లి గంటపాటు కటింగ్ చేయనున్నారు. సాయంత్రానికి ఒక పడవను తొలగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెస్క్యూ పనులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వేగంగా పడవలను తొలగించాలని ఇంజినీర్లు అధికారులను ఆదేశించారు. రోజుకు ఒక బోటు చొప్పున కనీసం 3 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు మంత్రికి వివరించారు.

**పడవల తొలగింపునకు ఎయిర్ బెలూన్లు : మంత్రి నిమ్మల**

ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లకు అడ్డుపడిన పడవలను నీటిలోనే కత్తిరించి తొలగించడానికి విశాఖపట్నం నుంచి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని >>2

## ఘోర ప్రమాదం

# మినీ లారీబోల్తా 7గురు దుర్మరణం

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు11, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాలను అనుసంధానం చేసే రహదారి రక్తసిక్తమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మినీలారీ రూపంలో మృత్యువు 7గురిని బలిగొంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామం నుంచి జీడిపిక్కల లోడుతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తాడిమళ్లకు మినీలారీ బయలుదేరింది. ఆరిపాటి దిబ్బలు- చిన్నాయిగూడెం రహదారిలోని దేవరపల్లి మండలం చిలకావారిపాకలు సమీపంలో అదుపు తప్పి పంట బోదెలోకి వాహనం దూసుకువెళ్లి తిరగబడింది. ఆ సమయంలో వాహనంలో 9 మంది సభ్యులు ఉండగా డ్రైవర్ తప్పించుకుని పరారయ్యాడు. వాహనం తిరగబడిన సమయంలో జీడిపిక్కల బస్తాల కింద చిక్కుకుని 7గురు దుర్మరణం చెందారు. గాయపడిన వారిలో ఒకరిని ఘంటా మధు (తాడిమళ్ల)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. డీఎస్పీ దేవకుమార్, ఎస్సైలు శ్రీహరిరావు, సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకావారిపాకలు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద ఘటనపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం >>2



# అక్టోబర్ నుండి కొత్త మద్యం విధానం

### - మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్సార్సీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత ఆదాయం పెంచుకునేలా ఆదాయానికి గండి కొట్టేలా గత ప్రభుత్వం మద్యం పాలసీని అమలు చేసిందని మండిపడ్డారు. నాటి మద్యం పాలసీ కారణంగా ప్రజల ఆరోగ్యం నాశనమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీ భేటీప్రస్తుతం ఉన్న మద్యం పాలసీని సమీక్షించినమంత్రి వర్గ ఉపసంఘం వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలపై అధ్యయనం చేయాలని కమిటీలో చర్చించారు.మద్యం పాలసీ రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీకి ఇదే తొలి సమావేశం ఐదుగురు మంత్రులతో మద్యం విధానంపై అధ్యయనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైనవిషయం తెలిసిందే.సబ్ కమిటీ సభ్యులు మంత్రులు కొల్లు రవీంద్ర,నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి తొలిసారిగా భేటీ >>2

# పర్యాటక హబ్‌గా విశాఖ

## శ్రీకాళహస్తి, గుడిమల్లాంలకు మహర్దశ

### దశలవారీగా సమీక్షలు: కేంద్రమంత్రి సురేష్ గోపి




బుధవారం మీడియాతో మాట్లాడుతున్న సురేష్ గోపి

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని విశాఖ తీరాన్ని పర్యాటక హబ్‌గా తీర్చి దిద్దుటకు ప్రత్యేకంగా కేంద్రం పరిశీలిస్తుందని తిరుపతి జిల్లాలోని చారిత్రక,పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శ్రీకాళహస్తి, గుడిమల్లం ఆలయాల అభివృద్ధికి మహర్థశ కల్పించనున్నట్లు కేంద్ర పెట్రోలియం,పర్యాటక శాఖ మంత్రి సురేష్‌గోపి అన్నారు. బుధవారం శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో మహిమాన్వితమైన రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్న సురేష్‌గోపి మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి రూ.150కోట్లతో అభివృద్ధికి సంబంధించి తనకు నివేదిక అందించారని అయితే అందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆదుకుంటామన్నారు. కేంద్రంలో ప్రధాని సూచనలతో పర్యాటకశాఖ మంత్రి షేకావత్ పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పర్యాటకం అభివృద్ధికి సంబంధించి విస్తృతంగా చండీఘడ్,గోవా, షిల్లాంగ్‌లలో సమావేశాలు నిర్వహించామన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. మరో సమావేశం విశాఖలో ఏర్పాటు చేయాల్సి ఉండగా ప్రకృతి వైపరీత్యం వల్ల నిర్వహించలేక పోయామన్నారు.

**తిరుపతికి ఆర్థిక సహాయం అవసరం లేదు:**

తిరుపతి జిల్లాలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమలకు సంబంధించి ఆదుకొనుటకు ఆర్థిక సహాయం అవసరం లేదన్నారు.అయితే తిరుపతికి పరిసరాల్లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఉందని అలాగే శ్రీకాళహస్తి తిరుపతిలకు సమీపంలో గుడిమల్లాం పరశురామేశ్వరాలయం ఉందని వాటి అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ ప్రాంతాలను ఆధ్యాత్మిక క్షేత్రాలుగానే కాకుండా పర్యాటక కేంద్రాలుగాకూడా అభివృద్ధి సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఇక్కడ భక్తులు,పర్యాటకులకు అవసరమైన ఎమినిటీస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం ప్యాకేజీలను రూపొందిస్తామన్నారు.

**రాబోవు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని..**

రాబోవు తరాలకు అవగాహన కల్గించుటకు వారి అవసరాలను వారి మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్రమోడీ సూచనల మేరకు సంబంధితశాఖకు చెందిన షెకావత్ పలు ప్రణాళికలు రూపొందించారన్నారు.వాటిని అమలు చేయటానికి సాధ్యాసాధ్యాలను రాష్ట్రాల సహకారాలను తీసుకొనుటకు ప్రత్యేక >>2

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

### 11 రోజుల తరువాత తన ఛాంబర్‌లో అడుగుపెట్టిన సిఎం



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు బుధవారం సాయంత్రం తరువాత సచివాలయంలో అడుగుపెట్టారు.11 రోజుల అనంతరం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో అడుగుపెట్టి,వివిధంశాలపై అధికారులతో చర్చించారు. విజయవాడతో సహా ఎన్టీఆర్, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాలు వరదలకు దెబ్బతిన్నాయి.అనుసరణగా కురిసిన వర్షాలకు ఉమ్మడి గోదావరి,విశాఖ,శ్రీకాకుళం జిల్లాలు నష్టాన్ని చవి చేసాయి.గత శతాబ్దంలో 1970 దశకం తరువాత అనుహ్యంగా విజయవాడ వరద ముంపునకు గురైంది.వారి వర్షాలు,కృష్ణానది వరద >>2

## పదేళ్లుగా ప్రజాస్వామ్యం

# విచ్ఛిన్నం



### అమెరికాలో మీడియాతో రాహుల్

### విదేశీ గడ్డపై భారత్‌ను అవమానించడం రాహుల్‌కు అలవాటే : అమిత్‌షా

**వాషింగ్టన్, సెప్టెంబర్ 11:** ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ బిజెపి విధానాలపై చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. గత పదేళ్లలో భారత్‌లో ప్రజాస్వామ్యం విచ్ఛిన్నమైందని, కానీ ప్రస్తుతం నిలదొక్కుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రులు, కీలక బిజెపినేతలు సైతం విమర్శల దాడిచేస్తున్నారు. న్యూఢిల్లీలోని సోనియా నివాసం వద్ద బిజెపి కార్యకర్తలు పెద్దపెట్టున నిరసన ప్రదర్శన నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అగ్రనేతలపైనా నిరసన నినాదాలు చేసారు.

రాహుల్ గాంధీ తన అమెరికా పర్యటనలో వాషింగ్టన్ డిసిలోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ భారతప్రజాస్వామ్య వ్యవస్థ విచ్ఛిన్నం అయిందని, ఇటీవలికాలంలోనే కొంత నిలదొక్కుకుంటున్నదని పరోక్షంగా ఇండియా కూటమి విజయాన్ని ప్రస్తావిస్తూ చెప్పారు. ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ దానిని పడగొడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని మా నుంచి దూరంచేశారు. అదంతా నా కళ్లముందే జరిగింది. మా శాసనసభ్యులు అనూహ్యంగా బిజెపి సభ్యులయ్యారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి జరిగింది. బలహీనంగా మారిపోయింది. ఇప్పుడు దానిని నిలబెట్టేందుకు పోరాటం జరుగుతోంది అని రాహుల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు చూస్తే భారత ప్రజాస్వామ్యంపై మరింత ఆశ కలుగుతోందన్నారు. మేం ఎన్నికల్లో పోటీ చేసేముందు మా పార్టీ బ్యాంకు ఖాతాలన్నీ స్తంభించాయి. ఏదైనా ప్రజస్వామ్య దేశంలో ఇలా జరిగి ఉంటుందో, లేదో నాకు తెలియదు. ఇలాంటి పరిస్థితులు సిరియా, ఇరాక్‌లలో ఉండవచ్చు. ఎన్నికల ముందు మా కోశాధికారిని అడిగితే డబ్బు లేదన్నారు. కానీ మా ముందు ఓటరు ఉన్నాడు. అతడితోనే మేం మాట్లాడాం.

నాపై దాదాపు 20 కేసులు పెట్టారు. భారత చరిత్రలో పరువునష్టం కేసులో జైలు శిక్షను ఎదుర్కొన్న ఏకైక వ్యక్తిని నేను. మా ముఖ్యమంత్రి ఒకరు ఇప్పుడు జైల్లోనే ఉన్నారు. కానీ మాకు భారతీయ ఓటరు ఉన్నాడు. అతడు రాయివలె దృఢంగా నిలబడి ఉన్నాడు. కానీ అతడు పనిచేయడానికి కావాల్సిన ఆర్కిటెక్చర్ అక్కడలేదు అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే ప్రధాని మోడీపై విమర్శలు చేశారు. '21 శతాబ్దంలో ఆధునిక దేశ ప్రధానమంత్రి ఒకరు నేను దేవుడితో మాట్లాడుతున్నానని చెప్తున్నారు. నేను అందరికంటే భిన్నం అంటారు. తనని తాను జీవసంబంధమైన వ్యక్తిని కాదంటారు. ఆప్రధానిని మేం ఓడించామని మాకు తెలుసు' అని తెలిపారు. అలాగే ప్రజాస్వామ్యంలో వ్యవస్థల పనితీరు దెబ్బ >>2

12-9pg2exHMNWJQE.qxd:12-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1





బుధవారం తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# వరికి ఎకరాకు 10 వేలు

>> హాన్ని పరిశీలించారు. అనంతరం సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు,తమ్మిలేరు ప్రాంతాలలో వరద కారణంగా జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వివరించారు.ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ముఖాముఖీ మాట్లాడారు.బుడమేరు గండ్లను మంత్రుల దగ్గరుండి పూడ్పించారని దాదాపు 10రోజుల వరదతో యుద్ధం చేయడం వల్లే ఇప్పటికి బయటపడ్డామన్నారు. ఎంతో ముఖ్యమైన ప్రకాశం బ్యారేజిని బోట్లుతో విధ్వంసం చేయాలని చూసారని నేరస్తులు రాజకీయ ముసుగులో తిరుగుతున్నారని విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వ్యక్తిని ఆదుకుంటామని ఈ నెల 17లోగా బాధితులకు పరిహారం అందిస్తామన్నారు. ఏలూరు నగరంలోని శనివారపుపేటలో కాజ్‌వే నిర్మాణానికి ముఖ్యమంత్రి రూ.15కోట్లు మంజూరు చేసారు.పోలవరం పనులను కూడా త్వరలో ప్రారంబిస్తామన్నారు.వరద బాధితులకు 15వేల నుంచి 25వేలు మధ్య సాయం అందించేందుకు ఆలోచన జరుగుతోందన్నారు.వరి రైతులకు ఎకరాకు రూ.10వేల రూపాయలు పరిహారంగా అందస్తామన్నారు.ప్రతి నష్టాన్ని పారదర్శకతతో చూస్తామన్నారు.పంట సాగు చేసే వారిలో 70 శాతానికి పైగా కౌలురైతులు ఉన్నారని వారికి అండగా నిలిచి ఇన్‌పుట్ సబ్సిడీని వారి ఎకౌంట్లకు జయచేస్తామన్నారు.

పోలవరం పూర్తయి నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరువు ఉండదన్నారు.చింతలపూడి లిఫ్ట్ పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీరు అందేలా చూస్తామన్నారు. రాష్ట్ర మంత్రుల కొలుసు పార్థసారధి,డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య,కలెక్టర్ వెట్రి సెల్వి, నగర మేయర్ షేక్ నూర్జహాన్,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు,కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్,పత్సమట్ల ధర్మరాజు, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,జెసి పి.దాత్రిరెడ్డి, అల్లూరు ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిగా ఆదుకుంటాం

>> వకు విడుదల చేయడం జరిగిందన్నారు. లేకపోతే జలాశయానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీని ప్రభావంతో చాలా ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని చంద్రబాబు నాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, అధికార యంత్రాంగం సమయ స్ఫూర్తిగా వ్యవహరించడంతో కొంతమేర నష్టం తగ్గించార న్నారు. కిర్లంపూడిలో పంట అంతా దెబ్బతిందని తెలిపారు. గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా వరద ప్రాంతాలను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. తాను గత పది రోజులుగా కృష్ణానది వరదల కారణంగా విజయ వాడ వరద ప్రాంతాల పనులలో నిమగ్నమై ఉన్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఏలేరు ప్రాంతం ఆధునీకరణకు ఇచ్చిన సాయాన్ని ఖర్చు చేయలేదన్నారు. మళ్లీ తాను హామీ ఇస్తున్నామని రాబోయే రోజుల్లో ఏలేరు ఆధునీకరణ చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇండ్లలోకి నీరు చేరడం, పంట పోలాలు 65 ఎకరాలు దెబ్బతిన్నాయన్నారు. ప్రతీ ఎకరాకు 10వేలు, హెక్టార్‌కు 25వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం రైతులకి అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వరదల కారణంగా చాలా మంది నిరాశ్రయుల య్యారని వారందర్ని ఆదుకునేందుకు కట్టుబట్టలు, నిత్యవసరాలు నిమిత్తం ప్రతీ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో గాని, రాజుపాలెం గ్రామంలో చాలా మంది కట్టుబట్టలతో బయటకు వచ్చారని ప్రతీ ఒక్క ఇంటికి బట్టలు కూడా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. చాలా ఇండ్లు దెబ్బతిన్నాయని ఇల్లు పూర్తిగా దెబ్బతింటే ఆ ఇండ్లన్నింటికి కొత్త ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుంద న్నారు. అంతవరకు నష్ట పరిహారం అందించి, ఆదుకుంటామన్నారు. ఎవరైనా తోపుడు బండ్లు పాడైతే ఆ బాధితుల కోసం 10వేల రూపాయలు ఖర్చు చేసి ఆధునికమైన కొత్త తోపుడు బండ్లు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఆటో రిక్షా, సైకిల్ రిక్షా ఎక్కడైనా దెబ్బతిన్నట్లయితే ఒక్కొక్కరికి 10వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి ఈనెల 17వ తేదీ లోపు అందరికీ న్యాయం చేసేలా జిల్లా కలెక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ముంపుకు గురైన పంటలను కాపాడుకునే విధంగా అవసరమైన యూరియా, పోటాషియం ఎరువులు సరఫరా చేయాలని చెప్పడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఏలేరు కారణంగా వరదలు రాకుండా ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మానవతా దృక్పదంతో ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వరదల సమయంలో ప్రతీ ఒక్క జిల్లా కలెక్టర్లు రాత్రింబవళ్లు పనిచేశారన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాజకీయ నాయ కులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడంతో ప్రజలకు కొంతమేర ఇబ్బందులు తగ్గాయన్నారు. తుఫాన్ ప్రభావంతో జరిగిన అన్ని నష్టాలను అంచనా వేసి, అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. తొలుత సామర్లకోట జూనియర్ కళాశాల మైదానం నుంచి కాన్వాయ్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు జీ.రాగంపేట, వడ్లమూరు, గోరింట, దివిలి, పులిమేరు, చంద్రమాంపల్లి గ్రామ ప్రజలతో మాట్లాడారు. అదేవిధంగా దెబ్బతిన్న వ్యవసాయ పంట పొలాలను రైతులు సీఎం చంద్రబాబుకు చూపించారు. ఈ పర్యటలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పెద్దాపురం ఆర్డీఓ జే.సీతా రామారావు, జిల్లా పంచాయతీ అధికారి, కె.భారతి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్‌కుమార్, పశు సంవర్ధకశాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్యశాఖ జేడీ కరుణాకర్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, కిర్లంపూడి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను బహూకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మద్యం విధానం

>> అయ్యారు. ప్రస్తుతమున్న మద్యం పాలసీని కేబినెట్ సబ్ కమిటీ సమీక్షిస్తోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేసింది.మద్యం దుకాణాలు,బార్లు,బేవరేజెస్ కంపెనీల వంటి వాటిల్లో వివిధ రాష్ట్రాలు అమలుచేస్తున్న విధానాలను కేబినెట్ సబ్ కమిటీ పరిశీలిస్తోంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసి ఇచ్చిన అధికారుల నివేదికను మంత్రి వర్గ ఉపసంఘం పరిశీలిస్తోంది. మద్యం పాలసీ రూపకల్పనలో భాగంగా వివిధ వర్గాల నుండి అభిప్రాయాలు తీసుకోవాలనే యోచనలో కేబినెట్ సబ్ కమిటీ ఉన్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ప్రస్తుత మద్యం పాలసీ ముగియనుంది ఈ క్రమంలో మద్యం పాలసీ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది.సమావేశం అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కొత్త మద్యం పాలసీ రూపకల్పనపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగిందని తెలిపారు.మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తామని తెలిపారు. అక్టోబరు 1వ తేదీ నుండి కొత్త పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి వివరించారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నామన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు, నాసిరకం మద్యం కారణంగా ఎపిలో గంజాయి వినియోగం పెరిగిందని ఆరోపించారు.

# సచివాలయంలో సిఎం చంద్రబాబు

>> లతో పాటు దాదాపు రెండు దశాబ్దాల తరువాత బుడమేరు ఉగ్రరూపం దాల్చింది.ఎన్నడులేని రీతిలో విజయవాడ సగానికి పైగా ముంపులో చిక్కుకుంది.దాంతో సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లోనే 11 రోజులు బసచేసి. సహాయక చర్యలు పర్యవేక్షిం చారు.మోకాటిలోతు నీళ్లలో వరద ముంపు ప్రాంతాలకు వెళ్ళారు. భద్రతా సిబ్బంది వద్దం టున్నా ఆయన విజయవాడ ముంపు ప్రాంతాల్లో బోట్లు,ఫంట్లు,ట్రాక్టర్లపై వెళ్లి వరద బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం విజయవాడ సాధారణ స్థితికి రావడంతో ఆయన ఇతర జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనను ఈ ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసారు.బాధితులకు సహాయక భరోసా ఇచ్చారు.తరువాత హెలికాప్టర్‌లో నేరుగా సచివాలయం చేరుకున్నారు.తన కార్యాలయంలో పలు రంగాలపై ఆయన సమీక్షను నిర్వహించారు. ఇక రాష్ట్ర రాజధాని పునర్‌నిర్మాణంపై దృష్టి పెట్టాలని ఈ సమీక్ష సమావేశాల్లో సిఎం అధికారులను ఆదేశించారు.అమరావతి నిర్మాణాలు చురుగ్గా జరగాలని ఆదేశించారు.అక్టోబరు2 నుంచి నూతన మద్యం పాలసీతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు.

# బోట్ల తొలగింపు

>> జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. బ్యారేజీ, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. 120 టన్నుల సామర్థ్యం గల ఎయిర్ బెలూన్స్ వస్తున్నాయని, బుధవారం సాయంత్రానికి బోట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మంగళవారం ఆయన బోట్ల తొలగింపు పనులను పరిశీలించారు. పడవల వెలికితీతకు బేకం సంస్థ చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. మూడు బోట్లు ఒక దానికొకటి కలిపి కట్టి ఉంచారు. ఒక్కోదాని బరువు 40 టన్నులు, మూడూ కలిపి మొత్తం 120 టన్నులకు పెంచి బ్యారేజీని ఢీకొట్టేలా పంపడం దుర్మార్గం. అవి కౌంటర్ వెయిట్స్‌ను కాకుండా, కట్టడాలను తాకి ఉంటే మూడు జిల్లాలు బంగాళఖాతంలో కలిసిపోయేవి. అంతటి వరదలోనూ రూ.1.50 కోట్ల విలువైన బోట్లకు లంగరు వేసుకోలేదంటేనే ఇది కుట్ర అని అర్థమవుతోంది. బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు. మంగళవారం కాకినాడ నుంచి వచ్చిన బృందం 50 టన్నుల బరువు ఎత్తగలిగే భారీ క్రేన్లకు ఇనుప తాళ్లు కట్టి లేపేందుకు ప్రయత్నించినాన, పడవలు కదల్లేదు. ప్రకాశం బ్యారేజీ కవర్ స్లూయిజ్ గేట్లు, చైన్లు పనిచేయడం లేదని, వీటిని ఎప్పుడు ఏర్పాటు చేశారు? ఎప్పుడు పాడయ్యాయనే వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారుల్ని ఆదేశించారు.

# అంచనా వేస్తున్న కేంద్ర బృందం

>> ఇప్పటికే వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన అధికారులు. వరద పరిస్థితిని, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లి డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో కేంద్ర బృందానికి వివరించారు. భారీ వర్షాలు వరదల వల్ల 7 జిల్లాలు ప్రభావితం అయ్యాయని, పశ్చిమ గోదావరి , ఏలూరు కృష్ణా ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల పల్నాడు జిల్లాల్లో ప్రభావం ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక పునరావాస చర్యలను కేంద్ర బృందానికి తెలిపారు. వరదలు భారీ వర్షాల ధాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో ప్రజానీకం ఇబ్బంది పడ్డారని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, నేవీ సాయంతో సహాయక చర్యలు చేపట్టామని వెల్లడించారు. డ్రోన్లు, హెలికాప్టర్ ద్వారా బాధిత ప్రజలకు ఆహారం, త్రాగునీరు పాల ప్యాకెట్స్, బిస్కెట్స్ ప్యాకెట్‌లు పంపిణీ చేశామని తెలిపారు. ఏపీఎస్డిఎంఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల ప్రత్యేక బృందం సభ్యులు పరిశీలించారు.

# దుర్మరణం

>> చేశారు. ఏడుగురు కూలీలు ప్రాణాలు కోల్పోడం కలచివేసిం దని చంద్రబాబు అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. ఈ ఘటన బాధాకరమని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. జీడిపిక్కలు రవాణా చేసే వాహనం బోల్తాపడటంతో అందులో ఉన్న జట్టు కార్మికులు చనిపోయినట్లు సమాచారం అందిందని తెలిపారు. కష్టజీవులు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను తగిన విధంగా ఆదుకుంటుందని చెప్పారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 11/09/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 586969
2nd Prize Rs.7000/- 33628
3rd Prize Rs.3500/-
13921 30469 31362 34313 35965
49503 56586 70689 86876 91391
4th Prize Rs.200/-
0376 1905 2262 3306 4452
5403 6458 7980 8751 9135
5th Prize Rs.100/-
0033 1913 2328 2633 3549
3831 5313 5632 9157 9329
6th Prize Rs.50/-
0064 1468 3257 4781 6355 8244
0108 1899 3314 4846 6471 8334
0271 1972 3706 5057 6492 8568
0289 2000 3710 5271 6511 8634
0570 2088 3888 5339 6539 8712
0596 2104 4096 5369 6644 8718
0677 2459 4206 5391 6703 8745
0721 2532 4221 5419 6768 8840
0793 2547 4267 5423 7053 9146
0831 2679 4347 5464 7173 9250
1009 2790 4350 5478 7308 9393
1154 2862 4450 5576 7566 9481
1164 2903 4555 5733 7571 9611
1210 2971 4595 5738 7748 9799
1220 3072 4621 5876 7870 9899
1453 3111 4654 5967 8064
1459 3133 4681 6245 8214

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 891787
2nd Prize Rs.7000/- 28369
3rd Prize Rs.3500/-
01575 29820 30049 53918 55148
63802 65343 86328 88986 98029
4th Prize Rs.200/-
0134 0327 3387 3657 3984
4061 5595 7419 9099 9510
5th Prize Rs.100/-
0687 1363 1549 2515 3005
3219 3258 6905 9316 9586
6th Prize Rs.50/-
0243 1722 3636 5506 6989 8586
0300 1834 4059 5566 7254 8782
0403 2010 4199 5864 7374 8788
0528 2030 4230 5866 7436 8981
0611 2175 4264 5909 7555 9055
0632 2181 4277 5953 7594 9066
0682 2580 4293 5955 7760 9085
0756 2738 4347 6009 7789 9178
0777 2786 4359 6033 7825 9202
0801 2914 4470 6096 7926 9307
0808 3050 4652 6161 8101 9328
0937 3094 4800 6238 8417 9337
1222 3155 4841 6268 8426 9686
1352 3471 5090 6530 8440 9815
1366 3511 5272 6540 8450 9873
1444 3590 5435 6642 8465
1595 3635 5451 6808 8579

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 274619
2nd Prize Rs.7000/- 09027
3rd Prize Rs.3500/-
09765 17617 20921 26646 44385
61682 85077 87433 96501 96968
4th Prize Rs.200/-
0095 2426 2942 4047 4856
5556 7920 8328 8536 9350
5th Prize Rs.100/-
1111 2317 2580 5020 6902
6906 7949 8065 8685 9369
6th Prize Rs.50/-
0002 1864 3408 5438 6756 8566
0052 1987 3421 5505 6819 8732
0194 1994 3443 5527 6847 8789
0203 2085 3658 5610 6953 8839
0254 2123 3796 5645 7019 8952
0275 2198 3825 5746 7103 8961
0321 2286 3905 5814 7116 8966
0542 2530 4057 5815 7161 9056
0731 2558 4112 6014 7555 9152
0737 2610 4542 6067 7689 9262
0828 2835 4604 6226 7769 9516
0866 2924 4700 6305 7809 9601
1230 3019 4763 6308 7850 9624
1257 3224 5228 6347 8340 9657
1523 3241 5249 6434 8479 9878
1777 3293 5323 6585 8544
1824 3392 5354 6606 8545

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 945129
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
01870 20392 30523 53871 55800
62600 64101 67338 71884 85903
4th Prize Rs.200/-
3291 3403 3792 6738 7040
7185 7385 7791 9666 9936
5th Prize Rs.100/-
0620 1630 2486 5365 5520
6574 8399 8423 8565 8662
6th Prize Rs.50/-
0022 1650 4148 5959 7096 8263
0153 1721 4149 5991 7103 8511
0256 2001 4217 6209 7159 8653
0295 2206 4285 6391 7219 9111
0334 2822 4364 6462 7271 9181
0556 2889 4420 6560 7278 9260
0652 2890 4616 6573 7401 9370
0668 3010 4656 6687 7429 9372
0702 3274 5214 6703 7610 9405
0745 3314 5227 6737 7630 9416
0845 3447 5228 6798 7792 9493
0918 3476 5300 6821 7932 9531
1071 3628 5335 6954 7934 9633
1163 3857 5719 6956 7941 9766
1197 4086 5743 6980 7995 9951
1284 4107 5904 7050 8046
1323 4125 5906 7067 8182

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417733
2nd Prize Rs.7000/- 05445
3rd Prize Rs.3500/-
19058 24916 29099 32286 39537
41361 46033 59690 95560 96609
4th Prize Rs.200/-
0014 0357 0462 3792 4290
5533 5977 6473 6968 9489
5th Prize Rs.100/-
0708 3001 3312 3347 3602
6522 6570 7459 9506 9840
6th Prize Rs.50/-
0153 1706 3213 4728 6102 7868
0170 1875 3217 4743 6182 7976
0173 1991 3443 4967 6290 8013
0441 2100 3495 5073 6442 8139
0568 2131 3655 5103 6509 8362
0637 2218 3726 5258 6514 8702
0807 2547 3740 5260 6621 8869
0810 2552 3808 5271 6643 8967
0894 2648 3862 5348 6694 9115
0947 2668 3864 5406 6769 9120
0950 2708 4140 5564 6808 9385
1087 2798 4266 5569 6874 9449
1306 2813 4276 5699 7036 9716
1355 2893 4322 5737 7351 9895
1369 2925 4652 5784 7401 9995
1418 3084 4654 5986 7487
1610 3164 4711 6098 7544

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592286
2nd Prize Rs.7000/- 42128
3rd Prize Rs.3500/-
12797 30792 40230 43068 50194
61220 65467 67508 80295 96388
4th Prize Rs.200/-
0018 1879 2157 3131 3215
4102 6433 6532 7536 8566
5th Prize Rs.100/-
1042 1163 2227 2371 4473
5058 5310 5645 6916 9268
6th Prize Rs.50/-
0003 1804 3389 5020 7684 9130
0123 2008 3447 5142 7693 9142
0195 2054 3531 5268 7854 9309
0277 2198 3681 5407 8295 9317
0290 2232 4041 5537 8328 9348
0340 2252 4128 5542 8468 9474
0394 2277 4302 5616 8479 9495
0443 2287 4387 5866 8538 9539
0474 2449 4395 5930 8553 9750
0548 2456 4404 6016 8568 9804
0551 2529 4405 6206 8815 9810
0815 2672 4465 6317 8841 9816
0827 2691 4532 6744 9020 9866
1316 2997 4567 6915 9051 9883
1536 3195 4861 7147 9117 9992
1537 3373 4871 7272 9125
1759 3380 4997 7635 9129

## THE GOVERNMENT OF BODOLAND

Results of 11/09/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 968324
2nd Prize Rs.7000/- 27627
3rd Prize Rs.3500/-
16753 35958 38328 39173 43588
61440 67341 68793 95021 99670
4th Prize Rs.200/-
0045 0124 1774 5472 6499
7050 7709 8584 8923 8940
5th Prize Rs.100/-
0161 2122 2419 2627 3005
4879 5876 6186 7921 9939
6th Prize Rs.50/-
0075 1320 2880 4136 6197 8358
0099 1567 2936 4277 6287 8360
0262 1779 3010 4325 6389 8872
0370 1848 3026 4391 6544 8990
0468 1879 3036 4522 6659 9046
0473 1908 3055 4607 6791 9112
0482 1981 3105 4839 7001 9160
0528 1996 3280 4952 7295 9236
0672 2146 3508 5070 7309 9302
0696 2264 3561 5071 7380 9412
0705 2326 3688 5086 7411 9522
0780 2580 3758 5190 7443 9543
1089 2600 3825 5207 7593 9688
1109 2692 3914 5329 7874 9756
1170 2807 4005 5346 7971 9869
1175 2839 4094 5888 8025
1200 2872 4133 6068 8316

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 429187
2nd Prize Rs.7000/- 44284
3rd Prize Rs.3500/-
13597 19408 20058 23384 28690
59272 68053 81864 82661 92357
4th Prize Rs.200/-
0533 1059 1502 3376 5483
5487 5561 6657 7663 9326
5th Prize Rs.100/-
0345 2082 2500 3281 5532
6006 7001 7386 8664 9457
6th Prize Rs.50/-
0105 1553 3213 4720 6912 8253
0199 1628 3323 5026 7004 8357
0272 1772 3378 5155 7021 8616
0287 1821 3519 5452 7133 8780
0301 1876 3730 5480 7167 8822
0310 2011 3779 5605 7242 8843
0690 2430 3981 5665 7517 8870
0704 2435 4028 5687 7553 8908
0747 2471 4038 5882 7668 8910
0748 2484 4082 5919 7750 8961
0804 2488 4328 5927 7775 9094
1041 2595 4342 6116 7797 9587
1168 2749 4375 6392 7822 9847
1175 2976 4419 6609 7909 9859
1261 3005 4455 6690 7946 9960
1316 3116 4464 6777 7993
1404 3159 4640 6879 8238

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742865
2nd Prize Rs.7000/- 26614
3rd Prize Rs.3500/-
07768 16167 19045 20819 26665
36314 40509 68806 80430 95648
4th Prize Rs.200/-
0869 1182 3282 3758 4504
5159 5565 5991 6581 8116
5th Prize Rs.100/-
1079 1611 3023 3984 4533
5331 5427 6859 7335 9327
6th Prize Rs.50/-
0150 2627 4165 6364 7912 9205
0256 2835 4653 6583 7916 9242
0414 2856 4734 6607 7951 9250
0428 2857 4762 6650 8070 9273
0809 2985 4852 6710 8153 9377
0835 3063 4990 6760 8182 9419
0840 3167 5027 6855 8310 9614
0866 3193 5097 6965 8346 9712
0880 3279 5119 7152 8386 9719
0966 3286 5186 7252 8406 9734
1040 3637 5255 7258 8490 9802
1116 3737 5533 7598 8506 9860
1325 3747 5534 7695 8649 9915
1957 3839 5811 7773 8796 9957
2367 3863 5916 7795 8840 9983
2395 3991 5964 7820 8942
2451 4107 6116 7900 9044

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 958248
2nd Prize Rs.7000/- 26012
3rd Prize Rs.3500/-
00241 11224 12930 16984 17309
19070 62563 82298 84082 95355
4th Prize Rs.200/-
0050 5660 6463 7874 7999
8418 8872 9552 9693 9836
5th Prize Rs.100/-
0922 1484 4207 4269 5568
6457 6958 7551 8913 9968
6th Prize Rs.50/-
0200 1521 2784 5045 7154 8722
0257 1610 2860 5308 7235 8861
0278 1659 3007 5393 7263 8890
0285 1758 3253 5408 7329 8932
0290 1792 3656 5487 7365 8969
0338 1863 3717 5554 7522 9092
0499 1890 3804 5823 7534 9153
0603 1931 4002 5830 7636 9235
0748 1953 4038 5975 7656 9256
0812 2047 4061 6033 7766 9359
0862 2067 4111 6458 7776 9483
1080 2175 4162 6500 7777 9590
1086 2210 4279 6592 7846 9627
1185 2231 4357 6725 8160 9827
1187 2471 4422 6775 8482 9937
1382 2500 4431 6985 8569
1432 2596 4754 7045 8655

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 187955
2nd Prize Rs.7000/- 43398
3rd Prize Rs.3500/-
19581 21277 32460 54299 54629
65368 76331 87134 87335 98498
4th Prize Rs.200/-
0758 2475 2659 3139 3595
3631 4491 5680 5691 5989
5th Prize Rs.100/-
0724 0784 1465 2040 5020
5358 5909 7235 7934 7956
6th Prize Rs.50/-
0044 1682 2768 4345 6592 8439
0135 1718 2801 4382 6642 8466
0145 1825 2815 4441 6770 8473
0302 1874 2922 4497 6913 8525
0386 2018 2938 4595 6941 8660
0458 2106 3066 4767 7036 8944
0503 2197 3073 4921 7062 9037
0518 2221 3216 5000 7081 9229
0536 2265 3276 5713 7385 9405
0642 2286 3339 5754 7584 9454
0699 2454 3570 5902 7639 9783
0933 2486 3731 5998 7690 9846
1032 2497 3774 6081 7871 9855
1193 2578 3901 6124 7968 9885
1266 2694 4207 6236 8018 9960
1390 2722 4279 6338 8140
1598 2749 4281 6534 8289

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 153322
2nd Prize Rs.7000/- 64257
3rd Prize Rs.3500/-
18409 18721 29603 31728 42305
42840 53859 64881 75752 86897
4th Prize Rs.200/-
1591 2109 3088 3221 4655
5274 5674 6693 6748 8269
5th Prize Rs.100/-
0230 0448 1030 1651 4591
4915 5209 5392 6186 6572
6th Prize Rs.50/-
0099 2236 4130 5427 7233 8204
0103 2429 4145 5474 7363 8256
0170 2495 4330 5480 7419 8622
0566 2592 4356 5664 7430 8672
0615 2613 4585 5910 7452 8676
1168 2701 4646 5948 7456 8849
1364 2874 4680 5978 7461 9122
1488 3025 4716 6218 7483 9159
1501 3266 4724 6335 7577 9229
1552 3443 4742 6422 7597 9410
1580 3528 4906 6484 7666 9417
1587 3565 5064 6552 7705 9436
1740 3646 5303 6617 7876 9492
1755 3814 5377 6810 8037 9700
1934 3949 5397 6837 8047 9901
2063 3965 5410 6938 8086
2172 4122 5421 7141 8140

# ప్రజాస్వామ్యం విచ్ఛిన్నం

>> తినడం వల్ల తాము జోడో యాత్ర చేయవలసి వచ్చిందని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజలతో మమేకం కావడం మినహా మాకు మరో మార్గం కనిపించలేదన్నారు. భారత్‌లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్ఎస్ఎస్ అర్థంచేసుకోలేకపోతోందని రాహుల్ విమర్శలుచేసారు. అయితే రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి మండిపడ్డారు. దేశాన్ని విభజించే కుట్రలుచేస్తున్న శక్తులకు అండగా నిలుస్తారన్నారని, కాంగ్రెస్‌పార్టీకి, రాహుల్‌కు ఇదొక అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేసారు.

జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన దేశ వ్యతిరేక రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే విదేశీ గడ్డపై భారత వ్యతిరేక ప్రకటనలైనాసరే ఆయన ప్రతిసారి కూడా దేశభద్రతకు ముప్పుతెస్తు న్నారని ధ్వజమెత్తారు. భారతీయుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, ప్రాంతీయ వాదం, మతం, భాషపరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటనతో బయటపడిందన్నారు.

దేశ వ్యతిరేక వాదనలు వినిపించే శక్తులతో అంటకాగుతున్న ఆపార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నా ఇప్పటికీ తెలుసుకోవడం లేదని అమిత్‌షా మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దుపై మాట్లాడి వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందు ప్రస్తావించారని, ఆయన మనసులో మెదిలే ఆలోచ నలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయని అమిత్‌షా స్పష్టంచేసారు. దేశంలో బిజెపి ఉన్నం తకాలం రిజర్వేషన్లను ఎవ్వరూ రద్దుచేయ లేరని, దేశభద్రతతో ఆటలాడలేరనితీవ్ర వ్యాఖ్యలుచేసారు.

# ఆయుష్మాన్ భారత్

>> ఇప్పటికే వేరువేరు పథకాల్లో రిజిస్టరు అయి ఉన్న వృద్ధులు తమకు నచ్చిన పథకాన్ని కొనసాగించుకోవచ్చని వెల్లడించింది. ఇక జలవిద్యుత్ ప్రాజెక్టులకోసం కేంద్రం 1,21,471 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులతో 31,359 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టుచేపట్టింది. అలాగే పిఎం ఈ డ్రైవ్ కార్యాచరణకోసం మరో 10,900 కోట్లుకేటాయిస్తూ తీర్మానించింది. విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం ప్రకటించింది టూవీలర్లు, త్రీవీలర్లు, అంబులెన్స్‌లు, ట్రక్కులకోసం కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయించింది. అలాగే దేశంలోని 88,500 ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. అలాగే పిఎం ఈబస్, పేమెంట్‌సెక్యూరిటీ మెకానిజం కోసం అదనంగా 3435 కోట్లు కేటాయించింది. ప్రధానమంత్రి గాంవ్‌సడక్ యోజన కింద రోడ్లనిర్మాణానికి 70,125 కోట్లుకేటాయించడం విశేషం. గ్రామీణప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో రోడ్లను నిర్మించేందుకు ఈనిర్ణయం ప్రకటించింది. అలాగే వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేవిధంగా సాంకేతికతను అభివృద్ధిచేసేందుకు మిషన్ మౌసమ్‌కోసం రూ.2000 కోట్లు కేటాయించింది. వాతావరణశాఖకు మరింత ఆధునిక టెక్నాలజీ అందించడం, నెక్స్ట్‌జనరేషన్ రాడార్స్, శాటిలైట్లను వినియోగించడం, హైపర్‌ఫార్మెన్స్ ఉన్న కంప్యూటర్ల వినియోగం కోసం ఈ నిధులు వినియోగించాలని కేంద్ర కేబినెట్‌నిర్ణయించింది.

# పర్యాటక హబ్‌గా విశాఖ

>> సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేష్‌గోపి వివరించారు.

**శ్రీకాళహస్తిపై ప్రత్యేక దృష్టి:**

శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని తాను ఎంతో కాలంగా దర్శించాలనే తలంపు ఉండేదని అయితే నేటికి తనకు భోళాశంకరుడు అవకాశం కల్పించారన్నారు. దక్షిణ భారత దేశంలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంతో అద్భుత శిల్ప సౌందర్యంతో ఉందన్నారు. ఈ ఆలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు పర్యాటక శాఖ ద్వారా పలు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ ఆలయ ఖ్యాతిని ఖండాంతరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగు జోన్లుగా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు వివరించారు. ఇక్కడ అభివృద్ధికి 'అమృత,ప్రసాదం'పథకాల్లో ప్రత్యేక నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. విలేకరుల సమావేశంలో మంత్రితో పాటు బొజ్జల బృందమ్మ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు జి.విజయకుమార్‌నాయుడు,అమర్‌నాథ్, వజ్రం కిషోర్,గుమ్మడి దశరధాచ్చారి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
నవమి రా.11.33,
మూల రా.9.52
వర్జ్యం : ఉ.5.31-7.09
దు.ఉ.10.09-10.58,
(2) మ.3.04-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**వృషభం :** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :**భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**తుల :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**మకరం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**మీనం :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-9Pg3exHMNWJQET.qxd:12-9Pg3exHMNWJQET.qxd 1/1/02 5:47 AM Page 1



## ఎక్సైజ్ శాఖలో సెబ్ రద్దు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి కేటాయించిన 4393 మంది ఎక్సైజ్ సిబ్బందిని తిరిగి మాతృ శాఖలోకి తీసుకు రానున్నారు. సెబ్ ఏర్పాటు కాక మునుపు ఎక్సైజ్‌శాఖ స్వరూపం ఎలా ఉండేదో అదే తరహా వ్యవస్థను మళ్లీ పునరుద్ధరించ నున్నారు. సెబ్ రద్దుకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను డీజీపీ ద్వారకా తిరుమలరావు ఇవాళ విడుదల చేశారు. సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖలో ఉన్న 6274 మందిలో 1881 మందిని సెబ్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ ఉంచి మిగతా వారందరినీ సెబ్‌కు కేటాయించారు. ఇప్పుడు వారిని మళ్లీ ఎక్సైజ్‌లోకి తీసుకురానున్నారు. వీరంతా ఎక్సైజ్ కమిషనర్ నియంత్రణ , పర్యవేక్షణలో పనిచేస్తారు. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారి నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటుకానుంది.

## 28 నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక 14,19,065 మెట్రిక్ టన్నులు

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, బుదవరం ఉదయానికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,19,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. 9637 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 863 మంది దరఖాస్తు చేసుకోగా, 723 దరఖాస్తుదారులకు 7830 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామని మీనా వివరించారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వరద ప్రభావిత ప్రాంతాలలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. పలు రీచ్‌ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవానా పరిస్థితులు మెరుగైన తరువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు.

# రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలి
## : మంత్రి అనగాని సత్యప్రసాద్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో మార్పు రాలేదని ఏపీ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన బురద రాజకీయాలను చూస్తుంటే ప్రజలు ఆవేదనకు గురవుతు న్నారన్నారు. ఈ రోజు జగన్ తీరు చూసిన ప్రజలు ఆ 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చాము అని బాధపడే పరిస్థితి కనిపించింది. మంత్రి అనగాని. జగన్ అబద్దంతో జన్మించాడు ఫేక్‌తో పెరిగాడు అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నడు అనేది ప్రతి రోజూ రుజువు చేసుకుంటున్నాడు. దేశంలో సీఎం గా చేసిన ఎవరూ కూడా ఇంత నిస్సుగ్గగా అబద్దాలు చెప్పలేదు. బురద రాజకీయం చేయలేరు. బుడమేరు ఎక్కడ ఉంది. బుడమేరు డైవర్షన్ కెనాల్ ఎక్కడ ఉంది. రెగ్యేలేటర్ ఎక్కడ ఉంది. గండ్లు ఎప్పుడు ఎక్కడ పడ్డాయి. కృష్ణా నదీ ప్రవాహాలు ఎలా వచ్చాయి అనేది కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. మొన్నంటే తెలీయక ఏదోదే అన్నాడు అనుకోవచ్చు కానీ మళ్లీ అదే రాగం తీశాడు అంటే జగన్ ఒక ఫేక్‌ను పట్టుకుని దాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పుకోవడానికి కూడా బాగోదు. జనం కష్టాల్లో ఉంటే జైలుకు వెళ్లి క్రిమినల్ ను పరామర్శించే జగన్‌కు మమ్మల్ని ప్రశ్నిచే హక్కులేదు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలు దగ్ధం చేసినే చరిత్ర ఉన్నవారికి వద్దకు వెళ్లడం జగన్ మాత్రమే చెల్లింది. 6 లక్షల మంది వరదలో చిక్కుకోవడానికి జగన్ చేసిన పాపాలే కారణం. ముందు దానికి జగన్ ప్రజలను క్షమాపణ కోరాలి.

# అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా? మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అసలు ఏపీలో ప్రభుత్వం ఉందా అని మాజీ సీఎం జగన్ అని ప్రశ్నించారు. తుఫాను వస్తుందని ముందచే చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదని ఫలితంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. తన ఇంటికి రక్షించుకోవటం కోసం విజయవాడను ముంచారని ఆరోపించారు. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారని ఎవరి హయాంలో బోట్టుకు అనుమతి ఇచ్చారని జగన్ ప్రశ్నించారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక చేశారు. గుంటూరు జైలులో నందిగం సురేష్‌ను జగన్ పరామర్శించారు. తుఫాను పైన హెచ్చరికలు ఉన్నా చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకోని కారణంగానే పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇన్ని లక్షల మంది ఇబ్బందులకు కారకులయ్యారని ఆరోపించారు. వరద నిర్వహణ పైన ఫోకస్ చేసి ఉంటే ఈ స్థాయిలో నష్టం జరిగేది కాదన్నారు. వరదల్లో తన వైఫల్యం కప్పి పుచ్చుకోవటానికి నాలుగేళ్ల క్రితం టీడీపీ కార్యాలయంపైన జరిగిని దాడి కేసులో సంబంధం లేని మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అరెస్ట్ చేసారన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత పట్టాభి తనను అసభ్యంగా దూషించటంతో తనను అభిమానించే వారు ఆ పార్టీ కార్యాలయంపైకి వెళ్లారన్నారు. ఆ రకంగా తిడితే కడుపు మండదా అని ప్రశ్నించారు. అయినా, తాను వారి పైన 41 ఏ నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశ పెట్టామని జగన్ గుర్తు చేశారు. ఆ కేసులో నందిగం సురేష్‌కు అసలు సంబంధం ఏంటని ప్రశ్నించారు. రెడ్ బుక్ పెట్టుకోవటం ఘనకార్యం కాదన్నారు. ఇదే తరహా సంప్రదాయం కొనసాగితే ఇదే జైల్లో తరువాతి కాలంలో ఎవరు ఉంటారో గుర్తు పెట్టుకోవాలని జగన్ హెచ్చరించారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేసారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి వచ్చిన బోట్ల అంశంలో రాజకీయం చేస్తున్నారని ఆ బోట్లు టీడీపీ నేతలకు చెందినవేనని జగన్ స్పష్టం చేశారు. వాస్తవాలు వక్రీకరించి ఎవరూ వరదల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏ రకంగా వేధించినా తాము ప్రజల వైపే నిలబడతామని జగన్ తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్నికనల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. అక్రమ అరెస్టుల సంప్రదాయం కొనసాగితే సునామీగా మరి మీ పార్టీకే నష్టం చేస్తుందని జగన్ హెచ్చరించారు.

## వాటర్ సప్లై కార్మికులకు ఏడు నెలలుగా ఆగిపోయిన జీతం విడుదల

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. 536 మంది కార్మికులకు సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ దృష్టికి రాగానే పరిష్కారం లభించింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో పని చేస్తున్న 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై శ్రీ పవన్ కల్యాణ్ ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బి.ఆర్. ఓ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. శ్రీ పవన్ కల్యాణ దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు. రూ.30 కోట్లను వేతనాల కోసం విడుదల చేసేందుకు ఆర్థికశాఖ ఆమెదం తెలిపింది. కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక పంచాయతీరాజ్, ఆర్,డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు.

# శేషవాహానంపై లంబోదరుడి దరహాసం



చిన్నశేషవాహానంపై ఊరేగుతున్న గణనాధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేష వాహానంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడప గుండ్లపల్లె, 44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహారించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహానంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ది బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహానంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైవిధ్యభరితమైన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, జడ్పీటీసీ సుచిత్ర, మాజీ జడ్పీటీసీ లత ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## జగన్మోహనరెడ్డి రాజకీయ వికృత క్రీడలు బట్టబయలు
### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ప్రజలకు ఏమి జరిగినా తన స్వీయ ప్రయోజనాల కోసం ఎంతటి ఘాతుకానికైనా పాల్పడే నైజం కలిగిన వైఎస్ జగన్మోహనరెడ్డి వైఖరి ప్రకాశం బ్యారేజీని నాశనం చేసే కుట్ర ద్వారా బహిర్గతమైందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రసంగించారు. ప్రకాశం బ్యారేజీ వరదలో అనేక లక్షల మంది బాధితులుగా మారరని, ఇండ్లు నీట మునిగి అల్లాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వయోభారం లెక్కచేయ కుండా ప్రభుత్వ సహాయక చర్యలు చేపడుతుంటే విపక్ష నాయుడు జగన్మోహనరెడ్డి ఏమాత్రం ఇంగితం లేకుండా కుట్రలు పన్నుతూ, వరద సహాయక పనుల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందంటూ తన ఫ్యాక్షన్ ధోరణితో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో ఉండగా, ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైవుండగా ఇనుప బోట్లతో ప్రకాశం బ్యారేజీని నాశనం చేయాలనే దుర్మార్గ ప్రవృత్తి, కుట్ర కన్పిస్తుందన్నారు. వైఎస్ఆర్‌సిపి ఎంఎల్‌సి తలశిల రఘురామ్ అనుచరులు, బాపట్ల మాజీ ఎంపి నందిగం సురేష్ అనుచరులు కూడా కుట్రకోణంలో భాగస్వాములుగా నిజాలు వెల్లడవుతున్నా యన్నారు. గుంటూరు జిల ఆల ఉద్దండరాయిని పాలెం వద్ద ఈ రోజు ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించి వరద వచ్చిన తర్వాత గొల్లపూడి రేవు వద్ద ప్లాస్టిక్ తాడుతో కట్టిన బోట్లను గమనిస్తే విషయం ఎవరికైనా అర్థమవుతుం దన్నారు. వరద తాకిడికి బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీ కొని దెబ్బతింటే వందలాది గ్రామాలు ముంపుకు గురవుతాయని, ప్రభుత్వ వైఫల్యంగా దీన్నిప్రచారం చేసుకోవచ్చునని దుర్మార్గపు క్రీడకు పాల్పడ్డారంటే ఎంతటి హింసా ప్రవృత్తితో ఉన్నారనేది తెలిసిపోతుందన్నారు. ప్రతి పక్షంలో వున్న జగన్ తన ఫ్యాక్షనిస్టు మనస్తత్వంతోనే పనిచేస్తున్నారనేది స్పష్టమవుతోందన్నారు.

# 20 నుంచి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్సలు
## ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 20నుంచి 'కంటి శస్త్ర చికిత్సలను' ప్రారంభించుటకు ఆదేశించినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఆకస్మికంగా ఆసుపత్రిని తనిఖీ చేసారు. రోగుల వద్దకు వెళ్ళి వైద్య సదుపాయాలు, డాక్టర్లు, నర్సుల తీరును అడిగి తెలుసుకున్నారు.

అయితే రోగులు కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవల ఆసుపత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి ఆకస్మికంగా తనికీ చేసినపుడు కొందరు రోగులు ఒరెండు రోజులుగా సూదీ కూడా వేయటం లేదని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. బుధవారం కలెక్టర్ తనిఖీలు ఆసుపత్రి వర్గాలకు ముందే తెలిసిని మీడియాకు తెలియకుండా రహస్యంగా ఉంచారు.

**ఇన్‌పెషెంట్లను విచారించిన కలెక్టర్:** కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ బుధవారం మధ్యాహ్నం ఆసుపత్రిలోని ఇన్‌పెషంట్ల వార్డుల్లో వెళ్ళి వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి? ఇక్కడ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? డాక్టర్లు నర్సులు బాధ్యతగా చూస్తున్నారా? నిర్లక్ష్యం చేస్తున్నారా? ఆసుపత్రిల అందిస్తున్న ఆహారం నాణ్యత గురించి కలెక్టర్ వాకబు చేసారు. ఇక్కడ సిబ్బంది మిమ్ముల్ని ఇబ్బంది పెడుతుంటే చెప్పండి ఇప్పుడే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రోగులతో ఇంటరాక్టు అయ్యారు.

**వివిధ పరిశీలనలు:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ వ్యక్తిగతంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఎక్స్‌రే గది, లేబోరేటరీలు, రక్త పరీక్ష గది, క్షయ వార్డులో మందులు అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఎక్స్‌రే గదిలో అత్యాధునిక పరికరాలు ఉండటం అక్కడ టెక్నిషియన్లతో పని చేసే తీరు ఇక్కడ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కరెంటు సరఫరా అగమ్యగోచరంగా ఉంటుందని ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఆఫ్ అవుతుందో తెలియని స్థితి చోటు చేసుకుందని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

**సిబ్బందితో సమావేశం:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి సిఎస్ఆర్ఓ డాక్టర్ మధులు ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు, నిధుల సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జనరేటర్ పాడైందని రిపేరు చేయించాల్సి ఉందని దీర్ఘకాలంగా ఈ సమస్య ఉన్నట్లు వివరించారు.

కలెక్టర్ వెంటనే ఎంఎస్ఐడిసి అధికారితో ఫోన్‌లో చర్చించారు. వారం లోపల జనరేటర్ సిద్దం కావాలని సూచించారు. ఆసుపత్రిలో కంటిఆపరేషన్లు చేయటానికి సీనియర్ డాక్టర్ అందుబాటులో ఉన్నారని వివరించగా ఈ నెల 20 నుంచి ఆసుపత్రిలో 'కంటి శస్త్రచికిత్సలు' ప్రారంభించాలని ఆదేశించారు. ఇక డెంటల్ ఇంప్లామెంట్ చేసే సామర్థ్యం ఉన్న డాక్టర్లు ఉన్నారని కానీ కొన్ని పరికరాలు కావాల్సి ఉందని వివరించారు.

వెంటనే తగు చర్యలు తీసుకొని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. ఆసుపత్రి స్థాయి పెరిగిందని కానీ ఇక్కడ దీర్ఘకాలంగా జనరల్ మెడిసిన్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. కలెక్టర్ ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ సమీక్షలో సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మధు గైనాకాలజిస్టు డాక్టరు సుబ్బులక్ష్మి, డాక్టర్ స్రవంతి, ఆప్తామాలజిస్టు డాక్టర్ మణి, డెంటిస్టు డాక్టర్ ప్రతిభా చౌదరి, ముబీన్ తాజ్, డాక్టర్ సతీష్, డాక్టర్ మురళి, చక్రపాణి, పిజి డాక్టర్లు, నర్సింగ్ సూపరిటెండెంట్ విజయలక్ష్మి అమ్మాళ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందమాల దీక్ష భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలి
### - ఆలయం ముందు భక్తుల వినతి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం కోసం తెలుగురాష్ట్రాల్లోనేగాక తిరుపతి,తిరుమలలో భక్తులు గోవిందమాలలు ధరించి దీక్ష చేపడతారని, ఇలాంటి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించాలని దీక్ష భక్తబృందం విజ్ఞప్తి చేసింది, గతంలో 2017వరకు గోవిందమాల ధరించిన దీక్ష భక్తులకు ఇరుముడితో తిరుమలకు వస్తే ప్రత్యేక దర్శనం కల్పించేవారని, ఇప్పుడు అలాంటిదేమీ లేదని అన్నారు. గోవిందమాల దక్ష యుగయుగాల నుండి స్వామివారి అనుగ్రహం పొందడానికి అనేక మార్గాల్లో 49రోజులు దీక్ష చేపడతామన్నారు. దీక్షనియమాలు పాటిస్తూ ఆలయంకు వచ్చినపుడు టిటిడిఅధికారులు ప్రత్యేక దర్శనం కల్పించేలా చూడాలని దీక్షభక్తబృందం గ్యారగోపాల్ గురుస్వామి ఇతర భక్తులు బుధవారం ఉదయం తిరుమలలో కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి విజ్ఞప్తి చేస్తామన్నారు.

## అంతామంచి జరగాలని వేడుకున్నా
### - శ్రీవారి సేవలో కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలతోబాటు కర్నాటక ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతామంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు కర్నాటక గవర్నర్ థవర్‌చంద్‌గెహ్లాట్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో శ్రీవారి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో వరుణ్‌సంజయ్‌మాలి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం బ్రిటీష్ హై కమిషనర్ డిప్యూటీ హెడ్ వరుణ్‌సంజయ్‌మాలి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం టిటిడి అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి :కేంద్రమంత్రి సురేష్‌గోపి



**తిరుమలసెప్టెంబర్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని, దేశ ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి సురేష్‌గోపి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మంత్రి సురేష్‌గోపి కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ముఖ్యమంత్రి ఐ కేర్ 'అపోలో సేవలకు ఇక సెలవు'
### నిరుపేదలకు నేత్ర పరీక్షలలో అపారమైన సేవలు
### విధానపరమైన నిర్ణయాలలో జాప్యంతో నిష్క్రమణ



**చంద్రగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సామాజిక ఆరోగ్య కేంద్రం) లో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగంలో ఇప్పటి వరకు సేవలందించిన అపోలో హాస్పిటల్స్ కంటి పరీక్షల సేవలకు ఇక సెలవని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 జనవరి నుండి విజన్ 2020లో భాగంగా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల కోసం ముఖ్యమంత్రి ఐ కేర్ పేరిట అపోలో హాస్పిటల్స్‌కు అవకాశం కల్పించడంతో అపారమైన సేవలందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 సెంటర్లలో ముఖ్యమంత్రి ఐ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేసి అపోలో ద్వారా ఫండస్ మిషన్, ఆటో రెక్టార్, లెన్సోమీటర్, ట్రైల్ సెట్, విజన్ డ్రమ్, కంప్యూటర్‌లను ఏర్పాటు చేసి ఇద్దరు ఆప్తాల్‌మిక్ ఆఫీసర్స్‌ను నియమించి పేదలకు సేవలందించింది. ఈ క్రమంలో ప్రభుత్వం ఒక కంటి డాక్టర్‌ను, మరో పిఎంఓఏను నియమించి రోగులకు సేవలందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఐ కేర్ విజయవంతం కావడంతో 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం అపోలో సేవలను కొనసాగించింది. ముఖ్యమంత్రి ఐ కేర్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేదలు కంటి పరీక్షలు ఉచితంగా చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందుకున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలలో మరో మారు చంద్రబాబు నేతృత్వంలో ఎన్‌డిఏ అధికారాన్ని చేపట్టడంతో ముఖ్యమంత్రి ఐ కేర్ కొనసాగుతుందని భావించిన నిరుపేదలను నివ్వెర పరుస్తూ సెప్టెంబర్ 4 నుండి కంటి అద్దాలు ఆర్డర్ పెట్టకూడదని రాష్ట్ర స్థాయి అధికారులు ఆదేశించారు. గడచిన మూడు మాసాలలో రాష్ట్రంలోని పరిస్థితుల నేపథ్యంలో (కొత్త ప్రభుత్వం)అపోలో హాస్పిటల్స్ సేవలు ముగుస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి గడువును పొడిగించడమా, ప్రత్యాయమ్నాయం చూపించి ముఖ్యమంత్రి ఐ కేర్‌ను కొనసాగించాల్సిన రాష్ట్ర స్థాయి యంత్రాంగం విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో వైఫల్యం చెందినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం అపోలో సేవలు వారంలో పూర్తి స్థాయిలో నిలిపివేసినట్లు తెలుస్తోంది.

## చిరుజల్లులే తప్ప భారీ వర్షాలు లేని రాయలసీమ ప్రాంతం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో వరదలు దంచికొడుతున్నా రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి, త్తూరు జిల్లాలపై వరుణుడు కరుణించడంలేదు. గత నెలరోజుల్లో కనీసం మోస్తరు వర్షపాతం కూడా నమోదు కాలేదు. అడపాదడపా చిరుజిల్లులు, నామమాత్రపు వానచినుకులు పడుతున్నా చెరువులు, కుంటలు, నదులకు చివరకు హిందూపుణ్యక్షేత్రం తిరుమలలోని ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోయింది. ఈ ప్రభావం రానున్న నెలరోజుల్లో మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదు. ఈ రెండు జిల్లాల ప్రజలు వరుణుడి కరుణకోసం వేచిమూస్తున్నారు. బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడినా రాయలసీమకు పూర్తిగా వర్షాలు లేకపోవడంతో ఇప్పుడు రైతాంగంతోబాటు ప్రజలు కూడా తాగునీటికష్టాలు తప్పవా?అనేలా మారింది. అడపాదడపా వానలు కురుస్తున్నా ఆశించిన స్థాయిలో జలాశయాల్లోకి నీరు చేరలేదు. తిరుమలకొండపై 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగం అవసరం. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాప వినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతోంది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశ యాల్లో 14,304 లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం కాగా 5,600 లక్షల గ్యాలన్లనీరు మాత్రమే ఉంది.

129Pg6exHMNWJQE.qxd:129Pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



## విజయసాయి కుమార్తె అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ దాఖలు చేసిన పిల్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. నేహారెడ్డి నిర్మించిన ప్రహరీగోడలో కొంత భాగాన్ని కూల్చామని జీవీఎంసీ వరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఖర్చులు ఎవరు భరించారని ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రశ్నించింది. జీవీఎంసీ ఖర్చులతోనే కూల్చామని న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఖర్చయిన బిల్లులను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశాలిచ్చింది. మిగిలిన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. భీమిలి బీచ్ వద్ద ఉన్న నిర్మాణాల్లో కొన్ని పాతవి కూడ ఉన్నాయని మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని సంబంధిత యజమానులకు నోటీసులిచ్చినట్లు జీవీఎంసీ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అయితే కట్టడాలకు సంబంధించి ఎటువంటి నిబంధనలను అతిక్రమించలేదని నేహారెడ్డి తరపు న్యాయవాది న్యాయంస్దానం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ కట్టడాల కూల్చివేత వెనుక ప్రేరేపిత అంశాలున్నాయని స్పష్టం చేసారు. ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను న్యాయస్థానం వచ్చే బుధవారంకు వాయిదా వేసింది.

## దేవరపల్లి ప్రమాదంలో రోజువారీ కూలీలు మరణించడం బాధాకరం!

### మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** మంగళవారం రాత్రి దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా పడిన రోడ్డు ప్రమాదంలో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన రోజువారీ కూలీలు 7గురు మరణించడం అత్యంత బాధాకరమని దుర్గేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వార్త విన్న తర్వాత మనసు కలిచివేసిందని, ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తు న్నానన్నారు. వీరి కుటుంబాలకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానన్నారు.



సాయిదరమ్‌తేజ్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మను దర్శించుకున్న హీరో సాయిధరమ్‌తేజ్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 11, ప్రభాత'వార్త' :** ఈనెల 12న న అనగా గురువారం ఉదయం 8 గంటలకు దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారాసమరి ్పించిన కానుకలను లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. మహామండపం 6వ అంతస్తులో ఈ హుండీలెక్కింపులుంటాయన్నారు.

**-దుర్గమ్మ సేవలో సాయిధరమ్‌తేజ్** దుర్గమ్మను బుధవారం సినీనటుడు సాయిదరం తేజ్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనం అనంతరం శ్రీఅమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

## సీమాంధ్ర మీదుగా కేరళకు ఓనం పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి కేరళ వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కేరళలో మలయాళీలు భక్తి శ్రద్దలతో జరుపుకునే ఓనం పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి కేరళ వెళ్లే యా ంత్రికుల సౌకరార్యర్థం సీమాంధ్ర మీదుగా రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు.

సికింద్రాబాద్-కొల్లాం-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు: సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07119 ప్రత్యేక రైలు ఈ నెల 13న శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి క ఒల్లాంకు శనివారం రాత్రి 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07120 ప్రత్యేక రైలు ఆదివారం తెల్లవారుజామున 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, సోమవారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పగిడిపల్లి, నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, మెల్పక్కం, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పోదనూరు, పాల్ఘాట్, షోరనూరు, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయ, చింగనశ్శేరి, తిరువళ్ల, చెంగనూరు, మవెళికర, కన్యాకులం, సస్థాన్ కోట, స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07044 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14న శనివారం సాయంత్రం 4:00 గంటలకు కాచిగూడ న ఉంచి బయల్దేరి ఆదివారం రాత్రి 11:20 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07045 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సోమవారం తెల్లవారు జామున 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 9:45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, మ నవర్తి, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పోదనూరు, పాల్ఘాట్, షోరనూరు, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చింగనశ్శేరి, తిరువళ్ల, చెంగనూరు, మవెళికర, కన్యాకులం, సస్థాన్ కోట స్టేషన్లలో నిలుస్తాయి.

# వరద బాధితులకు విరాళాలు

## వరద బాధితులకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం విరాళం

**విజయవాడ,సెప్టెంబరు11, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ బుడమేరు వరద బాధితులకు అండగా నిలవాలని ప్రపంచ తెలుగురచయితల సంఘం పిలుపునిచ్చింది. సంఘం పిలుపు మేరకు ఆ సంఘ సభ్యురాలు, సామాజిక సేవకురాలు కరెడ్ల సుశీల రూ. లక్షను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తానికి చెక్కును సీఎం చంద్రబాబునాయుడికి మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్‌ల సమక్షంలో అందించారు. వరద బాధితులకు విరాళం అందించిన సుశీలను సీఎం చంద్రబాబు అభినందించారు.



సిఎం చంద్రబాబుకు ప్రపంచ తెలుగు రచయితల సంఘం సభ్యురాలు కరెడ్ల సుశీల రూ.లక్షను సీఎం చంద్రబాబుకు విరాళంగా అందిస్తున్న దృశ్యం

## బాధితులకు తిరుపతి జిల్లా పోలీసు ఉదారత

**తిరుపతి, సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడ పరిసరాలు తుఫాన్ వరదలతో అతలాకుతలమవడం, బాధితులకు ఉడతాభక్తిగా సాయం అందించడానికి తన వంతుగా తిరుపతి జిల్లా పోలీసు హెడ్ కానిస్టేబుల్ జి, శంకర్‌రెడ్డి(హెచ్‌సి 657) ముందుకు వచ్చారు. తన జీతంలోనుండి 20వేల రూపాయలు వరదబాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధికి అందించేలా చెక్కును తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుకు అందజేశారు. తిరుపతి జిల్లా పోలీసు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, రాష్ట్రపోలీసు అసోసియేషన్ గౌరవ సలహా దారుడు జి. శంకర్‌రెడ్డి 20వేల రూపాయలు విరాళంగా అందించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతిలోని మహిళ పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో వరదలసమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి తనవంతుగా విరాళం అందించాడు. గతంలో కరోనా వ్యాప్తి సమయంలో తిరుపతి పోలీసులకు అన్నదానం కోసం 30వేల రూపాయలు వితరణ చేశారు. తిరుపతి జిల్లాలో తొలిసారిగా వరదబాధితుల సహాయం కోసం హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి విరాళం అందించడం పట్ల అదనపు ఎస్పీ వెంకట్రావు, రవిమనోహర చారి, తిరుపతి జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, అధికారులు అభినందించారు.



## రాష్ట్రంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు-పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ లోని దక్షిణ మధ్య రైల్వే గుంటతూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని గుంటూరు-నంద్యాల సెక్షన్‌లో గిద్దలూరు-దిగువమెట్ట స్టేషన్ల మధ్య పూర్తి అయిన ఇంజినీరింగ్ డబ్లింగ్ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్ వర్క్‌తో అనుసంధానం చ ఏసే సాంకేతిక పనులను చేపట్టడంతో గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 రైలును, గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బుధవారం నుంచి ఈ నెల 20 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 12 నుంచి 21 వరకు గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి 20 వరకు తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు నుంచి ఔరంగాబాద్ వెళ్లే నెంబర్ 17253 ఎక్స్‌ప్రెస్‌లను ఈ నెల 18 నుంచి 21 వరకు, ఔరంగాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 నుంచి 22 వరకు రద్దు చేశారు. ఈ నెల 18న హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831, ఈ నెల 20న సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కృష్ణకెనాల్, గూడూరు, రేణిగుంట, తిరుపతి, పాకాల, ధర్మవరంల మధ్య మళ్లించారు. దీంతో ఈ రైలు ధర్మవరం-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)లో మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## ప్రత్యేక హోదా పై కేంద్రానికి హైకోర్టు నోటీసులు

### నేరుగా వాదనలు విన్పించిన కెఎపాల్

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలు సమర్పించాలంటూ కేంద్ర హోం, ఆర్థిక శాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ చైర్మన్, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులిచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున ప్రస్తుత పిల్‌ను కూడా వాటితో కలిపి ఏ బెంచ్ విచారించాలో నిర్ణయించేందుకు ఫైల్‌ను సీజే ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్ , జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధార్మసనం మంగళవారం ఈ ఉత్తర్వులిచ్చింది. అంతకు ముందు పిటిషనర్ పాల్ నేరుగా వాదనలు వినిపిస్తూ రాష్ట్రవిభజన సమయంలో ఏపీకి ప్రత్యే హోదా ప్రకటిస్తామని పార్లమెంట్‌లో ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదు. ఏపీ ఆర్థికంగా పునరుజ్జీవం పొందేందుకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం,

సహకారం అవసరం. ఏపీ గత ప్రస్తుత ముఖ్యమంత్రులు కూడా ప్రత్యేక హోదా కోరుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు.

## ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద దిగువకు 13లక్షల క్యూసెక్కుల వరదనీరు

### కలెక్టర్ పి.ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద దిగువకు 13లక్షల క్యూసెక్కుల వరదనీటిని విడిచిపెట్టా రని.. దీనిపై ఇరిగేషన్ అధికారులు ఓ బులెటిన్ విడుదల చేశారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బ్యారేజీ వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు చాలా అప్రమత్త ంగా ఉండాలన్నారు. నదీ స్నానాలు ఆచరించేందుకు వెళ్లరాదన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదన్నారు. గోదావరి ప్రవాహ ఉధృతి ఉగ్రరూపం దృష్ట్యా గణేష్ విగ్రహాల నిమజ్జనం రానున్న 48 గంటలు నిర్వహించరాదన్నారు. వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశామన్నారు.

## కృష్ణానదిపై ఏటిమొగ-ఎదురుమండి మధ్య హైలెవెల్ వంతెనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### టెండర్లు పిలిచిన రోడ్లు భవనాల శాఖ

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** దశాబ్దాలుగా కృష్ణానది దాటేందుకు సాంప్రదాయ పంట్లు, బోట్లు, బల్ల కట్టు మీదే ఆధారపడి ప్రయాణం చేస్తు కనీస మౌళిక సదుపాయాలకు దూరంగా ఉంటున్న కృష్ణా జిల్లాలోని లంక



కృష్ణానదిని బోటు మీద దాటి బయటికి వస్తున్న ప్రయాణికులు

గ్రామాల సమస్యలకు ఎట్టకేలకు చంద్రబాబు సర్కార్ చల్లని చూపు చూపింది. దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపింది. 109 కోట్ల వ్యయంతో కృష్ణానదిపై ఏటిమొగ ఎదురుమండి ద్వీపం వద్ద కృష్ణా జిల్లాలో హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. హై లెవెల్ వంతెన నిర్మాణానికి పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. దీంతో రోడ్లు భవణాల శాఖ విజయవాడ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ మంగళవారం టెండర్లు పిలిచారు. నేటి నుంచి హైలెవెల్ వంతెల నిర్మాణాలకు టెండర్లు స్వీకరిస్తారు. పలు మార్లు కృష్ణానదిపై హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమైన వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హైలెవెల్ వంతెన నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఈ మేరకు టెండర్లు కూడ పిల్చడంతో లంక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పని పడినా కృష్ణానదిని దాటేందుకు అవనిగడ్డకు వెళ్లాల్సి న పరిస్థితి సుమారు 10వేల మంది ప్రజలకు తప్పనిసరి అయ్యేది. బ్రహ్మయ్య గారి మూల, గొల్లమండి, జింకపాలెం, కృష్ణాపురం, గొడ్డుమూల, ఏసుపురం, సబ్బాని చెరువు, నాగాయలంక నివాస గ్రామాలకు రాకపోకలు కేవలం కృష్ణానది మీదే జరిగేయి. దీంతో లంక గ్రామాల్లో రోడ్ల కనెక్టివిటి ఇచ్చింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హైలెవెల్ వంతెనకు టెండర్లు పిల్చడం ఏడాదిలోగా పనులు పూర్తి చేసేందుకు ఆర్‌అండ్‌బి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.

## నీట మునిగిన ఇళ్లకు రూ.25 వేలు పరిహారం

**విజయవాడ సెప్టెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు, వరదల్లో తీవ్రంగా నష్టపోయిన విజయవాడలోని వివిధ ప్రాంతాల ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఆలోచనచేస్తోంది. వారికి ప్రభుత్వం ఒక ప్యాకేజీని అమలు చేయనుంది. బాగా నీట మునిగిన ఇళ్లకు రూ.25 వేలు, ఒక మాదిరిగా మునిగిన ఇళ్లకు రూ.10వేల చొప్పున సాయం అందించే అవకాశం ఉంది. వరదల్లో నీట మునిగిన మోటర్ సైకిళ్ల మరమ్మత్తుకు రూ.3వేలు, ఆటోలకు, ట్యాక్సీలకు రూ.10 వేలు చొప్పున సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన పంటలకు గతంలో ఇస్తున్న పరిహారాన్ని పెంచి ఇవ్వనుంది. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవలసి ఉంది. ఆర్థిక వెసులుబాటును పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. వరద నష్టం అంచనాలు, ఆర్థిక సాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మంత్రుల కమిటీని నియమించింది. ఆర్థిక సాయంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో వరదలకు నష్టపోయిన వారందరిని ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు.

వారికి నగదు రూపంలోను అండగా ఉంటామని వెల్లడించారు..ఆ దిశలో అధికారులు నగదు ప్యాకేజీని సిద్దం చేస్తున్నారు.

## తెలంగాణ సిఎం సహాయ నిధికి పోలీసుశాఖ రూ.11.06కోట్ల విరాళం

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన సామా న్యులను ఆదుకునేందుకు పోలీసుశాఖ ముందుకు వచ్చింది. ఇందుకుగానూ పోలీసు శాఖలోని అన్ని విభా గాల అధికారులు, ఉద్యోగుల ఒకరోజు వేతనం 11 కోట్ల ఆరు లక్షల 83 వేల 571 రూపాయలను సిఎం సహాయ నిధికి సమకూర్చింది. దీనికి సంబంధించిన చెక్కును డిజిపి జితేందర్ బుధవారం హిమాయత్‌సాగర్‌లోని రాజ్‌బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడ మిలో జరిగిన ఎస్‌ఐల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డికి అం దజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిఘా విభాగం డిజి శివధర్ రెడ్డితో పాటు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్ తదితరులు పాల్గొన్నారు. వరదల్లో నష్ట పోయిన సామాన్య ప్రజలను ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఒక రోజు వేతనం అందించిన పోలీసు శాఖను సిఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభినం దించారు. ఎంతో మంచి ఆశయంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నందుకు అభినందించారు.

## ఆర్టీసీ బస్సులో విద్యార్థికి గుండెపోటు: కాపాడిన డ్రైవర్, సన్మానించిన ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :** బస్సులో గుండె నొప్పితో బాధపడుతున్న విద్యార్థికి సకాలంలో వైద్యసాయం అందించి మానవీయత చాటుకున్న తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది.

భైంసా డిపోనకు చెందిన కండక్టర్ గంగాధర్, అద్దె బస్సు డ్రైవర్ బి.గంగాధర్‌ను హైదరాబాద్ బస్‌భవన్‌లో బుధవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండి విసి సజ్జన్నార్ ఘనంగా సన్మానించి నగదు బహుమతులను అంద ేజేశారు. ఈనెల 9న భైంసా నుంచి నిర్మల్‌కు వెళుతున్న బస్సులో ప్రయాణిస్తున్న 12 ఏళ్ల విద్యార్థి కిరణ్‌కు గుండె నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ జి.గంగాధర్ అప్రమత్తమై బస్సును పక్కకు ఆపించారు. డ్రైవర్ బి.గంగాధర్‌తో కలిసి ప్రాథమిక చికిత్సను అందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థి ప్రాణాలు కాపాడిన ఇద్దరిని ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ప్రశంసించారు. ఆపద సమయంలో సేవాతత్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.

## తెలంగాణ వరదబాధితులకు పవన్ కల్యాణ్ కోటి విరాళం

### సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందించిన ఎపి డిప్యూటీ సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ వరద బాధితులకు రూ.1కోటీ విరాళం అం దించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలి పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ తనను కలిశారని, వరద బాధితుల సహాయార్థం కోటీ రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందించారని తెలిపారు. జన సేనానికి తన తరఫున, తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్య వాదాలు చెబుతున్నానని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల వరద బాధితుల కోసం పవన్ కల్యాణ్ రూ.6కోట్ల విరాళం ఇచ్చారు. ఏపీ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ,తెలంగాణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1 కోటీ ఇచ్చారు. అలాగే ఏపీలో 400 గ్రామ పంచాయ తీలకు ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున ప్రకటించారు. మొత్తం రూ.6 కోట్లను ఆయన వరద బాధితుల సహాయార్థం అందించారు.

## ఎన్‌డిఎస్‌ఏ నివేదిక త్వరగా ఇవ్వడానికి ప్రయత్నించండి

### సమ్మక్క-సారక్క ప్రాజెక్టు చత్తీస్‌గఢ్ అనుమతిపై శ్రద్ధపెట్టాలి

### లష్కర్ నియామకాలను వేగవంతం చేయాలి

### నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్11,ప్రభాతవార్త:** మేడిగడ్డ సుందిళ్ళ అన్నారం ప్రాజెక్టులపై జాతీయ ఆనకట్టల భద్రతాప్రాధికారసంస్థ నుంచి తుది నివేదిక త్వరితగతిన తెప్పించడానికి అధికార యంత్రంగాం పూనుకోవాలని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రమంజిల్ కార్యాల యంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో నిర్వహించాల్సి న పరీక్షలు నిర్వహించి తుది నివేదికను ఎన్‌డిఎస్‌ఏ నిపుణులకు సమర్పిం చాలని సూచించారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్టు నష్టపరిహారం విషయంలో చత్తీస్‌ఘడ్‌నుంచి రావాల్సి న అనుమతులు వెంటనే పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో సమ్మక్క సారక్కసాగర్‌లో ముంపుకు గురయ్యే ప్రాంతాలపై చర్చలు జరిపి ఒప్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల సలహాదారు ఆదిత్యాదాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్



కృష్ణారెడ్డి ఇఎన్‌సి అడ్మిన్‌అండ్ జనరల్ జి.అనిల్‌కుమార్, ఓఎం ఇఎన్‌సి నాగేందర్ రావు, ఇఎన్‌సి గజ్వేలు హరేరాం, సిఇలు రమణారెడ్డి, అజయ్‌కుమార్, విజయ్ భాస్కర్‌రెడ్డి లతో పాటు డిప్యూటి ఇఎన్‌సి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి పొందాల్సి న అనుమతుల ప్రక్రియ మరింత వేగం చేయానలి అన్నారు. కేంద్రజల సంఘం లేవనెత్తిన అంశాలపై సత్వరమే నివృత్తిచేయాలని ఆయన సూచించారు. మార్చి 2025 వరకు సమ్మక్కసారక్క బ్యారేజి పూరినత చేస్తేకొత్త ఆరులక్షల ఆయకట్టు ఏర్పడుతందని ఉత్తమ్ అన్నారు.

ఆనకట్టల భద్రతకు అవసరమైన 1800మందఇఅ లష్కరులను నియించాలని సూచించారు. ఆర్థికశాఖ నుంచి అనుమతులు పొందాలని దీనికి ఆర్థిక కార్యదర్శి రామకృష్ణరావుతో కూడా మాట్లాడుతానని ఉత్తమ్ అన్నారు.

ప్రజాప్రతినిధుల విన్నపాలను వెంటనే స్పందించాలని క్షేత్రస్థాయిలో వారు ఉంటారు కనుక వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు వారి విధులు నిబద్దతో చేయానలి కోరారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. కవిత, ఇతర నిందితులు వర్చువల్‌గా కోర్టుకు హాజరు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలల పాటు తీహాడ్ జైల్లో వుండి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన బిఆర్‌ఎస్ ఎంఎ ల్‌సి కవిత ఈ కేసులో బుధవారం నాడు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టుకు హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా హాజ రయ్యారు. బెయిల్‌పై విడుదలయ్యాక ఆమె రెండవసారి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. కవితతో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా సహా ఇతర నిందితులు కూడా వారి వారి ప్రాంతాల నుంచి వర్చు వల్‌గా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబిఐ అధికారులు కోర్టుకు నేరుగా హాజరై లిక్కర్ స్కాంలో ఛార్జిషీట్‌లో కొన్ని అంశాలు స్పష్టంగా లేవని, వీటిని వారి వారి భాషలో అనువదించి ఇవ్వాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరినందున వీటిని తాజాగా అందిస్తున్నామని తెలిపారు.

12-9Pg5.qxd:12-9Pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# సెమికండక్టర్ల గ్లోబల్ హబ్‌గా భారత్

## నోయిడా సెమికాన్ సదస్సులో ప్రధానిమోడీ




**గ్రేటర్‌నోయిడా (యుపి), సెప్టెంబరు 11:** ప్రపంచ వ్యాప్తంగా భవిష్యత్తులో సెమికండక్టర్ల కొరతను భారత్ తీరుస్తుందని, ఈవిభాగంలో భారత్‌లో పెట్టుబడులుపెట్టే విదేశీ కంపెనీలకు ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యుపిలోని గ్రేటర్ నోయిడాలో బుధవారం ప్రారంభం అయిన ఇండియా ఎక్స్‌పోమార్ట్‌లోజరిగిన సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమానికి హాజరైమాట్లాడారు. సమీప భవిష్యత్తులో భారత కంపెనీలకు సెమికండక్టర్ల కొరతతీరనుంది. రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా వీటికి ఏర్పడే డిమాండ్ భర్తీచేసే సత్తా భారత్‌కు ఉంది. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడిపెట్టేందుకు ముందుకు రావాలని, ఈరంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా సెమికండక్టర్ల తయారీ విభాగంలో సుమారు 85వేలమంది ఇంజనీర్లు, టెక్నీషియన్లు, ఆర్‌అండ్‌డి నిపుణులు పనిచేసేలా ప్రణాళికలు సిద్ధంచేసామని, చిప్‌ల తయారీకి అవసరమయ్యే మౌలికసదుపాయాలు కల్పించడంపై దృష్టిపెడు తున్నట్లు తెలిపారు. ఈ రంగం అభివృద్ధిచే యడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా పెరుగుతున్నదని, భవిష్యత్తులో మరింతపెరుగుతుందని ప్రధాని అన్నారు. సెమీకండక్టర్ల తయారీలో దేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చే లక్ష్యంతో సెమీకాన్ ఇండియా 2024 కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఈవెంట్‌ను 13వ తేదీ వరకూ నిర్వహి స్తున్నారు. ప్రముఖ గ్లోబల్ సెమికండక్టర్ తయారీ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి ఆవిష్కరణలగురించి వివరిస్తారు.

దీనితో స్థానికంగా చిప్‌ల తయారీకి ఎంతో మేలు జరుగుతుందని మోడీ అన్నారు. సదస్సులో 250మందికిపైగా విదేశీ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. సదస్సులో మోడీ మాట్లాడుతూ దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ఫోకస్ పెరిగిందని సెమికండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలుచేపట్టిందన్నారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో ప్రస్తుతం దేశంలో లక్షన్నరకోట్లకుపైగా విలువైన పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగం మార్కెట్ టర్నోవర్ 150 బిలియన్ డాలర్లకుపైగా ఉందని, మరింత విస్తరించాలన్నదే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలన్న లక్ష్యం నిర్దేశించామని, భారత యువతకోసం ఈరంగంనుంచి ఏకంగా సుమారు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నైపుణ్యాలు పెరిగితే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయనిమోడీ అన్నారు.

భారత్‌లో సెమికండక్టర్ మార్కెట్ టర్నోవర్ ప్రస్తుతం 1.93 లక్షలకోట్ల విలువతో ఉంది. 2028 నాటికి సుమారు ఆరులక్షలకోట్లకు చేరుతుందని అంచనా. ఈ విభాగం 17.10 శాతం వార్షిక వృద్ధిరేటు నమోదుచేస్తుందని ఇన్వెస్ట్ ఇండియా సంస్థ నివేదించింది. ఇండియా సెమికండక్టర్‌మిషన్ రెండోదశలో భాగంగా సెమికండక్టర్ తయారీ యూనిట్లకు ఆర్థికప్రోత్సాహకాలు కొనసాగించాలని కేంద్రం యోచిస్తోంది. దాంతోపాటు కాంపౌండ్ సెమికండక్టర్ ఫ్యాబ్రికేషన్, సిలికాన్ ఫోటోనిక్స్‌లో ప్రత్యేకత ఉన్న మరిన్ని కంపెనీలను ఆకర్షించడంపై ప్రస్తుతం కేంద్రం దృష్టిసారిస్తోంది. దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా వృద్ధిచెందుతుండటంతో సెమికండక్టర్ చిప్స్‌కు గిరాకీ ఏర్పడింది. ఇపుడు వీటిని స్థానికంగానే అభివృద్ధిచేసేలక్ష్యంతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకురావడంతో ఈరంగంలో కంపెనీలు మరింతపెరుగుతాయి.

# కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** లిక్కర్‌పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్‌కోర్టు పొడిగించింది. ఈనెల 25వరకూ జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయించింది. గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగియడంతో మరోసారి కస్టడీ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. తీహార్ జైలునుంచి విడియోకాన్ఫరెన్స్ ద్వారా రౌస్ అవెన్యూ కోర్టులోని స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు హాజరుపరిచారు. ఇదే కేసులో మాజీ డిప్యూటి సిఎం మనిష్‌సిసోడియా బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించాయి. జైలు నుంచి కూడా విడుదలయ్యారు. లిక్కర్‌పాలసీ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసారు. అనంతరం ఆయన్ను తీహార్‌జైలుకు తరలించారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా తిరస్కరణకు గురయ్యాయి. లోక్‌సభ ఎన్నికల సమయంలో మాత్ర ప్రచారంకోసం సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తిరిగి జూన్2న తీహార్ జైలులో లొంగిపోయారు. అలాగే వచ్చేనెలలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలున్నాయి. కేజ్రీవాల్ బెయిల్‌పై ఆప్‌శ్రేణులు ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. త్వరలోనే న్యాయస్థానం కేజ్రీవాల్ బెయిల్‌పిటిషన్‌పై విచారణ జరపనున్నది.

# ఉదంపూర్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ ప్రత్యేకబృందాలు, జమ్ము కాశ్మీర్ పోలీసులు జరిపిన ప్రత్యేక కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతం అయ్యారు. ఇప్పటికీ ఎదురుకాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. స్పెషల్ ఆపరేషన్‌లో ఆర్మీ వన్ పారా, 22 గర్వాల్‌రైఫిల్స్, ఎస్‌ఒజి కేంద్ర పాలితప్రాంత పోలీసులు సంయుక్తంగా పాల్గొన్నారు. జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఉగ్రవాదుల ఏరివేత కార్యాచరణ ముమ్మరంగా సాగుతోంది. అంతకుముందు బుధవారం బిఎస్‌ఎఫ్ సైనికుడు ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పాకిస్థాన్ దళాలు జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో రెచ్చగొట్టేవిధంగా కాల్పులు జరిపారు. దీనితో భారత్‌వైపు గస్తీలో ఉన్న బిఎస్‌ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. భారత్ పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఇటీవలికాలంలో రెచ్చగొట్టేచర్యలు పెరుగుతున్న సంగతి తెలిసిందే. 3323 కిలోమీటర్లమేర ఉన్న ఈ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి వివిధ సెక్టార్లలో విభిన్నరకాలుగా ఉద్రిక్తతలు, భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయి.

# మోడీపై నోరుజారిన మాల్దీవుల మంత్రుల రాజీనామా

## మొయిజ్జు పర్యటనకు ముందు కీలక పరిణామం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** భారత్‌తో సత్సంబంధాలపై పునరుద్ధరణకు ముయిజ్జు సర్కార్ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అతి త్వరలోనే న్యూఢిల్లీ పర్యటన చేపట్టనున్నట్లు ప్రకటించడానికి కొద్దిసేపటి ముందు ఇద్దరు కీలక మంత్రులు రాజీనామా చేశారు. గతంలో ఈ ఇద్దరు జూనియర్ మంత్రులను కేబినెట్ నుంచి సస్పెండ్ చేశారు. ఇక అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇరు దేశాల అధికారులు చర్చించి నిర్ణయించనున్నట్లు మాల్దీవులు తెలిపింది. గతేడాది నవంబరులో ముయిజ్జు అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన నాటి నుంచి భారత్, మాల్దీవుల సంబంధాలు క్షీణించాయి. కానీ ఈ ఏడాది ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి ఆయన హాజరుకావడంతో ఆ దేశ వైఖరిలో మార్పు వచ్చినట్లు సంకేతాలు వెలువడ్డాయి. గత నెల మన విదేశాంగ మంత్రి జైశంకర్ మాలేలో పర్యటించారు. ఆయన ముయిజ్జు, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్‌లతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్య, ఆర్థిక శాఖల మంత్రులతోనూ సమాలోచనలు జరిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోడీ తరఫున ముయిజ్జుకు జైశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాల్దీవులకు భారత్ అందిస్తున్న అభివృద్ధి సాయానికి ముయిజ్జు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటనపై మాల్దీవుల మంత్రులు మల్షా షరీఫ్, మారియమ్ సిహునా మరో మంత్రి పలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఈ ఘటన ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో నాడు ఆ దేశ విదేశాంగ శాఖ వీరి వ్యాఖ్యలతో విభేధించింది. తక్షణ చర్యల్లో భాగంగా వీరిని పదవి నుంచి సస్పెండ్ చేశారు. వీరిద్దరూ కేబినెట్‌లో డిప్యూటీ మినిస్టర్లు. ఈ వివాదం మాల్దీవుల పర్యాటక రంగంపై పెను ప్రభావం చూపింది. గత ఏడాది ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో 54,207 మంది భారతీయులు మాల్దీవుల్లో పర్యటించారు. ఈ యేడాది అదే కాలంలో ఆ సంఖ్య 28,604కు పడిపోయింది. తాజాగా వారు పదవులకు రాజీనామా చేశారు. తమ వ్యక్తిగత కారణాలతో మంత్రి వర్గం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

# యుపిలో 513 మదార్సాల రద్దుకు యోగి సర్కార్ నిర్ణయం



**లక్నోసెప్టెంబరు 11:** రాష్ట్రంలోని యోగిసర్కార్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. ఆన్‌లైన్‌లో నమోదుచేయడంలో విఫలం అయిన 513 మదర్సాల గుర్తింపును రద్దుచేయబోతోంది. యుపిలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపులేని మదర్సాలపై సర్వేకి ఆదేశించి దాదాపు రెండేళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ మంగళవారం జరిగిన సమావేశంలో 513 మదర్సాల అనుబంధాన్ని తొలగించాలని సిఫారసుచేసింది. వీటిలో చాలా మదర్సాలు బోర్డుకు సంబంధించిన పోర్టల్‌లో వివరాలను నమోదుచేయడంలో విఫలం అయ్యాయి. మిగిలి నవి వివిధ కారణాలవల్ల డిస్ అఫిలియే షన్‌ను కోరుకుంటున్నాయి. యూపి వ్యాప్తంగా సుమారు 25 వేలకుపైగా మదర్సాలున్నాయి. వీటిలో 16,500 మదర్సాలు ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్‌కుఅనుబంధంగా ఉన్నాయి. మదర్సాబోర్డుఛైర్మన్ ఇఫ్తికార్ అహ్మద్ జావేద్ మాట్లాడుతూ సమావేశంలో మొదటిప్రతి పాదనగా 2018 నుంచి 2024వరకూ మార్క్‌షీట్‌లను అప్‌లోడ్ చేయడంతోపాటు పాత మార్క్‌షీట్లనుకూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త మదర్సాల అఫిలియేషన్ ఇవ్వడంపై చర్చ జరిగింది. అఫిలియేషన్‌కోసం కొత్తదా దరఖా స్తులు పోర్టల్ ద్వారా ఆమోదించబడతాయని అన్నారు. జిల్లాలనుంచి స్వీకరించిన సుమారు 513 మదర్సాల సరెండర్ మరియు గుర్తింపు రద్దుప్రతిపాదనలను బోర్డు ఆమోదించిన తర్వాత 2016 నిబంధల ప్రకారం తదుపరిచర్యలు తీసుకునేందుకు రిజిస్ట్రార్‌కి అధికారం ఇచ్చారు. వివిధ జిల్లాలనుంచి స్వయంగా బోర్డునుంచి డిస్ అఫిలియేషన్ కోరుతూ దరఖాస్తులు వచ్చాయని వీటికి కారణాలు తెలుసుకోవడంతోపాటు నిబంధనలప్రకారం వాటిరద్దు జరుగుతుందని అన్నారు. యుపి మదర్సా బోర్డుప్రతిపాదనపై ముస్లిం మతగురువు ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు సభ్యుడుమౌలానా ఖలీద్ రషీద్‌ఫరంగి మహలీ స్పందిస్తూ డీ అఫిలియేషన్ అంటే మదర్సాలకు రహదారి ముగింపు అని కాదు. అనేక ఇతర మదర్సాల మాదిరిగా సొసైటీ లేదా ట్రస్టు ఆధ్వర్యంలో సంస్థను కొనసాగించే అవకాశం వారికి ఇప్పటికీ ఉంటుందని అలాగే వారు ఇతర బోర్డులు లేదా నద్వతుల్ ఉలమా వంటి సంస్థలనుంచి అఫిలియేషన్ తీసుకోవచ్చని చెప్పారు.

# జెకె ఎన్నికల ప్రచారంకోసం రషీద్ విడుదల



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఎన్నికల్లోప్రచారం చేసుకునేందుకుగాను తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్‌పై బారాముల్లా ఎంపి ఇంజినీర్ రహషీద్‌కు కోర్టు బెయిల్ మంజూరుచేసింది. అక్టోబరు రెండవ తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఉగ్రవాదులకు నిధుల సాయం కేసులో అరెస్టు అయిన ఇంజినీర్ రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసి గెలు పొందిన సంగతి తెలిసిందే. బుధవారం తీహార్‌జైలునుంచి విడుదలయిన ఇంజినీర్ మాట్లాడుతూ తన ప్రజలకోసం తన పోరాటాన్ని ఆపివేయనని స్పష్టంచేసారు. రషీద్‌కుమారులు ఆయన మద్దతుదారులు తీహార్‌జైలునుంచి బయటకు రాగానే ఆయనకు సాదర స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ రషీద్ ప్రముఖంగా ఇంజనీర్ రషీద్‌అనే పిలుస్తారు. 2019లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై 2017లో కేసునమోదుచేసింది. ఉగ్రసంస్థలకు నిధులు చేరవేస్తున్నట్లు ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి.

అప్పటినుంచి జైలులోనే ఉన్న రషీద్ ఎన్నికల్లో జైలునుంచే పోటీచేసారు. బుధవారం సాయంత్రం 4.15 గంటలకు ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లాను ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓడించారు. రషీద్ సంస్థ ఆవామి ఇత్తెహాద్‌పార్టీ కూడా ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తోంది. ఐదున్నరేళ్లుగా తాను జైలులోనే ఉన్నానని, తాను తన ప్రజలకోసం సేవచేసేందుకు కట్టుబడి ఉన్నానని, తాను ప్రజలను మరింత సమైక్యం చేసేందుకే విడుదలయ్యానని, వారిని విభజించేందుకుకాదని ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాశ్మీరీలు రాళ్లురువ్వే వాళ్లు కాదని నిరూపిస్తామన్నారు. అయితే మా రాజకీయ హక్కులపై రాజీ పడబోమని అన్నారు. రషీద్ విడుదలపై ఎన్సీ, పిడిపిలు విభిన్న ప్రకటనలు చేసాయి. రషీద్ విడుదలవడం వెనుక బిజెపి హస్తం ఉందని, ఆతడు బిజెపికి బీటీమ్ అని పిడిపి విమర్శించింది. ఓటుబ్యాంకు కోసమే రషీద్ విడుదలయ్యారని మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శించారు. అయితే రషీద్‌మాట్లాడుతూ వీరిద్దరే కాశ్మీర్‌ను నాశనంచేసారని అన్నారు. అదనపు సెషన్స్ జడ్జి చందర్‌జిత్‌సింగ్ రషీద్‌ను విడుదలచేసారు. రెండులక్షల రూపాయల వ్యక్తిగత పూచీకత్తుపై ఆయనకు రెండో తేదీవరకూ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసారు. కేసు విచారణగురించి మీడియాతో మాట్లాడకూడదని షరతులు విధించారు.

# సిఎం కుర్చీ ఖాళీగా లేదు

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 11:** కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి సంస్థ కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. ప్రస్తుతం దీనిపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఒకవేళ ముఖ్యమంత్రి పదవినుంచి సిద్ధరామయ్య వైదొలిగితే తదుపరి సిఎం ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీనిపై తాజాగా సిద్ధు స్పందించారు. ఇప్పుడు సిఎం పీఠం ఖాళీగా లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో సిఎం సీటు ఎవరూ ఆక్రమించుకునేందుకు ఖాళీగా లేదు. దీనిపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. సిఎం పీఠం ఖాళీగా లేనప్పుడు ఇంకెవరు కొత్తగా ముఖ్యమంత్రి అవుతారు? ఆ పదవిలో నేను కొనసాగుతా. ఈవిషయంలోఎలాంటి సందేహం లేదు అని సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఒకవేళ రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగాల్సి వస్తే సిఎం పదవి కోసం పోటీ పడుతున్న మంత్రులు, సీనియర్లలను హెచ్చరించాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పార్టీ నేతల బృందం లేఖ రాసింది. మరోవైపు సిఎం పదవిపై వస్తున్న ఊహాగానాలకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్ భండారి, ఎమ్మెల్సీ దినేశ్ గూలిగౌడ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరారు. కాగా మైసూరు నగరాభివృద్ధి సంస్థ స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను 'ముడా' స్వాధీనం చేసుకుని మరొక చోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూముల కంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలపై విచారణకు హాజరు కావాలంటూ సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తాఖీదులు జారీచేశారు. దీన్ని సవాల్ చేస్తూ సిఎం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# 60స్థానాలకు అభ్యర్థులనుప్రకటించిన ఆమ్ ఆద్మీ

## వినేశ్‌పై కవితా దలాల్ పోటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీచేయడానికి అనువైన పరిస్థితులు లేవని భావిస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ తన మూడో జాబితాను విడుదల చేసింది. 21 మంది అభ్యర్థులతో విడుదలచేసిన ఈజాబితాలో కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్‌పొగట్‌పైనా అదేస్థానంలో బిజెపి అభ్యర్థి యోగేశ్ బైరాగిపైనా పోటీచేసేందుకు కవితాదలాల్‌ను ఆప్ ఎంపిక చేసింది. ఆమె జులానా స్థానంలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులపై పోటీకి దిగింది. రాజ్‌కౌర్ గిల్ ఆప్ అభ్యర్థిగా అంబాలా కంటోన్మెంట్ స్థానానికి పోటీచేస్తుంటే సునీల్ బిందాల్ కర్నాల్‌నుంచి పోటీలో ఉన్నారు. నిశాంత్ ఆనంద్‌ను గురుగ్రామ్‌నుంచి పోటీకి దించింది. ఆప్ మొదటి జాబితాలో 20 మంది అభ్యర్థులను పోటీకి దించింది. అప్పటికీ పొత్తులపై కొంతమేర ఉన్న ఆశలు కూడా గల్లంతు కావడంతో మొత్తం 61 మంది అభ్యర్థుల జాబితాని విడుదలచేసింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఈనెల 12మాత్రమే. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబరు ఐదో తేదీ జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ ఉమ్మడిగా పోటీచేస్తే పంజాబ్‌లో మాత్రం వేరుగా పోటీచేసింది.

కాంగ్రెస్‌పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఒకస్థానం ఇస్తే ఆస్థానంలో కూడా గెలవలేకపోయింది. 2019లో కూడా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీచేసింది. 46 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. తాజా జాబితాల్లో గర్హి సంప్లా కిలోయ్ స్థానంనుంచి మాజీసిఎం భూపిందర్ సింగ్ హుడాపై ప్రవీణ్ గుస్ఖానీని పోటీలోకి దించింది.

# భారత్‌కు హిల్సాచేపల ఎగుమతులపై బంగ్లా నిషేధం

## పొరుగుదేశంపై పెరుగుతున్న వ్యతిరేక ధోరణి



**కోల్‌కత్తా, సెప్టెంబరు 11:** బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌వ్యతిరేక వైఖరిని మరింతగా పెంచుకుంటూ పోతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాద నేతల్ని విడుదలచేయడంతో పాటు ఉగ్రవాద భావజాలం ఉన్న జమాతే ఇస్లామీ అనేపార్టీపై నిషేధం కూడా ఎత్తివేసింది. అక్కడ రాడికల్ ఇస్లామిస్ట్‌లు జమ్ముకాశ్మీర్‌ను విముక్తిచేస్తామని, ఈశాన్యభారతాన్ని మిగిలిన దేశంనుంచి కట్‌చేస్తామని భీరాలు పోతున్నారు. అలాగే బెంగాలీలు అత్యంత పవిత్రంగా భావించే దుర్గాపూజ సమయంలోనే భారత్‌కు బంగ్లాదేశ్ షాక్ ఇస్తోంది. ఆదేశంనుంచి పశ్చిమబెంగాల్‌కు ఎగుమతి అయ్యే పద్మ హిల్సా చేపలపై నిషేధం విధించింది. ప్రతి ఏటా దుర్గాపూజ సమయంలో హిల్సాచేపలతో విందుచేసుకోవడం బెంగాల్‌లో సాంప్రదాయంగా భావిస్తారు. బంగ్లాదేశీ ఇలిష్ అని ఇక్కడ పిలుస్తుంటారు. ఈ చేపలపై బ్యాన్ విధించడం ద్వారా బెంగాల్ వ్యాప్తంగా ఈ చేపల డిమాండ్‌పెరిగి ధరలు మరింతపెరిగే అవకాశాలు లేకపోలేదు. 2012నుంచి 2020 వరకూ హిల్సా చేపల ఎగుమతిపై సాధారణ నిషేధం కలిగి ఉన్నప్పటికీ షేక్ హసీనా ప్రభుత్వం మాత్రం భారత్‌కు మినహాయింపును ఇచ్చింది. బంగ్లాదేశ్ మత్స్యశాఖ, పశుసంపద మంత్రిత్వ శాఖ సలహాదారు ఫరీదా అక్తర్ మాట్లాడుతూ స్థానిక వినియోగదారులకు తగినంత సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం నిషేధం విధించిందని చెప్పారు.

మా ప్రజలు వాటిని కొనలేనపుడు మేం ఇలిష్‌ని ఎగుమతిచేయడానికి అనుమతించం. దుర్గాపూజ సమయంలో భారత్‌కు ఎలాంటి ఇలిష్ ఎగుమతులు జరగకుండా చూడాలని నేను వాణిజ్య మంత్రిత్వశాఖకు సూచించానని చెప్పారు. బంగ్లాదేశ్‌నుంచి ప్రపంచదేశాలకు 70శాతం పద్మా హిల్సాని ఎగుమతిచేస్తుంది. బంగ్లాదేశ్‌లో ఇది జాతీయ చేప 2012నుంచి తీస్తానది నీటిభాగస్వామ్య ఒప్పందంపై వివాదాల కారణంగా బంగ్లాదేశ్ ఇలిష్ ఎగుమతులపై నిషేధంప్రకటించింది. అయితే హసీనా ఎగుమతులను సులభతరం చేసింది. దుర్గాపూజ, సొయిలా బోయిసాఖ్ జమైసోష్టికి ముందు పద్మ హిల్సా బంగ్లానుంచి భారత్‌కు సరఫరా అవుతుంది. బంగ్లా దేశ్‌నుంచి సరఫరా నిలిచిపోవడంతో గతంలో 1నుంచి 1.3 కిలోల పరిమాణం ఉన్న చేపల ధర రూ.1800 నుంచి రెండువేలుగా ఉండేది. ఇపుడు 2200 నుంచి 2400కిపెరిగింది.

బెంగాలీ వంటకాల్లో హిల్సాకు ప్రత్యేకస్థానం ఉంది. బంగ్లానుంచి ప్రవహించే పద్మ, గంగా నదుల్లో లభించే ఈచేపలకు మంచి రుచి ఉంటుంది.

బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతోసహా పలు సందర్భాల్లో ఆమె భారతీయ నాయకులకు హిల్సాను బహుమతిగా ఇచ్చారు. 1996లో గంగాజలాల భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేయడానికి ముందు అప్పటి బెంగాల్ సిఎం జ్యోతిబసుకు హసీనా హిల్సాను బహుమతిగా ఇవ్వడంతో ఈసాంప్రదాయం ప్రారంభం అయింది.

# సిఎం మమతతో చర్చలకు అంగీకరించిన వైద్యులు

## భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలని డిమాండ్



**కోల్‌కతా, సెప్టెంబరు 11:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జీకర్ వైద్యకళాశాల, ఆసుపత్రికి చెందిన జూనియర్ వైద్యులు సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఆందోళన కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో చర్చలు జరిపేందుకు జూనియర్ వైద్యులు చివరికి అంగీకారం తెలిపారు. అయితే ఈ భేటీకి కొన్ని కండిషన్లు పెట్టారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రతినిధులు హాజరుకావాలని నిరసన చేపట్టిన వైద్యులు ప్రధాన షరతుగా పెట్టారు. ఈ చర్చలను బహిరంగ వేదికగా జరపాలని మరో కండిషన్‌గా పెట్టారు. మీడియా ప్రతినిధులు కూడా ఈ చర్చలకు హాజరుకావాలని వీటిని లైవ్‌లో ప్రసారం చేయాలని కోరారు.

నెల రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెర దించేలా చర్చల కోసం అపాయింట్‌మెంట్ కోరుతూ సిఎం మమతా బెనర్జీకి వైద్యులు లేఖ రాశారు. వైద్యులు తొలుత బుధవారం తెల్లవారుఝామున సిఎంకు మెయిల్ పంపగా తాజాగా తమ షరతు లను పేర్కొంటూ మరో మెయిల్ పంపించారు. వైద్య సంస్థల్లో సరైన భద్రత కల్పించాలని డిమాండ్ చేసిన వైద్యులు ముఖ్యమంత్రితో ఎప్పుడైనా. ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. మేం సిఎం మమతా బెనర్జీకి లేఖ రాశాం. మీటింగ్ ఇవాళ లేదా రేపు ఏసమయంలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలి అని వైద్యులు మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.



## వినాయక పంచమిరాత్రి మహోత్సవాల్లో భారీ అన్నదానం

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త

వినాయక పంచమి రాత్రి మహోత్సవాల సందర్భంగా 55వ వార్డు ఎల్లమ్మ వీధిలో వార్డు టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో 'అన్నదానం' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొయిలాడ వెంకటేష్, వార్డు నాయకులు ఈ.ఈశ్వరరావు, గంట్యాడ వీరబాబు, బాలకృష్ణ, శ్రీకాంత్, చిన్నారెడ్డి, సుధ, దేవి, లీలా, సరోజిని, హిజ్రా నాయకి సిల్కమ్మ, సరితమ్మ, రాజమ్మ, తెలుగు మహిళలు, బి.శ్రీదేవి, జి.సొజ్జు, దవలకుమారి, లలిత, లక్ష్మీలావణ్య, అన్నపూర్ణ, పద్మ పాల్గొన్నారు.

## అక్కిరెడ్డిపాలెం, సిద్ధేశ్వరం పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జగదీశ్వరరావు

మధురవాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అక్కిరెడ్డిపాలెం సిద్ధేశ్వరం పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అక్టివ్ సర్వేలెన్స్ ఆఫ్ మలేరియా డెంగ్యూ అడల్ట్ బిసిజి వాక్సిన్ సెషన్ స్క్రీనింగ్ లబ్ధిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆదేశించారు ఆరోగ్య సిబ్బంది అందరు ఎఫ్ఆర్ఎస్ హాజరు విధిగా వేయాలని లిస్ట్ రిజిస్టర్ మూమెంట్ రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చెయ్యాలని సిబ్బంది ఎవరైనా కార్యాలయ నిధులపై బయటకు వెళ్లినట్లయితే మూమెంట్ రిజిస్టర్లో విధిగా నమోదు చేయాలని ఆదేశించారు. తదుపరి ఎనిమియా మీద ఎఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలకు వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ముఖ్యంగా అడల్ట్ బిసిజి వాక్సిన్ శతశాతం సాధించాలని ప్రజలందరికుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రజలకు ఆరోగ్య సిబ్బంది అవగాహన కలుగజేసేలా. ఈసందర్భంలో డా.బి ఉమాపతి, డీపీఎంఏ, బి నాగేశ్వరావు డెమోపట్టణ, ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన

మధురవాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జీవితంలో విజయాలతో పాటు వైఫల్యాలు కూడా, అనందాలతో పాటు విషాదాలు కూడా కలిగలిపి ఉంటాయి. జీవన పయనంలో వచ్చు అనేక వైఫల్యాలను తట్టుకోలేక నిరాశ నిస్పృహలతో కూరుకుపోయి చాలా మంది క్షణిక ఆవేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మనిషిని జంతువులతో పోల్చిన ఉన్న లాభం ఏమిటంటే మనుగడతో పోరాటంతో తెలివితేటలు వివక్షణ జ్ఞానాన్ని ఉపయోగించటం నోరు లేని ఇవి జీవాలు ఎలాగో ఒకలాగ బతుకుల్ని నెట్టుకొస్తుంది అంటే అన్ని ఉన్న సంఘజీవి అయినా మనిషి మాత్రం పిరికితనంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ ఆత్మహత్య అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆందోళన ప్రతి దేశంలో ఉన్న ప్రధాన ప్రజా ఆరోగ్య సమస్య ప్రపంచంలో ప్రతి 40సెకన్లకు ఒక ఆత్మహత్య నమోదు అవుతుంది. ఆత్మహత్యలకు కారణాలు నివారణ దిని ఎపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ కన్వినర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కప్పిలి సురేష్‌బాబు అవగాహన కలిగించారు. ఏ వ్యక్తి అయినా ఆత్మహత్య ఆలోచనలు వస్తే వెంటనే సంబంధిత మానసిక వైద్యుణ్ణి సంప్రదించాలి.

## శ్రీ అశ్వవాహన గణపతిగా సంపత్ వినాయగర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



శ్రీ అశ్వవాహన గణపతిగా శ్రీ సంపత్‌వినాయగర్ స్వామి బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గణపతి హోమం, నాదస్వర కచేరి, ఉభయ దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 1900 మందికి చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సంగీత కచేరి ఆకట్టుకున్నాయి. తదుపరి వీరగణపతి అవతారంలో విశేష అలంకరణ స్వామి వారికి నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కే.శిరీష, ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్ టీఆర్ లోకాన్, దేవాలయ సిబ్బంది, జి.గోవిందరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా శ్రీ అమ్మవారి 40రోజులకు అనగా ఆగస్టు 3 నుంచి సెప్టెంబర్ 11వరకు హుండీలో వచ్చిన నగదు బంగారం వెండి కానుకలు బుధవారం లెక్కించడమైనది హుండీలో వచ్చిన కానుకలు నగదు 25,37,268 రూపాయలుగాను, బంగారం 115గ్రాముల 100మిల్లీగ్రాములుగాను, వెండి742 గ్రాములుగాను, ఫారెన్ కరెన్సీ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 14డాలర్లుగాను, సింగపూర్27డాలర్స్ గాను, కతార్ 10రియాల్స్ గాను వచ్చాయని హుండీ లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి పి.శ్రీనివాసులురెడ్డి, కెఆర్‌ఎమ్ గ్రేడ్-1 కార్యనిర్వాహణాధికారి సూపర్ వైజింగ్ ఆఫీసర్ ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి వి రాంబాబు, కెజెఆర్‌ఎమ్‌శేఖర్‌రావు ఎన్‌జవరప్రసాద్, మేనేజర్ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏవిఎన్ కాలేజ్ డౌన్ విశాఖపట్నం జిఐరామకృష్ణారెడ్డి, సిసి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ శ్రీహరి సేవ, గోపాలపట్నం సభ్యులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి విండ్సర్ ఇంటెలిజెంట్ సీయూవి విండ్సర్ విడుదల

జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా, ఈరోజు భారతదేశపు మొట్టమొదటి ఇంటెలిజెంట్ ఈ-సీయువి ది ఎంజి విండ్సర్‌ను మాన్యువల్ కాంపాక్ట్ ఎస్యూవీ ధరలో విడుదల చేసింది. సెడాన్ సౌలభ్యం, ఎస్యూవీ విస్తీర్ణాన్ని విండ్సర్ మిళితం చేస్తుంది. వినూత్న ఏరోడైనమిక్ డిజైన్ విశాలమైన, సంపన్నమైన ఇంటీరియర్స్ భారీగా ఇవ్వే భవిత స్మార్ట్ కనెక్టివిటీ డ్రైవింగ్ సౌకర్యం, అనేక హై-టెక్ ఫీచర్లతో వస్తుంది. ఇది విలాసవంతమైన బిజినెస్ క్లాస్ అనుభవాన్ని అందిస్తూ ఎంజి ప్యూర్ ఈవీ ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడింది. ఒక ప్రత్యేకమైన యాజమాన్య కార్యక్రమం బాస్‌తో ఎంజి విండ్సర్ బ్యాటరీ కోసం బాస్ సర్వీస్ ప్రత్యేక యాజమాన్య ప్రోగ్రామ్ భారతదేశ ప్రయాణీకుల వాహన విభాగంలో మొట్టమొదటిసారిగా జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా తమ బ్యాటరీ యాజ్-ఎ సర్వీస్ ఆఫరింగ్ ద్వారా ఒక వినూత్న యాజమాన్య ప్రణాళికను పరిచయం చేస్తోంది. ముఖ్యంగా కొనుగోలుదారులు సంప్రదాయ వాహనాల ఖర్చుకు సమానంగా ఖర్చు చేస్తూ ప్రతి కిలోమీటర్‌ రేట్ నామమాత్రపు రుసుమును చెల్లిస్తారు. ఈమోడల్ ప్రారంభ సమయాల్లో వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. యాజమానికి జీవితకాల బ్యాటరీ వారంటీని అందిస్తుంది.

## ఎగుమతులు వృద్ధి లక్ష్యంగా చేస్తున్న అమెజాన్ ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

అమెజాన్ ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ను ఆవిష్కరించింది. భారతదేశం నుంచి సమ్మిళిత ఈ-కామర్స్ ఎగుమతులలో వేలాది భారతీయ వ్యాపారాలు 13బిలియన్లను అధిగమించే ప్రయాణంలో ముందున్నట్లు గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేన్ వాకంకర్ చెప్పారు. అమెజాన్ ప్రధాన ఇ-కామర్స్ ఎగుమతులలో కార్యక్రమం అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ 2015లో ప్రారంభించబడిందన్నారు. గత తొమ్మిదేళ్లలో 1.50లక్షల ఎగుమతిదారులు భాగమయ్యారని ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు 40కోట్లకు పైగా మేడ్ఇన్ ఇండియా ఉత్పత్తులను విక్రయించారన్నారు. యూఎస్ యుకెయుఎ, సౌదీఅరేబియా కెనడా మెక్సికో జర్మనీ ఇటలీ వంటి దేశాల్లో 18కిపైగా మార్కెట్ ప్లేస్‌లలో కోట్లాది మంది కస్టమర్లకు విక్రయించిందని. ఎంఎస్ఎంఈ ఎగుమతులను పెంచడం చాలా కీలకం ఈకామర్స్ విషయంలో శక్తివంతమైన ఉత్ప్రేరకం అని రుజువు చేస్తోంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా వృద్ధి చెందడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## బజాజ్ ఫైనాన్స్ ఈక్విటీ షేర్ల విక్రయ ఆఫర్

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

బజాజ్ ఫైనాన్స్ తమ ఈక్విటీ వర్త విక్రయానికి ఆమోదం తెలిపింది. ఈ ఈక్విటీ షేర్లు ఆగస్టు 30 నాటి కంపెనీ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడుతున్నాయి. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లు బిఎస్ఇ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తో కలిసి స్టాక్ ఎక్స్ఛేంజ్ లో జాబితా చేయబడుతుందని ప్రతిపాదించబడ్డాయి. ఆఫర్ ప్రయోజనాల కోసం ఎన్ఎస్ఈ అనేది నియమించబడిన డిజ స్టాక్ ఎక్స్ఛేంజ్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈ ఆఫర్ గాను కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, బోఫా సెక్యూరిటీ ఇండియా, యాక్సిస్ క్యాపిటల్, గోల్డ్ మాన్ సాచెస్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ మార్కెట్స్, జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## కిరొండోల్ రైలు దంతివాడకే ...

దంతివాడ - కిరండోల్ మధ్య రైలు సౌఖర్యం లేదు - వాల్తేరు డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్

జ్ఞానాపురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సంత్రాగంచి- సికింద్రాబాద్ (07222) సంత్రాగంచిలో ఈ నెల 11న మధ్యాహ్నం 12.20గం.కు బయలు దేరాల్సిన రైలు అదే రోజు రాత్రి 11.20గం.కు బయలుదేరనుంది. ఈ రైలు 11గంటలు ఆలస్యంగా నడుస్తుంది.

**రద్దయిన రైళ్లు..**

రైల్వేశాఖ సాంకేతిక కారణాలతో కొన్ని రైళ్ళను పూర్తిగా రద్దు చేసింది. వాటిలో తిరుపతి-శ్రీకాకుళం రోడ్డు స్పెషల్ రైలు (07440) అక్టోబరు 6వ తేదీ నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు రద్దు చేసినట్టు వాల్తేరు డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు-తిరుపతి (07441) స్పెషల్ రైలు అక్టోబరు 7వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు రద్దు చేశారు. కెకె లైను రైలు షార్ట్ టెర్మినేషన్ భారీ వర్షాల కారణంగా విశాఖ-కిరొండోల్ (08551) పాసింజర్ రైలు ఈ నెల 12నుంచి 18వ తేదీ వరకు దంతేశ్వర్ వరకు మాత్రమే నడుపనున్నటు రైల్వే అధికారి తెలిపారు.ఈ రైలు తిరుగు ప్రయాణంలో (08552) ఈ నెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు దంతివాడ నుంచి ప్రారంభం కానుందని అధికారి తెలిపారు. విశాఖ- కిరోం డోల్ ఎక్స్‌ప్రెస్ (18514)రైలు కూడా దంతివాడ వరకు నడుపనున్నారు. ఈ మార్పు ఈ నెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఉంటుందన్నారు. అలాగే తిరుగు ప్రయాణంలో (18513) ఈ రైలు దంతి వాడ నుంచి ప్రారంభం కానుంది. ఈ తేదీలలో దంతివాడ నుంచి కిరండోలుకు ఎలాంటి రైలు సౌఖర్యాలు లభించే అవకాశాలు లేవని సందీప్ తెలిపారు. ఈ రూట్లో ప్రయానించే ప్రయాణికులు వారి ప్రయాణాలు వీటిని సరిచూసుకుని సాగించాలన్నారు.

## ఈ-కామర్స్ పండుగ సూచన విడుదల చేసిన మీషో

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో తన ఈ-కామర్స్ పండుగ సూచన 2024 ని విడుదల చేసిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. పండుగ సీజన్‌కు ముందు, ఈ సూచన విక్రేత సంసిద్ధత యొక్క వివరణాత్మక విశ్లేషణ, రాబోయే పండుగ సీజన్‌లో వినియోగదారులు ఎలా షాపింగ్ చేయాలని దాని గురించి అంతర్దృష్టులను అందిస్తుందని, సమగ్ర నివేదక ఆన్‌లైన్ పండుగ షాపర్‌ల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను, ఈ పండుగ సీజన్‌లో తమ అవకాశాలను విస్తరించడానికి ఇ-కామర్స్ విక్రేతలు అనుసరించిన వ్యూహాలను పరిశీలిస్తుందన్నారు. ఈ పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్ బడ్జెట్‌లను పెంచడంతో టైర్ 2+లో ఇ-కామన్స్ అడాప్షన్ వృద్ధి చెందుతున్నారు. ఈ సందర్భంగా జిఎం మేఘా అగర్వాల్ మాట్లాడుతూ మేము పండుగల సీజన్న సమీపిస్తున్నందున, మీ షో యొక్క ఈ కామర్స్ పండుగ సూచన 2024 వినియోగదారు, విక్రేత డైనమిక్‌లను మార్చే శక్తివంతమైన ప్రకృతి దృశ్యాన్ని వెల్లడిస్తుందన్నారు.

## సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ : జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్




విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం ఓ ప్రకట నలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు,సివిల్ , చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటర్ ప్రమాదాల నష్టపరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు, (విడాకులు కేసులు కాకుండా) పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిషారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## కోవిడ్ వారియర్లుగా పనిచేసిన కాంట్రాక్టు నర్స్‌లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల నిరసన పై తెలుగుశక్తి అధ్యక్షుడు

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ నర్సులు కెజిహెచ్ క్లాక్ టవర్ వద్ద చేపడుతున్న నిరసన బుధవారానికి ఆరో రోజు చేరుకుంది. ఈ నిరసనకు ఇప్పటికే సంఘీభావం ప్రకటించిన తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఒక ప్రకటన విడుదల చేసారు. కాంట్రాక్ట్ నర్సుల నిరసనకు రాష్ట్ర వ్యాప్తంగా హెడ్ నర్సుల నుంచి కూడా మద్దతు లభిస్తోందన్నారు. ఇదే క్రమంలో కొంతమంది ఆవేదనతో మాట్లాడే మాటలను ప్రభుత్వ యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ హాస్పటల్ (రుయా) లో విధులు నిర్వహిస్తున్న హెడ్ నర్స్ చంద్రకళను సూపరిటెండెంట్ షోకాజ్ నోటీసు ఇవ్వడంపై తెలుగుశక్తి అధ్యక్షుడు స్పందించారు. జీవో నెంబర్ 115 రద్దు చేయాలని కాంట్రాక్టు నర్సుల ప్రధాన డిమాండ్ అని ఆయన తెలిపారు.



## నూతన సంస్థ రంగసాయికళాపీఠం ఆవిర్భావం

-ఇక నుంచి ప్రజల వద్దకే నాటకాలు

జగదాంబ,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

నాటక అభిమానిగా, నాటకమే శ్వాసగా, ధ్యాసగా అనునిత్యం కళారంగంకోసం పరితపించే బాదంగీర్ సాయి మరోనూతన ఆలోచనలకు అంకురార్పణ చేసారు. ప్రజల వద్దకే నాటకాలు, వివిధ కళారూపాలను తీసుకువెళ్లటమే..అందుకోసం నూతన సంస్థ రంగసాయి కళాపీఠం (సకల కళా సమాహారం) ప్రముఖ పౌరాణిక నటులు, హార్మోనిస్ట్ డాక్టర్ ఆశపు వీరేశ్వరరావు (బాదంగీరు సాయి తండ్రి) జయంతిని పురస్కరించుకుని ఈనెల 10న ప్రముఖ వైద్యులు, కళాభిమాని, కళాపోషకులు డాక్టర్ పి.వి.రమణ మూర్తి సువర్ణహస్తాలతో నూతన సంస్థ రంగసాయి కళాపీఠం ఆవిర్భావం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రముఖ రంగస్థల సినీ నటి శివజ్యోతి, రంగసాయి టీమ్ సభ్యులు ఆదినారాయణ, వియ్యపు రామకృష్ణ, జమ్మాచినబాబు పాల్గొన్నారు.



## 18న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో ఈనె 18న మన్యుసూక్తహోమం ఘణంగా నిర్వహంచనున్నారు. సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిథినాడు ఉదయం 9గంటలకు నిర్వహించనున్నారు. ఈ హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## 13న భారత్ వికాష్‌పరిషత్ జాతీయ బృందగాన పోటీలు

జగదాంబ,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

భారత్ వికాష్ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 13న జాతీయ బృందగాన పోటీలను వన్‌టౌన్‌లో గల ఆర్యవైశ్య యువజన సంఘంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయని బివిపి విశాఖపట్నం బ్రాంచి అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖపట్నం సెంచూరియన్ యూనివర్సిటి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు పాల్గొంటారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ బృందగాన పోటీలు ప్రారంభిస్తారు. గౌరవ అతిథిగా సింబియోసిస్ సిఇఒ.నరేష్‌కుమార్ ప్రత్యేక అతిథిగా, నేషనల్ వైస్ చైర్మన్ ఎన్విరాన్‌మెంట్ వికాష్‌రత్న రమేష్‌చంద్‌జైన్,బివిపిరీజినల్ సెక్రటరీ ఎంవివి సత్యనారాయణ,విశాఖపట్నం ప్రంత్ ప్రెసిడెంట్ వంకాయల సన్యాసిరాజు (తాతాజీ) పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమం అనంతరం బృందగాన పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రదానం కార్యక్రమం ఉంటుందని పిఆర్ఒ ఎంవి రాజశేఖర్ తెలిపారు.



## అలరించిన సాత్విక మెలోడిస్

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

నగరంలోని సాత్విక మెలోడిస్ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గాయనీ లక్ష్మీ సాత్విక జన్మదినం సందర్భంగా భాగంగా నిర్వహించిన 'సాత్విక మెలోడిస్' సినీ సంగీత విభావరి ఆద్యంతం విచ్చేసిన సంగీత ప్రియులను అలరించింది. ఈ సందర్భంగా స్థానిక గాయనీ గాయకులు పలు చిత్రాల్లోని సినీ గీతాలను ట్రాక్ సంగీత సహకారంతో మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా గాయనీ సాత్వికను మహిళా గాయనీ, గాయకులు శాలువ,బొకే ఇచ్చి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఇస్కాఫ్' నూతన కార్యవర్గం

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త

భారత సాంస్కృతిక, సహకార, స్నేహ సంస్థ విశాఖ నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. ప్రెసిడియం మెంబర్ ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శిగా దేవరకొండ మార్కండేయులు, సంయుక్త కార్యదర్శులుగా జె.రాంప్రభు, పి.శామ్ సుందర్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.మధుబాబు, వై.సత్యవతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఇస్కాఫ్ రాష్ట్ర అధ్యక్షులు టి.ఎస్.సుకుమారన్ ఒక ప్రకటనలో తెలిపారు.





## వరద బాధితులకు సేవలు అందించిన ఆర్మీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఇండియన్ ఆర్మీ బృందాలు చే ఫీల్డ్ రికవరీ కార్యకలాపాలు బుధవారం రాత్రి నుండి కాకినాడ ప్రాంతంలో అవసరమైన సేవలు, సహాయాన్ని అందిస్తున్నాయి. ఆర్మీ క్విక్ రియాక్షన్ టీమ్స్ బోట్లతో ప్రస్తుతం మార్ణావా,కాంద్రకోట గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయి. అదనంగా స్థానిక జనాభా యొక్క ఆరోగ్య అవసరాలను తీర్చడానికి మార్ణావా గ్రామంలో ఆర్మీ వైద్యశిబిరం ఏర్పాటు చేసింది. ముఖ్యమైన కమ్యూనిటీ ఇంటరాక్షన్ రాజుపాలెంలో 131 గ్రామస్తులకు వైద్య సహాయం అందించబడింది. తక్షణ ఆరోగ్య సేవలు అందించడంలో ఆర్మీ వైద్య బృందం యొక్క కృషి చాలా కీలకమైనది. సమాజం నుండి మంచి ఆదరణ కూడా వీరికి లభించింది. విపత్తు విపత్తు పునరుద్ధరణలో సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం రాజుపాలెంలో స్వయంగా పర్యటించారు. తన పర్యటన సందర్భంగా భారత ఆర్మీ బృందంతో మాట్లాడారు. కొనసాగుతున్న పునరుద్ధరణ కార్యకలాపాల మధ్య వారి సేవలు సమాజానికి అవసరమని వారి అంకితతభావంకు ఆయన ప్రసంసించారు.

## విలక్షణమైన చాట్ షో ఎందరో మహానుభావులని ప్రసారంచేస్తున్న టాటా ప్లే

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

పరుచూరి గోపాలకృష్ణ శారద, మురళీమోహన్ రేలంగి నరసింహారావు తనికెళ్ల భరణి వంట దిగ్గజాల ముచ్చట్లను ఎందరో మహానుభావులు కార్యక్రమంలో వీక్షించవచ్చు. ఈకార్యక్రమంలో సునీత వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రతి శని, ఆదివారాలు రాత్రి 7.30నుంచి 8వరకు 1441లో టాటా ప్లేలో ప్రసారమవుతుంది. విలక్షణమైన సరికొత్త సెలబ్రిటి టాక్ షో అని కార్యక్రమాన్ని టాటా ప్లే తెలుగు క్లాసిక్స్ ప్రసారంచేస్తుంది. తెలుగు ఇండస్ట్రీ ప్రముఖులు, దిగ్గజాలు తమ వృత్తి జీవిత ప్రయాణాన్ని ఈ చాట్‌షోలో వీక్షించవచ్చు ఈకార్యక్రమంలో తెలుగుచలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖులు తమ నైపుణ్యాలు, అనుభవాలు జీవితంలోని ఎత్తు పల్లాల గురించి మాట్లాడుతారు. పరుచూరి గోపాలకృష్ణ ఈవేదిక మన తెలుగు పరిశ్రమకు సంబందించిన గొప్ప కళను సంస్కృతిని వేడుకగా ఆచరించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది ఇందులో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను అన్నారు.

## 14న కొవ్వొత్తులతో శాంతియుత నిరసన ప్రదర్శన

జగదాంబ, ఆగస్టు 11, ప్రభాతవార్త

ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాభోధి మహావిహారను (బుద్దగయ) హిందూ పూజారుల కబంధ హస్తాల నుండి విముక్తి కోసం ఈనెల 14వ తేదీ సాయంత్రం 5గంటలకు బీచ్‌రోడ్డులో గల లుంబినిపార్క్ వద్దగల బుద్ధ విగ్రహం అప్పుఘర్ నుండి కొవ్వొత్తులతో శాంతియుత నిరసన ప్రదర్శన ఉంటుందని బుద్దిస్ట్ బోర వేణుగోపాల్ గౌతమ్ తెలిపారు. వై.హరిబాబు,రాష్ట్ర అధ్యక్షులు వివి. దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరవేణుగోపాల్ గౌతమ్, రాష్ట్రకార్యదర్శి బత్తుల గౌతమ్‌బాబు, జిల్లా అధ్యక్షులు కర్రి సత్యనారాయణ, జిల్లా ప్రధానకార్యదర్శి ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ, విశాఖజిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరుతుందని తెలిపారు. జిల్లాబుద్దిస్ట్‌లందరు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## డా.రమాదేవికి సరోజా వైద్యనాథన్ ఎక్సెలెన్స్ పురస్కారం

జగదాంబ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ప్రముఖ కూచిపూడి నర్తకీమణి, నాట్యపరిశోధకురాలు, ప్రయోక్త, రచయిత్రి డా.పి.రమాదేవి పద్మభూషణ్ గురు డా.సరోజా వైద్యనాధన్ ఎక్సలెన్స్ పురస్కారం-2024కుఎంపియ్యారు. జాతీయ, అంతర్జాతీయ నృత్యోత్సవాల నిర్వహణలో పేరెన్నికగన్న నటరాజ్ మ్యూజిక్ అండ్‌డాన్స్ అకాడమి (ఎన్ఎండిఎ) ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో ఈనెల 27,28,29 తేదీల్లో మూడురోజులపాటు జరగనున్న 16వ అఖిలభారత శాస్త్రీయ నృత్యోత్సవం 'వైశాఖి నృత్యోత్సవ్' సన్నాహాలు మొదలయ్యాయి.ఆయా కళాకారుల స్థాయి, నాట్యరంగంలో చేసిన కృషినిబట్టి నుపుణులకిచ్చే గౌరవ పురస్కారాల వలోప్రతీ ఏటా ఇచ్చే గురు డా.సరోజా వైద్యనాధన్ పేరిట నెకొల్పిన ఎక్సలెన్స్ పురస్కారానికి రమాదేవిని తమ నిపుణుల కమిటి ఎంపిక చేసినట్టు ఎన్ఎండిఎ వ్యస్థాపక అధ్యక్షుడు బత్తిన విక్రమ్‌గౌడ్ తెలిపారు.

## ఫెస్టివల్ ఆఫ్ కార్స్‌ను ప్రారంభించిన టాటా మోటార్స్

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

టాటా మోటార్స్ ఈ పండుగ సీజన్ కోసం అద్భుతమైన ఆఫర్‌లతో తన అతిపెద్ద ఫెస్టివల్ ఆఫ్ కార్స్‌ను ప్రారంభించారు. కస్టమర్‌లు మా షోరూమ్‌లలో గరిష్టంగా రూ. 2.05 లక్షల వరకు సంచిత ప్రయోజనాలను పొందవచ్చు. దానితో పాటు అనేక ప్రసిద్ధ కార్లు, ఎస్ యు వి ల కోసం మునుపెన్నడూ చూడని ధరలను పొందవచ్చు. కస్టమర్‌లు తమ కలల కారును వారి కలలకు మించిన ధరలకు కొనుగోలు చేయడానికి ఇదే సరైన అవకాశం, పెట్రోల్, డీజిల్, సిఎన్జితో నడిచే అన్ని కార్లు, ఎస్‌యువి లపై 31 అక్టోబర్ 2024 వరకు పరిమిత కాలానికి ప్రత్యేకమైన పండుగ ఆఫర్‌లను అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంగా మొబిలిటీ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ పండుగ సీజన్ ముగుస్తున్న తరుణంలో మా విలువైన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్‌లను అందించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని కస్టమర్‌లు ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాలను ముంచిన గోదావరి, శబరి వరద...!

**జల సమాధిలో గృహాలు... పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న వందలాది కుటుంబాలు -పడవలపైనే ప్రయాణం -బాహ్య ప్రపంచంతో తెగిపోయిన సంబంధాలు -పోలవరం ప్యాకేజ్ ఇచ్చి పునరావాసం కల్పించాలని జలదీక్ష**



కూనవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

గోదావరి, శబరి వరదలతో విలీన మండలాలలోని గ్రామాలకు.. గ్రామాలు నీట మునిగాయి. వేలాది గృహాలు జల సమాధిలోనే ఉన్నా యి. వందలాది కుటుంబాలు పిల్లా పాపలతో పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. రహదారు లన్నీ జలమయం కావటంతో గ్రామానికి గ్రామానికి చేరాలంటే పడవలపైనే ప్రయాణం సాగించాల్సిన దుస్థితి. ఇది విలీన మండలాలలోని వరద పరిస్థితి. అల్లూరి జిల్లా కూనవరం మండలం ఇంకా జలదిగ్ధంలోనే ఉంది. గోదావరి వరద నీటిమట్టం 54.40 అడుగుల వద్ద ప్రస్తుతం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. చూస్తుంగానే వరదనీరు ఇండ్లలోకి ప్రవేశిం చడంతో రెండు రోజుల క్రితం పునరావాస కేంద్రాలకు వెళ్లారు. కొన్ని గ్రామాల ప్రజలు ఎత్తైన ప్రదేశాలలో దేరాలు వేసుకుని ఉంటున్నారు. మండలంలోని కూనవరం, పంద్రాజుపల్లి, శబరి కొత్తగూడెం, టేకుబాక, రేపాక, భగవాన్‌పురం తదితర గ్రామాలలోని ఇండ్లు నీట మునిగాయి. అధికారిక లెక్కల ప్రకారం మండలంలో 667 కుటుంబాలు పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్నారని చెబుతున్నా, ఇంకా ఈ సంఖ్య ఎక్కువగానే ఉంటుందని తెలుస్తోంది. గ్రామానికి గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో పడవలపైనే ప్రయాణాన్ని ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేశారు. మండలంలో 10 బోట్లు గ్రామానికి గ్రామానికి మధ్య తిరుగుతున్నాయని స్థానిక అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న బాధితులకు ఇప్పటి వరకు ఎటువంటి నిత్యవసర సరుకులు పంపిణీ జరగలేదని బాధితులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వరదలలో వందలాది పంట పోలాలు నీట మునిగాయి.

### కూనవరంలో జలదీక్ష..

ఈ వరదలతో ప్రతీ ఏడాది తీవ్రంగా నష్టపోతు న్నామని మాకు పోలవరం ప్యాకేజ్‌తో పాటు పునరావాసం కల్పించాలని కూనవరంలో గిన్నెల బజారులో బాధితులు జలదీక్షను చేపట్టారు. సుమారు 2 గంటల పాటు వారు జలదీక్ష చేపట్టారు. అనేకమంది మహిళలు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్ వచ్చి సమస్యను ఉన్నతాధికారులకు తెలపడం జరుగుతుందని తెలిపారు. దీంతో జలదీక్ష విరమిం చారు. అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానిక తహ సీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరిగింది. వరద సహాయక చర్యలలో స్పెషల్ ఆఫీసర్ బిక్షపతి, తహసీల్దార్ గిరిబాబు, ఎంపిడీఓ లక్ష్మీరెడ్డి, స్థానిక ఎస్సై శ్రీనివాస్, అన్ని శాఖల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నిమగ్నమై విధులు నిర్వహిస్తున్నారు. గురువారం రోజున బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

## హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో రాధాష్టమి

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

రాధాష్టమిని హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయిప్రియా రిసార్ట్స్‌లో జరిగి ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు. శ్రీ కృష్ణజన్మాష్టమి తరువాత వచ్చే అష్టమి రోజును శ్రీరాధా దేవి జన్మదినం జరుపుకోవడం ఆనవాయితీ అని హరేకృష్ణ మూమెంట్ యదురాజా తెలిపారు. కలియుగములో హరేకృష్ణ మంత్రం ఒక్కటే భక్తులకు ముక్తిదాయకమని తద్వారా భవసాగరము నుంచి తరించగలరని ఇది చతన్య మహా ప్రభు మనకిచ్చిన వరము అని వివరించారు. సాయంత్రం 4 గంటలనుండి ప్రారంభం తరువాత తులసిహారతి, సంధ్యహారతి, దివ్య ప్రవచనం, శ్రీ రాధికాష్టకం స్తుతి ప్రత్యేకమైన పాట అనంతరం ఆహ్లాదకర సంకీర్తన జరిపారు.


ఇండియన్ బ్యాంక్ | ఎం.వి.పి. కాలనీ శాఖ
ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222

**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం

APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి బర్ల లక్ష్మి (దరఖాస్తుదారు), భర్త : శ్రీ బర్ల కిరణ్ కుమార్ మరియు శ్రీ బర్ల కిరణ్ కుమార్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి : బర్ల తులసయ్య,** ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం.టి-1, శివ సాయి రెసిడెన్సీ, మూడవ అంతస్తు, 57-24-90/8, కంచరపాలెం, విశాఖపట్నం జిల్లా - 530008 వారు మా యొక్క **ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్‌కు** చెల్లించవలసిన **హోమ్ లోన్ అకౌంట్** యొక్క బకాయి మొత్తం **రూ.18,99,203/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల మూడు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.06-09-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.06.09.2024** నాటికి **రూ.18,87,685/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.07.09.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**యజమాని పేరు : శ్రీమతి బర్ల లక్ష్మి : షెడ్యూలు-ఎ:** విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, కంచరపాలెం గ్రామం పట్టా నెం.218, కొత్త ఎస్.నెం.4/3, పాత ఎస్.నెం.5(పి), డి.నెం.57-24-90/8 లోని 198.4 చ॥గ॥లు లేదా 165.88 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 23.5 చ॥గ॥లు లేదా 19.64 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని శివ సాయి రెసిడెన్సీ, మూడవ అంతస్తు నందు 750 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.టి-1 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** డి.నెం.57-24-91తో గల భవనం, **దక్షిణం :** సిసి రోడ్డు, **పడమర :** డి.నెం.57-24-81తో గల ఇల్లు, **ఉత్తరం :** డి.నెం.57-24-64 తో గల ఇల్లు.

**షెడ్యూలు-బి : మూడవ అంతస్తు నందు గల నివాస యునిట్ ఫ్లాట్ నెం.టి-1 హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** మెట్లు మరియు కామన్ కారిడార్, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.టి-2.

ప్రదేశం : ఎమ్‌విపి కాలనీ
తేది : 06-09-2024

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda | బ్యాంక్ ఆఫ్ బరోడా
వడ్లపూడి బ్రాంచ్
'సి' బ్లాక్, ప్రాజెక్ట్ ఆఫీసు కాంప్లెక్స్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, విశాఖపట్నం-530031.
ఫోన్: 0891-2518629, 2753859, ఇ-మెయిల్: vadvis@bankofbaroda.com

(Appendix-IV) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ బండ్ల పృధ్విరాజ్, తండ్రి: బండ్ల కాంతారావు,** డి.నెం.3-121, 6-38-17/3, ఎల్.వి.నగర్, రోడ్డు నెం.7, డ్రైవర్స్ కాలనీ, పాతగాజువాక, విశాఖపట్నం-530026 మరియు **మరొక చిరునామా:** 7-6-1032, 1/4వ లైన్, వెంగళరావు నగర్, మార్స్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు-522002 మరియు ఫ్లాట్ నెం. జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, పవన్ హైట్స్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం-530046 వారు తేది 09.06.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి మొత్తం **రూ.40,97,701.90 (అక్షరాల నలభై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ఒకటి రూపాయలు మరియు తొంభై పైసలు)** + తేది 10.06.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.13.06.2024న డిమాండ్ నోటీసును జారీచేసినారు.**

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని **తేది.10.09.2024న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము తేది 09.06.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి మొత్తం **రూ.40,97,701.90 (అక్షరాల నలభై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ఒకటి రూపాయలు మరియు తొంభై పైసలు)** + తేది 10.06.2024 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు'లు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

**షెడ్యూలు-ఎ:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం. 36/p, పట్టానెం. 308, ఫ్లాట్ నెం.1 నందు మొత్తం 500 చ॥గ॥లో ఉత్తరం వైపునున్న 267 చ॥గ॥ లేదా 223.246 చ॥మీ॥లో నిర్మించిన స్టిల్ట్ (పార్కింగ్ కొరకు) + గ్రౌండ్ + మొదటి + రెండవ + మూడవ అంతస్తులు గల 'పవన్ హైట్స్' అనే పేరు గల గ్రూప్ హౌస్/అపార్ట్‌మెంట్. **హద్దులు:** తూర్పు: రోడ్డు, దక్షిణం: సారిపల్లి గోవిందరావు ఆస్తి, పడమర: షేక్ గుల్సన్, భర్త; అన్సర్ ఆస్తి, ఉత్తరం: గోర్జా. **ఈ హద్దుల మధ్య కొలతలు:** తూర్పు: 50 అ॥ లేదా 15.24 మీ॥, దక్షిణం: 60 అ॥ లేదా 18.29 మీ॥, పడమర: 30 అ॥ లేదా 09.14 మీ॥, ఉత్తరం: 60 అ॥ లేదా 18.29 మీ॥.

**షెడ్యూలు-బి:** పైన తెలిపిన షెడ్యూలు-ఎ నందు మొత్తం విస్తీర్ణం 193.575 చ॥గ॥ లేదా 161.853 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 36.71 చ॥గ॥ లేదా 30.694 చ॥మీ॥ వాటాతో 'పవన్ హైట్స్' గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 1144 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥ గల, అసంపూర్తిగా నిర్మించబడిన రెసిడెన్షియల్ యూనిట్ **ఫ్లాట్ నెం. GF-1. ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఉమ్మడి వరండా మరియు మెట్లు, లిఫ్ట్, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం. **సేల్ డీడ్ నెం.3008/2023 తేది: 20-05-2023.**

తేది : 10-09-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



సంపత్ వినాయగర్ ఆలయంలో వినాయక మహోత్సవాల్లో భాగంగా ఎంపి శ్రీభరత్ బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త






విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

26




# బాధితులను ఆదుకుంటాం



8లో

- కొండచరియలు విరిగిపడిన చట్రాపల్లిని సందర్శించిన పివో అభిషేక్
- క్షతగాత్రులకు పరామర్శ .. నిత్యావసరాల పంపిణీ
- పునరావాస ఏర్పాట్లు చేస్తాం



## అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు : ఎంపి శ్రీభరత్

### - కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

విజయవాడలో వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు సహాయం అందించేందుకు వివిద వ్యాపారవేత్తలు ప్రజాసంఘాలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసిన చెక్కులను బుధవారం కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ఇలాంటి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి సహాకరం అభినందనీయం మనం అందరం కలిసి సహకరిస్తేనే బాధితులకు మనస్ఫూర్తిగా సహాయం అందించగలం అని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలకు ఆర్థికంగా సాయం చేసిన వ్యాపారవేత్తలు సంస్థల ప్రతినిధులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## నీట మునిగిన పంట పొలాలు పరిశీలించిన కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. ఈసందర్భంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. పంట వివరాలను జరిగిన నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. అవఖండంలోకి నీరు పోయే అవకాశం లేకపోవటం కారణంగానే పొలాలు నీటి మునిగిపోయాయని రైతులు కలెక్టర్‌కు తెలియజేస్తూ వారిఆవేధన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ మోహనరావు , అధికారులు, స్థానిక నాయకులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.



## కొట్టుకుపోయిన.. ఏవోబీని కలిపే ఇనుప వంతెన

- వాహనాల రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న రెండు రాష్ట్రాల ప్రజలు
- అధికారులు చర్యలు చేపట్టాలని వినతి

9లో



## యుద్ధప్రాతిపదికిన ... రహదారులు పూర్తిచేయాలి

### - అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



8లో

## మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో .. చురుగ్గా విద్యుత్ పునరుద్ధరణ పనులు



8లో

- ప్రాజెక్టు ఎస్ఈ ఏవి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో జనరేటర్లకు మరమ్మతులు
- టర్బైన్లలోకి భారీగా చేరిన వరద నీరు
- నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి




9లో

## ఎమ్మెల్యే శిరీషాదేవికి కృతజ్ఞతలు తెలిపిన సిఆర్టీలు

## సాయిరాం పార్లర్ సత్యనారాయణ ఆకస్మిక మృతి

### - అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో కన్నుమూత

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



ప్రముఖ హోటల్ వ్యాపారి, హోటలియర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్ళూరి సత్యనారాయణ ఎలియాస్ సాయిరాం పార్లర్ సత్యనారాయణ (59) ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన ఆనారోగ్యంతో బాధపడుతూ గత మూడు రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక కన్నుమూశారు. ఆయనకు భార్య సాయిమాత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయని సాయిరాం రిట్జ్ కంఫర్ట్ హోటల్ జనరల్ మేనేజర్ ఎం. రమేష్‌బాబు తెలియజేశారు. సత్యనారాయణ మృతితో హోటల్ పరిశ్రమ ఒక పెద్ద మిత్రున్ని కోల్పోయిందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రముఖ హోటల్ వ్యాపారిగా ఆయన అనతికాలంలోనే పేరు సంపాదించారు.

### చట్రాయపల్లి ఘటనలో మృతురాలి కుటుంబానికి
# రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి
### అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే



పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

భారీ వర్షాలు కారణంగా జీకేవీధి మండలం చట్రాయపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడి ఒక మహిళ ముగ్గురు గిరిజనులు గాయాలు పాలు కావడమే కాకుండా గ్రామంలో ఉన్న ఇల్లు ధ్వంసం ఐ నిరశ్రయాలు అయినా గిరిజనులను పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే బాధిత మహిళా కుటుంబానికి 20 లక్షలు నష్టపరిహారం చెల్లించి, గాయాలు పాలైన గిరిజనులకు ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి.. ఆ గ్రామం లో పక్కాఇల్లు నిర్మించాలని వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షురాలు,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.అలాగే ఇటువంటి సంఘటనలు ఏజెన్సీలో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.భారీ వర్షాలు కారణంగా ఏజెన్సీ లో దెబ్బ తిన్న రోడ్లు,వంతెనలు, బ్రిడ్జీలు తక్షణమే పునర్నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి గిరిజన గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.మన్యంలో తరుచూ వర్షాలు పడుతూ ఉంటాయని వీటిని దృష్టిలో పెట్టుకొని కొండ ప్రాంతాల దిగువున్న గిరిజన గ్రామాలను గుర్తించి అక్కడ నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకు సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతాల్లో పక్కా గృహాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే గిరిజనుల ప్రాణాలను కాపాడే వారూ ఆవుతారని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.

## హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో రాధాష్టమి

ఆనందపురం, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



మండలం లోని గంభీరం లో ఉన్న హరే కృష్ణ వైకుంఠం నిర్మాణ ప్రదేశంలో బుధవారం రాధాష్టమి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి తరువాత వచ్చు అష్టమి రోజును శ్రీ రాధా దేవి పుట్టిన రోజు జరుపుకొనడం ఆనవాయితీ వస్తోంది. దానిలో భాగముగా హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యములో తులసి హారతి,సంధ్య హారతి, దివ్య ప్రవచనం, శ్రీ రాధికాష్టకం స్తుతి నిర్వహించారు.శ్రీ యదురాజా దాస రాధాష్టమి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. రాధా దేవి శ్రీ కృష్ణునిలో భాగమని, అంతరంగ శక్తి అని , రాధాదేవి యొక్క అనుగ్రహం తోనే శ్రీ కృషునిని అను గ్రహము పొందగలమని తెలిపారు. కలియుగములో హరే కృష్ణ మహామంత్రం ఒక్కటే భక్తులకు ముక్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అంబరీష దాస పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ఆనందపురం, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

మండలం లోని శిర్లపాలెం పంచాయితీలో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న రెల్లి అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, సెక్రటరీ మంగపతి, పలువురు నాయకులు కలిపి సుమారు రూ. 70 వేల రూపాయలను మృతుడు అప్పారావు కుటుంబానికి అంద జేశారు. తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మజ్జి వెంకట్రావు, తాత్రాజు అప్పారావు తదితరులు బియ్యం ప్యాకెట్లను సాయంగా అందజేశారు.

## గెడ్డలు దాటాలంటే శాసించవలసిందే

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



భారీ వర్షానికి గడ్డలు దాటాలంటే శాసించవలసిన అవసరం ఏర్పడుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనల్ కు జిసిసి ద్వారా అందిస్తున్న కోటబియ్యాన్ని తెచ్చుకుని జీవనం సాగించాలంటే గెడ్డలు,వాగులు, దాటాల్సిందే లేదంటే ఆకలితో అలమటించవలసిందే మన పరిస్థితి దాపురిస్తుంది. మండలంలోని సంపంగి గెడ్డ పరిధిలో పెదపాడు, కోసంగి, చంప పట్టి, శీలం గొంది గ్రామాల గిరిజనులు నిత్యవసరాల కోసం దుంరిగూడ మండల కేంద్రంలో రావాలంటే గెడ్డలన్ని దాటు కొన్ని రావలసి వస్తుంది. బిడ్డలు అదుపు తప్పితే ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని ప్రాంత గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పందించి ప్రాంతంలో వంతనాలు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు.



## వైద్య సిబ్బంది ఆందోళన

నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

ఏఎన్ఎం నుంచి జిఎన్ఎమ్ ఇంటెన్సఫైడ్ వారికి స్టాఫ్ నర్స్ ల ఉద్యోగాలను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి ఎదుట విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు కోటేశ్వరరావు చిన్ని ప్రసాద్ మాట్లాడారు. గత ప్రభుత్వం సర్వీస్లో ఉన్న ఏఎన్ఎం లకు ఇంటెన్సైడ్ ద్వారా జిఎన్ఎమ్ ౹ పేరుతో నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని చెప్పి 18 నెలలపాటు దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం జరిగిందని. దీనివల్ల నర్సింగ్ వ్యవస్థకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ గతంలోనే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందించడం అందించమని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా హైకోర్టు నందు నర్సింగ్ వ్యవస్థకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ పిటిషన్ దాఖలు చేయగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంటెన్సిఫైడ్ వారికి కేవలం నైపుణ్య శిక్షణ మాత్రమే ఇస్తున్నామని వారికి స్టాఫ్ నర్స ఉద్యోగాలు ఇవ్వడం లేదని తప్పుడు సమాచారం అందించారని అన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 115 విడుదల చేసి ఇంటెన్సిఫైడ్ శిక్షణ తీసుకున్న వారికి స్టాఫ్ నర్సులు ఉద్యోగాలు ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ అత్యవసర విధులు కొనసాగిస్తూ దశలవారీ నిరసనకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆందోళన చేపట్టడం జరుగుతుందని, ఈ ఆందోళన న్యాయం జరిగేంత వరకు కొనసాగిస్తామని చెప్పారు. ఆందోళన కార్యక్రమంలో విజయ, రత్నం, వరలక్ష్మి, కృష్ణవేణి, జ్యోతి తదితరులు ఉన్నారు.

## సీఐ అప్పన్నను సత్కరించిన వైఎస్ఆర్సిపి నాయకులు..

నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



పాయకరావుపేట సిఐ అప్పన్నను మండలంలోని ముకుంద రాజుపేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ నాయకులు, ఆ గ్రామ సర్పంచ్ విజయ్య శ్రీను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి సత్కరించారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు బొప్ప శ్రీను తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు విద్యార్థుల ఆర్థిక సహాయం



అనకాపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

విజయవాడలో వరద ప్రభావం వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు విద్యార్థులు 73,270/-ఆర్థిక సహాయం అందజేసారు. ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామ జ్యోతి యువత, ఎలమంచిలి గురజాడ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ వంతు సహాయంగా రూ.73,270/-ల నగదును బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.


## సత్యకళాశాలలో ముగిసిన సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్ షాప్

మాధ్యవరం, సెప్టెంబర్, 11,ప్రభాతవార్త



సత్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా నెలరోజుల పాటు నిర్వహించిన సాఫ్ట్ స్కిల్స్ పై వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. ఈ వర్క్ షాప్ కు ట్రైనర్లుగా వచ్చిన ఆర్. ప్రత్యూష వ్యవహరించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్, టైం మేనేజ్మెంట్, లీడర్షిప్ , టీం మేనేజ్ మెంట్ మొదలయిన అనేక స్కిల్స్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ గోవింద రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ తరఫున పలురకాల ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ నైపుణ్యాలను మెరుగుపర్చు కోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ కో ఆర్డినేటర్ శ్రీ. తరుణ్ పట్నాయక్, శ్రీ. అనిల్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన తల్లిదండ్రులు



నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెంకటనగరంలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో స్కూల్ చైర్మన్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులు నీడనిచ్చే నిచ్చే మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో చైర్మన్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు కోమారు నాని, బాబు, కర్రి రవి, లోకేష్, కోనేటి సురేంద్ర ,కొప్పిశెట్టి వాసు, తూము గణేష్ ఉన్నారు.

# మొబైల్ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తాం

### బాధితులకు రూ. 1.50 లక్షల చెక్కులు పంపిణీ: జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పరిహారాన్ని సక్రమంగానివినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ సూచించారు. కోటబర్లు మిషనరీ హాస్టల్లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్ధులలో ముగ్గురికి కొయ్యూరు మండలం బూదరాళ్ళ పంచాయితీ తూములోవ గ్రామానికి చెందిన విద్యార్ధులు కొర్రా సురేష్, కొర్రా గణేష్ విద్యార్థుల తండ్రికి రూ.1 లక్ష, పాంగి నంది తల్లి సాలిమి రూ.50 వేల చెక్కును బుధవారం ఆయన కార్యాలయంలో అందజేసారు. గతంలో 40 మంది విద్యార్థులకు పరిహారం పంపిణీ చేసారు. పిల్లలను ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

## భారీ అన్న సమారాధన 'శర్మ'కు సత్కారం..

నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఉపమాక రహదారిలో ఉన్న శ్రీ నూకలంక ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ ప్రాంగణంలో అతి భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సమాజ సేవకులు నవర నూకరాజు శర్మను ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.

## యుద్ధ ప్రాతిపదికన రహదారులు పూర్తి చేయాలి

పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

రహదారుల పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ నుండి రహదారులు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎపిఇపిడిసియల్ అధికారులు ఎం.పి.డి. ఓలు, తాహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రహదారులు, తాగునీటి వనరులు, విద్యుత్తు సదుపాయాలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను విడుదల చేస్తామని, నిధుల గురించి ఆలోచించకుండా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజల నుండి సేవలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సీలేరు – జి.కె. వీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. శానిటేషన్ పనులు, అప్రోచ్ రోడ్డు పనులు, గ్రామాలలో అంతర్గత రహదారుల పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు, చింతూరు, వి. ఆర్. పురం, కూనవరం మండలాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ధార కొండ పంచాయతీలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సర్పంచులతో మాట్లాడి తాగునీటి సమస్యలు, విద్యుత్తు సమస్యలను త్వరితగితన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహాచలం, రహదారులు భవనాల శాఖ బాల సుందర బాబు, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, తాహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని వారం రోజుల్లో యధాస్థితికి తీసుకువస్తాం..

### వారం రోజుల్లో విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ చేస్తాం.. సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు.....

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని వారం రోజుల్లో యధాస్థితికి తీసుకువచ్చి విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించడం జరుగుతుందని సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు అన్నారు. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి జరిగే తర్బైన్లలోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సోమవారం ప్రాజెక్టు అధికారులు సిబ్బంది విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. విషయం తెలుసుకున్న సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. వరద నీటిలో ఉన్న జనరేటర్ లను ఆయన పరిశీలించారు. వరద నీరు ప్రాజెక్టులోకి రావడానికి గల కారణాలను అక్కడున్న ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద నీరు భారీగా రావడానికి గమనించిన విద్యుత్ సిబ్బంది అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసి ప్రాజెక్టులో ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్న సిబ్బందిని అధికారులను ఆయన అభినందించారు. రానున్న రోజుల్లో మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలోకి నీరు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అడిగి తెలుసుకున్నారు.డుడుమ, జోలా పుట్టు జలాశయాల నీటి మట్టాలు నీటి విడుదలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు మాట్లాడుతూ మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెడుతున్నామని వారం రోజుల్లోగా విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరిస్తామని ప్రాజెక్టులోకి నీరు రావడం తప్ప ఎటువంటి నష్టం జరగలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎస్ ఈ విద్యుత్ సౌధ శ్యాంసుందర్, సీలేరు కాంప్లెక్స్ ఎస్ ఈ సివిల్ చంద్రశేఖర్ రెడ్డి,మాచ్ ఖండ్ ఎస్ ఈ ఏ.వీ. సుబ్రహ్మణ్యేశ్వరరావు,ఈఈ జనరేషన్ గోవిందరాజులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రజా సుందర్ పాడి, సత్య కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో గోతులు పూడ్చిన లక్ష్మీపురం పంచాయతీ గ్రామస్తులు



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ లో గత ఐదు రోజులుగా భారీ వర్షల కారణంగా లక్ష్మీపురం పాత బ్జిడ్జి మధ్య భాగంలో ఐదు అడుగుల లోతులో బ్రిడ్జి కోతకు గురై గుంతలు ఏర్పడి , రాకపోకలు స్థంభించి పోయాఇ, బుధవారం లక్ష్మీపురం గ్రామంలో జరిగే వారపు సంతకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వారపుసంతకురావడానికి ఇబ్బందులకు గురయ్యారు,దానితో ఇంజినీరింగ్ అసిస్టెంట్ శిరీష అర్లాయి పుట్ వార్డు సభ్యుడు పి.త్రినాథ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్థులు శ్రమాధానం చేసి బ్రిడ్జి లో ఏర్పడిన గోతులను పూడ్చి వేసి రాకపోకలు సాగించేందుకు వీలుగా మార్గం సుగమం చేశారు.శ్రమాధానంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది గిరిజరాణి,మాధవిలకు మరియు ప్రజలకు లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా .త్రినాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాన మంత్రి జన్ మన్ గిరిజన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా.. ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు

గొలుగొండ సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జన్ మన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు అన్నారు. కొత్తఎల్లవరం పంచాయితీ శివారు కరక గిరిజన గ్రామం(పి వి జీ టీ ) ల అభివృద్ధి ప్రణాళిక పై సర్పంచ్ కొల్లు రాంబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు అన్ని విధాలు పురోగతి సాధించాలని ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. గ్రామ అవసరాలు అభివృద్ధి కార్యక్రమాలు తోపాటు అక్షరాస్యతా శాతం పెంపొందేలా ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్య,వైద్యము, మెరుగైన రహదారులు, విద్యుత్ సౌకర్యం, గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం, గ్రామాలతో అనుసంధానం ఇంటర్నెట్ సౌకర్యము తదితర అంశాలే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ గిరిజనులు మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈరే ఎర్రేష్, కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## రెండు గ్రామాల్లో వైద్యశిబిరాలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

బుధవారం చికిలింత, చికిలింత కాలనీ గ్రామాల్లో జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా. యామిని ప్రియ ఆధ్వర్యంలో వైద్యశిభిరాన్ని నిర్వహించి 42 మందికి వైద్య పరీక్షల ను చేసి మందులను ఇచ్చారు.కార్యక్రమంలో డా.యామిని ప్రియ, యం.ఎల్.హెచ్.పి.మురళి, హెచ్.వి.రమణ, హెల్త్ అసిస్టెంట్ కె.రాజబాబు, 104 డి.ఇ ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయంలో ఆటవీశాఖాధికారి మడకం అబ్బాయిదొర అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రేంజ్ కార్యాలయంలో విధి నిర్వహణలో అమరులైన అధికారి పి శ్రీనివాస్ చిత్రపటానికి రేంజర్ పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. అనంతరం రాజవొమ్మంగి పురవీదులు గుండా ర్యాలీని చేశారు. ఈకార్యక్రమంలో రేంజర్ అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయ్యమ్మ, శిల్ప, అర్జునుడు, రైటర్ మధు, బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు..

## డివిజన్‌స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి పాఠశాలలో ఘన సత్కారం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి జడ్ పి.పాఠశాలలో పి. జి.టి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తీగల బొజ్జియ్య ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డివిజనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందటంపై బుధవారం పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు డివిజన స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మా గ్రామానికి గర్వకారణమని అన్నారు. రాజవొమ్మంగి సర్పంచ్ జి. రమణి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మరింత సంతోషాన్ని కలగ చేసిందని ఆమె అన్నారు. ఎంపీటీసీ జి. పెద్దిరాజు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు చాలా అరుదుగా ఉంటారన్నారు. యం.ఇ. ఓ. కె.వి.వి.సత్యనారాయణ దొర మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు రావడం ఈ పాఠశాల అదృష్టం అని, ఈయన ఉపాధ్యాయ వృత్తే కాకుండా సామాజిక కార్యక్రమాలు చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు, యం.ఇ. ఓ లు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, హెచ్.ఎం. డి.వి.గోపాలకృష్ణ, చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ఎం. వెంకటరమణ ,, సభ్యులు, సి.ఆర్పీ డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# బాధితులను ఆదుకుంటాం..

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

ప్రకృతి విలయతాండవం కారణంగా విషాదం మిగిల్చిన చట్రాపల్లి గ్రామా ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ అన్నారు.బుధవారం ద్విచక్ర వాహనం ద్వారా చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.బాధితులకు అవసరమైన అన్ని నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.వరద తాకిడితో గాయాలు పాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సందర్శించి వారి పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరికీ కాలు చేయి విరగడంతో మెరుగైన వైద్యం కోసం మైదాన ప్రాంతానికి తరలించారు..ఎవరు అధైర్యపడవద్దని పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులకు భరోసా కల్పించారు.విపత్తు కారణంగా రహదారులు చిద్రమయ్యాయని అవకాశం లేక రాలేకపోయామని బాధితులెవరు బాధపడొద్దు అన్నారు.నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని రెండు మూడు రోజులలో పూర్తిస్థాయిలో రహదారులు, విద్యుత్,నీటి సదుపాయాల పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులందరికీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా నష్టాలను అంచనా వేసి పూర్తిస్థాయిలో సహాయం అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. చట్రాపల్లి గ్రామంలో ప్రమాదం పొంచి ఉన్న కారణంగా బాధిత కుటుంబాలకు మరోచోట పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని సచివాలయ సిబ్బంది ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పూర్తిస్థాయి పరిశీలన అనంతరం నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.అన్ని శాఖల అధికారులను రంగంలోకి దింపి అవసరమైన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పరిస్థితులు చక్కబడేంతవరకు ప్రజలు సహకరించాలని ఒక్కొక్కటిగా పరిష్కరించడానికి కాస్త సమయం పడుతుందన్నారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలకు చప్పర్ల బాలుర పాఠశాలలో రైతు భరోసా కేంద్రాలలో పునరావాసం కల్పిస్తూ ఆహారమందిస్తున్నామని మీడియాకు తెలిపారు. అనంతరం బాధితులకు భోజనం వడ్డించి వారితో కలిసి భుజించారు.ఈ కార్యక్రమంలో మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అదనపు ఎంఇఓగా "వేమగిరి"

నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



నక్కపల్లి మండలానికి అదనపు ఎంఈఓ గా దేవవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్న వేమగిరి నూకరాజును జిల్లా విద్యాశాఖ అధికారి నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు అందాయి. గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు ఇప్పటికే ఈ మండలానికి ఎంఈఓ గా అదనపు బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసినదే.

## నెల్లిమెట్ల వద్ద వాగు ప్రవాహానికి కోత గురైన రహదారి



రాజవొమ్మంగి సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు లబ్బర్తి పంచాయితీ నెల్లిమెట్ల సమీప ఆర్ అండ్ బి రహదారి వాగు ఉప్పొంగి ప్రవహించడం జరిగింది. దీనివల్ల రహదారి ఐదు అడుగుల లోతుకు కోతకు గురైంది. రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తామ సూరిబాబు, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, పోలీసులు వాగు కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ రహదారి ఆధారంగా లబ్బర్తి, గడుఓకుర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు పంచాయతీలో గల 15 గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు వెంటనే స్పందించి కోతకు గురైన ప్రాంతాన్ని పూర్తి చేయాలని తాము సూరిబాబు కోరుతున్నారు.

## కృష్ణాదేవిపేట రేంజ్ కార్యాలయంలో.. అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం

గొలుగొండ సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



అంతర్జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం కార్యక్రమాన్ని కృష్ణాదేవి పేట రేంజ్ కార్యాలయంలో రేంజర్ వి వెంకట్రావు ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది అటవీ శాఖ సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించారని వారికి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అడవులు పరిరక్షణకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పాటుపడ్డారని అంతటి అమరుల త్యాగాల గురించి నేటితరం సిబ్బంది తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరులైన అటవీ శాఖ సిబ్బందికి ఇవే మా జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి వి సత్యనారాయణ, గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్, తో పాటు రేంజ్ పరిధిలో ఉన్న అటవీ శాఖ ఎఫ్ బి ఓ లు, ఏబీవోలు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవళ్ళుకు ప్రాథమిక పాఠశాల మంజూరు చేయాలి..!



### సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం

కొయ్యూరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

సుమారు 80 మందికి పైగా విద్యార్థులు గల మండలంలోని రేవళ్ళు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన తర్వాత వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన కార్యక్రమాలను సభ్యులకు వివరించగా, కొంతమంది సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, సమస్యలు పరిష్కరించని సర్వసభ్య సమావేశాలు ఎందుకు అంటూ? ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరింపబడలేదని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి మధ్య సమన్వయం అవసరం :**

కాగా మండలంలోని డౌనూరు లో సచివాలయ సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడం, స్థానిక సర్పంచ్ ను కలుపుకోకపోవడం పై ఎంపీపీ రమేష్ అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని 23 గ్రామ సచివాలయాలు సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని ఎంపీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీడీవో మేరీరోజ్, ఈవోపిఆర్డి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ జెయి విశ్వతేజ, ఏపీవోలు శ్రీనివాస్,రాజు, సిడిపిఓ విజయకుమారి, ఏవో ఉమాదేవి, వైద్యాధికారిణి మనోజ్ఞ, విద్యుత్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ బివిజన అప్పారావు, సర్పంచులు పొట్టిక శ్రీను, రీమేల శ్రీను, పొట్టిక భవాని, జనుమూరి వెంకటలక్ష్మి, పీట సింహాచలం, జంపా రాజకుమారి, నేమాని నూకాలమ్మ, రావుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సొలగం పుట్ కల్వర్ట్ వెంటనే నిర్మించాలి,

### 45 లక్షలు రూపాయలు ఎక్కడ ఖర్చు చేసారో నిగ్గు తెల్చాలి, ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్......

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో బరడ గ్రామపంచాయతీ సొలగం పుట్టు కల్వర్టును బుధవారంఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సందర్శించారు. గ్రామస్థులతో కలసి కొట్టుకోపోయిన కల్వర్ట్ లో నీరసన తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఎం శ్రీను,ఎస్.గాసి రామ్ దొర మాట్లాడుతూ బరడ పిఆర్ రోడ్డు నుండి సొలగం పుట్ వరకు గిరిజన సంక్షేమ ఇంజినిరింగ్ శాఖ ద్వారా సుమారుగా 45 లక్షలు రూపాయలు ఖర్చు చేసి గ్రావెల్ రోడ్డు మరియు కల్వర్ట్ నిర్మాణం చేపట్టారని,సంవత్సరం తీరాగకముందే ఒక వర్షనికి కొట్టుకోపోయిందని,దానితో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అయిన ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు స్పందించలేదని,మరమ్మతులు చేయలేదని,నా సిరకంగా రోడ్డు,కల్వర్ట్ వేసిన గుత్తాదారుడు పై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వర్షనికి కొట్టుకోపోయిన రోడ్డు మరియు కల్వర్ట్ స్థానంలో బిటి రోడ్డు,కల్వర్ట్ నిర్మాణం చేయాలనీ,లేనిచో ప్రజలతో కలిసి ఉద్యమం చేయకతప్ప దని హెచ్చరించారు., ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి.భీమరాజు,పి.రామదాసు,గ్రామస్థులు ఎస్.గురు రామూర్తి,దశరద్,సోన్ను,,సమ్మో,మహాదేవ్ అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు,



## వైభవంగా గణేష్ శోభాయాత్ర

విశాఖపట్నం,సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

హరిద్ర గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతికి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు.. జీవీఎంసీ,7వ వార్డు ట్రైలర్స్ కాలనీలో హరిద్ర గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన గణనాథునికి గత ఐదు రోజులుగా విశేష పూజలు నిర్వహించారు.బుధవారం సాయంత్రం వైభవంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు.ముందుగా నిమజ్జన కార్యక్రమంతో సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటం నిర్వహించారు. లడ్డూ పాట నిర్వహించి లడ్డు దక్కించుకున్న బంగారు అశోక్ కుమార్,ఝాన్సీ దంపతులను ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందకేశారు..అనంతరం రుషికొండ బీచ్ లో గణనాధుడిని నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో హరిద్ర గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు బంగారు అశోక్ కుమార్,బంగారు ఝాన్సీ, తెంటు మాధవి,బంగారు ప్రకాశ్, బలగ ఈశ్వరావు, నీలాపు సూర్యనారాయణ బెల్లాల ఈశ్వరరావు(చంటి) తదితరులు పాల్గొన్నారు..

## రేపు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పర్యటన

### ఎంపీపీ బడుగు రమేష్, వైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు

కొయ్యూరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త



ఈనెల 13న మండలంలో పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పర్యటించనున్నట్టు ఎంపీపీ బడుగు రమేష్, వైసిపి మండల అధ్యక్షుడు జల్లి బాబులు బుధవారం తెలిపారు. ఎమ్మెల్యేకు మండలంలో ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళనున్నట్టు వారు వివరించారు. కార్యక్రమములో వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు బిడిజన అప్పారావు, పొట్టిక పోతురాజు, పొట్టిక శ్రీను, రీమేల శ్రీను, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, గోకిరి చిన్నారావు, రేగటి ముసలి నాయుడు, కంటారం రమణ, రత్నం, చిన్న తల్లి, పొట్టిక భవాని, రావుల వెంకటలక్ష్మి, జంప రాజకుమారి, జంపా పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో
## చురుగ్గా విద్యుత్ పునరుద్ధరణ పనులు....

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో ఇటీవల వరద ఉధృతికి విద్యుత్ ఉత్పత్తి చేసే జనరేటర్ టర్బైన్లలోకి భారీగా వరదనీరు చేరడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి విదితమే . దీంతో స్పందించిన ప్రాజెక్టు వర్గాలు ప్రాజెక్టులో చేరిన నీటిని తొలగించి జనరేటర్లు టర్బైన్లను శుభ్రం చేసి విద్యుత్తు ఉత్పత్తి పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ప్రాజెక్టు ఎస్ ఈ ఏవి సుబ్రహ్మణ్యేశ్వర రావు ఆధ్వర్యంలో చురుగ్గా పనులు జరుగుతున్నాయి. బుధవారం ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా లవతాపుట్టుకు చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి ప్రాజెక్టు పనుల్లో పాల్గొన్నారు. నీరు చేరిన జనరేటర్లు విద్యుత్తు ప్యానెల్ బోర్డులు టర్బైన్లను శుభ్రం చేశారు విద్యుత్ వైర్లను వేరుచేసి షార్ట్ సర్క్యూట్ జరగకుండా ప్రాజెక్టులో జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేస్తున్నారు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి వేగంగా విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపడుతున్నామని ఎస్ ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు.

## జలజీవన్ పనులు ప్రారంభం



నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఠాగూర్ కాలనీ లో రెండో విడత జలజీవన్ వాటర్ పైప్లైన్ పనులను సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య లు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, వార్డ్ నెంబర్ సభ్యులు మైలపల్లి మహేష్ బాబు, దైలపల్లి శ్రీను, పిక్కి పైడితల్లి, బొందలపు అప్పలరాజు, కొడ కాశీరావు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా వినాయకుని అన్న సమారాధన , నిమజ్జనం.



విశాఖపట్నం,సెప్టెంబర్, 11, ప్రభాతవార్త జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి బుధవారం ప్రారంభించి అన్న సమారాధన చేశారు.ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసి అన్న సమారాధన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకదాయకమని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జీవీఎంసీ ఉద్యోగులను అదనపు కమిషనర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు.సి.డి) ఎం.వి.డి ఫణిరామ్ మాట్లాడారు. గరిడి, కోలాటం మధ్య గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆదినారాయణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, జీవీఎంసీ ఉద్యోగులు జగన్నాథం, సురేష్, భాస్కర్, అప్పలరాజు, రాజేష్, గణేష్, ప్రశాంత్, వినయ్, మధు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తారంగా వర్షాలు పొంగుతున్న వాగులు వంకలు, గెడ్డలు.....



**ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాలు మారుమూల గ్రామాల్లో ఉన్న వాగులు వంకలు, గెడ్డలు పొంగి ప్రవహిస్తుండడంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న కల్వర్టులు రోడ్లు వంతెనలు బ్రిడ్జిలు వరద ఉధృతికి కొట్టుకుపోవడంతో మారుమూల గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వరద నీటి ప్రవాహం కారణంగా లక్ష్మీపురం పంచాయతీలోని ముంతగుమ్మి కల్వర్టు కుంగిపోగా అదే మార్గంలో ఉన్న గర్రం కల్వర్టు కొట్టుకుపోవడంతో లక్ష్మీపురం నుండి బుంగాపుట్టు పంచాయతీకి 26 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మార్గంలో సుత్తి గూడ, ముంతగుమ్మి, బిర్రిగూడ వంతెన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేస్తే రెండు పంచాయతీల ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. 15 రోజుల్లో వంతెన నిర్మాణ పనులు పూర్తిచేసి రాకపోకలు సాగే విధంగా చర్యలు తీసుకుంటామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు. కించాయి పుట్టు పంచాయతీలోని గడ్డిబంద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురికావడంతో . కనీసం ద్విచక్ర వాహనాలు సైతం నడిచే వీలు లేకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జోలా పుట్టు, డుడుమ జలాశయాల గేట్లు ఎత్తి భారీ స్థాయిలో నీటిని విడుదల చేయడంతో వనుగుమ్మ, దోడిపుట్టు, రంగబయలు పంచాయతీల్లో పంట పొలాలు నీట మునిగి కొట్టుకుపోయాయని అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జనసేన పార్టీ నాయకుడు ఇదిపల్లి నానాజీ జన్మదిన వేడుకలు

**భీమునిపట్నం సెప్టెంబర్, 11 ప్రభాతవార్త**



భీమిలి జనసేన పార్టీ నాయకుడు టీ నగర పాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు ఇది పిల్లి నానాజీ పుట్టినరోజు సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో చిరు సన్మానం , కేక్ కటింగ్ చేయటం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రాజగిరి సురేష్ కుమార్ , మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరి రెడ్డి, గిడిజాల పాపారావు , మండల సెక్రెటరీలు పొట్నూరు కొండబాబు ,బొడ్డు రాజు, టి.నగర్ పాలెం ఉపాధ్యక్షుడు శివప్రసాద్ , జనరల్ సెక్రెటరీ కర్రీ వెంకటేష్ , సెక్రటరీలు బంక వెంకట్, మొల్లి అప్పలరాజు జనసేన సీనియర్ నాయకులు రాజగిరి ఉదయ్ కుమార్, తమ్మిన సాయి మాకిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ధ్వంసమైన బీటీరోడ్డుకు తక్షణమే మరమతులు చేపట్టాలి

**అరకులోయ, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని కరకవలస రైల్వే రెండో లైన్ బ్రిడ్జి నిర్మాణంతో ధ్వంసమైన బీటీ రోడ్డు కు తక్షణమే ఆర్ ఎస్ ఆర్, తుంబాత్ కంపెనీల గుత్తేదారు మరమ్మతులు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. బుధవారం బలుదేవ్ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బుజ్జిబాబు తో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ కరకవలస రైల్వే స్టేషన్ పరిధిలోని ఆర్ఎస్ఆర్, తుంబత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ చేపట్టిన రైల్వే రెండో లైన్ కరకవలస బ్రిడ్జి నిర్మాణం వలన గన్నెల జంక్షన్ నుండి కరకవలస రైల్వే స్టేషన్ వరకు బీటి రోడ్ పూర్తిగా ధ్వంసం అయిందని చెప్పారు. కరకవలస బ్రిడ్జి నిర్మాణం కోసం అతిభారీ వాహనాలు, భారీ పని పరికరాలు, కంటైనర్లు, రోడ్డు మార్గంలో తీసుకురావడం వలన గన్నెల జంక్షన్ నుండి కరకవలస రైల్వే స్టేషన్ వరకు బిటి రోడ్డు ధ్వంసమై కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయన్నారు. అలాగే కరకవలస బ్రిడ్జి నిర్మాణం వద్ద ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుపై గెడ్డ నీరు ప్రవహించడంతో మట్టి పేరుకుపోయిందని తెలిపారు . దీనివల్ల బొండం పంచాయతీ రేగ, రంగినిగుడ, కరకవలస, జయంతివలస, కొలియగూడ, కొత్తవలస, అనంతగిరి మండలం కోనాపురం పంచాయతీ 10 గ్రామాల వేలాది మంది ఆదివాసులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. . తక్షణమే ప్రభుత్వం, సంబంధిత రైల్వే అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డును ఆర్ ఎస్ ఆర్ తుంబాత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీ గుత్తేదారుల చేత మరమ్మత్తులు చేయించాలని కరకవలస బ్రిడ్జి వద్ద కొండపై నుంచి రోడ్డు మీద మట్టి పేరుకు పోకుండా, రక్షణ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో సంబంధిత గ్రామాల ఆదివాసులతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం సీనియర్ నాయకులు డొ%శీ%బు, సిబో, రాజు,టీడీపీ నాయకులు కిలో దయానిధి,పి రాజు చుట్టు ప్రక్కల గ్రామస్థులు పి సోహన్,కృష్ణా,అప్పారావు, బుజ్జీ,రవి, సుంక్ర,పండు తదితరులు పాల్గొన్నారు.

## జోలాపుట్టులో కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలించిన సివేరి దొన్నుదొర

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోయిన జోలాపుట్ బ్రిడ్జిని బుధవారం తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్ను దొర పరిశీలించారు. జోలాపూర్ డ్యామ్ దిగువున ఉన్న బ్రిడ్జి భారీ వర్షానికి కొట్టుకుపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 9 పంచాయితీలకు ఈ బ్రిడ్జి ప్రధాన మార్గం కావడం, అలాగే ఒరిస్సా రాష్ట్ర సరిహద్దు సుమారు 100 గ్రామాలు ప్రజలు ఈ బ్రిడ్జి గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్రిడ్జి పరిస్థితిపై ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్ను దొర దృష్టికి తీసుకువచ్చారు . దీంతో స్పందించిన దొన్ను దొర వెను వెంటనే కొట్టుకుపోయిన బ్రిడ్జి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బ్రిడ్జి పునరుద్ధరణ పనులు త్వరలో ప్రారంభమయ్యేలా చూస్తామని, ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామస్వామి, సీనియర్ నాయకులు గద్దంగి రాంబాబు, సర్పంచ్ లక్ష్మణ రావు, కిలగాడ సర్పంచ్ శివ శంకర్ నాయకులు ప్రకాష్, శంకర్ రావు, చిన్ని, రామారావు, కామరాజు, లైకోన్, రఘుపతి పడాల్, కమార్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలకు సామూహిక శీమంతాలు..!

**కొయ్యూరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల కొయ్యూరు సెక్టార్లో బుధవారం గర్భిణీలకు సామూహిక శీమంతాలు నిర్వహించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం సిడిపిఓ విజయ కుమారి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పోషణ స్టాల్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కొండమ్మ, కార్యకర్తలు చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమర వీరులకు ఘన నివాళులు

**పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



జాతీయ అటవీ అమర వీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు డివిజన్ అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్ఓ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అమర వీరుల సంస్మరణ దినం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన అటవీ శాఖ అధికారులు,ఉద్యోగుల చిత్రపటాలను ఏర్పాటు చేసి డీ ఎఫ్ ఓ,ఇతర ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సబ్ డివిజనల్ అటవీ అధికారి, రేంజ్ ఆఫీసర్, పాడేరు రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు,డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ విజయ కుమార్,అటవీ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ పరిహారం కల్పించి వరద విముక్తులను చేయండి

**వి.ఆర్.పురం, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్ట్ ముంపు మొదటి కాంటూరు పరిధిలోని శ్రీరామగిరి గ్రామ పంచాయతీలోని శ్రీరామగిరి,చొక్కనపల్లి,కొత్తూరు,కల్లూరు గ్రామాల ప్రజలకు ఇవ్వాల్సిన ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ,భూమికి భూమి,భూ నష్టపరిహారం,18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ చెల్లించి, పునరావాస కాలనీలకు తరలించి, తమను వరద విముక్తులను చేయాలని పై గ్రామాల వారు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. బుధవారం ఈ మేరకు శ్రీరామగిరి గ్రామస్తులు నిండు గోదావరి వరద నీటిలో దిగి, తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రతి ఏటా వరదలతో తాము పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వారు గుర్తించాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్,నాగరపు ఆశోక్, గుండిపూడి లక్ష్మణ రావు,కమ్మర్చెట్టు సత్యనారాయణ, నాల్లారపు లక్ష్మణ రావు, తుమ్మలపల్లి రామ, నెక్తిబోయిన రాజు, నాళ్ళరపు సత్తిబాబు, గణేష్, దారోగి బాబూరావు, సాయిబాబు, వాదం రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరుస చోరీలకు పాల్పడ్డ ఇద్దరు దొంగలు అరెస్టు


**అనకాపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



అనకాపల్లి, విజయనగరం జిల్లాలో చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను పరవాడ పోలీసులు అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ అన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ మాట్లాడుతూ పరవాడ, సిసిఎస్ పోలీసులు, విశాఖపట్నంకు చెందిన వర్షాల పాపారావు, చినమూల పాపారావు అనే ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి విజయనగరం రూరల్, పరవాడ, అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు సంబంధించి 12 లక్షల రూపాయలు విలువచేసే 17తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన పరవాడ, సిసిఎస్ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ, పరవాడ డిఎస్పి, సిఐ, ఎస్సై, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు ఘనసన్మానం

**రాజవొమ్మంగి సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ప్రశంసాపత్రాన్ని అందుకొన్న సింగంపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సుబ్రమణ్యేశ్వరిని బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఈసందర్భంగా టీచర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ మా పాఠశాలకు జిల్లా ఉత్తమ అవార్డు లభించడం గర్వంగా ఉందని అన్నారు. సన్మాన గ్రహీత సుబ్రమణేశ్వరి మాట్లాడుతూ తనను మాపోసాని ప్రతిభ పురస్కారంలను అందుకోవడం జరిగిందని అన్నారు. గంగాధర, చింతాలు, సింగంపల్లి అని ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో శాంతిపాప, లక్ష్మీ బాయి, ప్రవంతి, సత్యవతి, గౌతమీ దేవి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, ప్రాణేష్ మణి, రాణి విక్టోరియా, భవాని, కె.వరలక్ష్మి, యం. సూర్యభాస్కర రావు, నూకరాజు, పి.కుమారి, కె.లక్ష్మి, ఎ. లక్ష్మి, ఎ. లోవరాజు , విద్యార్థినులు పాల్గొన్నారు.

# కొట్టుకుపోయిన ఎఓబిని కలిపే ఇనుప వంతెన

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జోలా పుట్టు గ్రామం వద్ద ఆంధ్ర-ఒడిశా రాష్ట్రాలను కలిపే ఇనుప వంతెన పైనుండి భారీగా వరద నీరు ప్రవహించడంతో వంతెన కు ఆనుకొని ఉన్న రోడ్డు కోతకు గురైంది. జోలాపుట్టు జలాశయం నుండి గడచిన మూడు రోజులుగా 30 నుంచి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని జలాశయ సిబ్బంది ఒకేసారి విడుదల చేయడంతో వరద ప్రవాహం ఎక్కువై వరద నీరు సంయుక్త రాష్ట్రాల వంతెన పైనుండి ఉధృతంగా ప్రవహించడంతో బ్రిడ్జి పరిసర ప్రాంతాలు కోతకు గురికావడంతో వంతెన ముందు భాగం పూర్తిగా కొట్టుకుపోవడంతో రాకపోకలు సాగించేందుకు వీలు లేకపోవడంతో ఇటు ఆంధ్ర అటు ఒడిశా ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలు లేకపోవడంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన పైనుండి రాకపోకలు సాగించేందుకు వీలు లేకపోవడంతో ఇప్పుడు ఆంధ్ర ఆటో ఒడిశా ప్రజలు రాకపోకలు సాగించాలంటే ప్రస్తుతం మూడు కిలోమీటర్ల దూరంలో గల జలాశయం మీద నుండి రాకపోకలు సాగించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాల అధికారులు స్పందించి ఇరు రాష్ట్రాలను కలిపే వంతెనను తక్షణమే నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాలని అక్కడి ఆర్ఎఫ్, ఎల్ ఎఫ్ ప్రజలు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలను అధికారులను కోరుతున్నారు

## భారీ అన్న సమారాధన: ఘనంగా వినాయకుని నిమజ్జనం:

**పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద నేడు ఐదవ రోజు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. 15వ శతాబ్దం నాటి శ్రీ మహాగణపతి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వినాయకుని ప్రతిమ తో భారీ ఊరేగింపు పాడేరు పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ప్రధాన అర్చకులు రామం పంతులు,ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,బాబురావు, రాజబాబు, ఈశ్వరరావు,సిద్దనాతి కొండలరావు కోటగుల్లి రామారావు, రత్నం,ప్రభాకర్ పోతురాజు, ఇమ్మిడి శెట్టి అనిల్, వెయ్యాకుల సత్యనారాయణ ఎస్టి రవి, యాదగిరి శ్రీనివాసరావు , కొత్తగుల్లి రమేష్ నాయుడు గిరి,కౌమోజీ వెంకటరమణ, సత్య వరపు రామచంద్రరావు, మోహన్ సూరిబాబు,నగేష,కారం దేవుడు, పొట్నూరి రవిశంకర్ నాగు ,దిలీప్. సేవ బృంద సభ్యులు పాల్గొన్నారు

## వేగవంతంగా జీకేవీధి సీలేరు రోడ్డు క్లియరెన్స్ పనులు

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**





సీలేరు -జీకే వీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు సర్వయంగా జరుగుతున్నాయని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధితులందరినీ అన్ని విధాల ఆదుకుంటామని స్పష్టం చేశారు. బాధితుల పరిస్థితులపై ముఖ్యమంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. బుధవారం ఉదయం 10 గంటలకు సంపంగి గొంది గ్రామానికి ఆయన చేరుకున్నారు. సంపంగి నుండి సప్పర్ల వరకు ప్రధాన రహదారులు మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. సప్పర్ల గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో బాధితులకు ఏర్పాటుచేసిన సహాయ పునర్వశి కేంద్రాన్ని సందర్శించారు. బాధితులకు మధ్యాహ్న భోజనం స్వయంగా వడ్డించి బాధ్యతలతో పాటు కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. చట్ర పల్లి గ్రామానికి చెందిన 33 కుటుంబాలకు, 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, కేజీ మంచి నూనె, సబ్బులు, దుప్పట్లు, చీరలు, వంట సామాగ్రి, ఇతర నిత్యావసర సరుకులు బాధితులకు పంపిణీ చేశారు. బాధితులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. అక్కడనుండి ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సప్పర్ల నుండి పది కిలోమీటర్ల మేరకు కాలినడకన బురద రోడ్లలో ప్రయాణించి చట్ర పల్లి గ్రామానికి అతి కష్టం మీద గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో కొండ చరియలు విరిగిపడిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నాలుగు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. బాధితులలో ఒకరికి కాలు విరిగిపోయిందని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తామన్నారు. అవసరమైతే విశాఖపట్నం కెజిహెచ్ తరలించి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపడతామన్నారు. చప్పట్లు పిహెచ్సి నుండి మరో ఇద్దరిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించామని అన్నారు. సప్పర్ల నుండి సీలేరు వెళ్లే రహదారులు 12 చోట్ల కొండ చర్యలు జారిపడ్డాయని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు హైవే అధికారుల సహాయంతో మట్టి తొలగింపు పనులు చేస్తున్నారని చెప్పారు. రానున్న 24 గంటల్లో జీపులు ప్రయాణించే విధంగా అధికారులు పనులు చేస్తున్నారని అన్నారు. అధికారులు రోడ్డుని వేగంగా క్లియర్ చేయడంతో తిరుగు ప్రయాణంలో జీపులో ప్రయాణించారు. మరొక జెసిబి ని చట్ర పల్లి గ్రామానికి పంపించి మట్టి తొలగింపు పనులు చేస్తున్నారు. అంతకుముందు సప్పర్ల లో అధికారులతో సమావేశం అయ్యారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు విద్యుత్ సమస్యలు రహదారి సమస్యలపై సమగ్రమైన సర్వే చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ ఎం.రాజు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాలసుందర్ బాబు ఎంపీడీవోలు తాసిల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే శిరీషాదేవికి కృతజ్ఞతలు తెలిపిన సీఆర్టీలు

**రంపచోడవరం సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చొరవతో ఇక్కడ ఐటీడీఏ పరిధిలోని 321 మంది సీఆర్టీ లకు మరొక సంవత్సరం పాటు ఉద్యోగ నియామకం చేస్తూ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. గత సంవత్సరం సీఆర్టీలుగా పనిచేసిన అందరిని తిరిగి ఉద్యోగాలలో తీసుకోవాలని ఎమ్మెల్యే శిరీష దేవి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ తో మాట్లాడి ఉత్తర్వులు వెలువడేందుకు కృషి చేశారని సీఆర్పీటీ లు హర్షం వ్యక్తం చేశారు. రంపచోడవరం.శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవికి కృతజ్ఞతలు తెలిపారు. గత 10 రోజుల క్రితం రంపచోడవరం ఐటీడీఏలో ప్రాజెక్టు అధికారి సమావేశంలో సిఆర్టి లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ రకాల కారణాలు చూపిస్తూ ఉద్యోగాలు చేస్తున్న సగం మందినీ తొలగిస్తూ రెవెన్యూవల్ ఉత్తర్వులు ఇచ్చేందుకు పిఓ నిరాకరించారు. ఎన్నో ఏళ్లుగా సిఆర్టి ఉద్యోగాలు ను నమ్ముకుని గిరిజన విద్యార్థులకు పాఠాలు చెపుతున్నామని ఇప్పుడు తమను ఉద్యోగాల నుండి తొలగిస్తే ఉపాధి కోల్పోతామని సీఆర్టీలు అందరూ స్థానిక శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవిని కలిసి మొరపెట్టుకున్నారు. తమ అందరిని ఈ ఏడాది కూడా ఉద్యోగాల్లోకి తీసుకునేలా ఉత్తర్వులు ఇచ్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేనీ కోరారు. ఐటీడీఏ అధికారుల మొండివైఖరికి నిరసనగా సిఆర్టిలు రంపచోడవరం ఐటీడీఏ ముందు ధర్నా సైతం చేశారు. ఉపాధ్యాయుల సమస్య తమ దృష్టికి రాగానే ఎమ్మెల్యే శిరీష దేవి అమరావతి వెళ్లి గిరిజన సంక్షేమ రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడారు. సిఆర్టి ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో గత సంవత్సరం పనిచేసిన 321 మంది సి ఆర్ టి లను తిరిగి వీధుల్లోకి తీసుకున్నారు.. ఈనెల 17వ తేదీలోగా తమకు కేటాయించిన ఉద్యోగాలలో చేరాలని రంపచోడవరం ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజు ఉత్తర్వులు ఇచ్చారు. తక్షణమే స్పందించి ఉద్యోగ భద్రతను కల్పించిన ఎమ్మెల్యే శిరీష దేవికి , నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ కు సీఆర్టీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న తుఫాను ప్రభావిత ప్రాంతాలను , జోలపుట్టు రిజర్వాయర్ ఆనుకుని ఉన్న పరిసర ప్రాంతాల గ్రామాలలో అరకు నియోజకవర్గ శాసనసభ్యులు రేగం మత్స్య లింగం ,ఉమ్మడి విశాఖ జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లిజల్లిపల్లి సుభద్ర పర్యటించనున్నారని కావున ఈ పర్యటనలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొవాలని ముంచంగిపుట్టు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు కోరారు.

## చట్రాయిపల్లి ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీ నిర్మించాలి: సిఎం చంద్రబాబుకు లేఖ:

**పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**




జీకే వీధి మండలం చట్రాయిపల్లి ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీని ప్రభుత్వం నిర్మించి మృతి చెందిన వారికి నష్టపరిహారం ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన సీలేరు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు సిపిఎం పార్టీ లేఖ రాసి పంపించినట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.చట్రాయిపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడి ఆరు ఇళ్ళు పూర్తిగా నాలుగు ఇళ్లు పాక్షికంగా 21 ఇల్లల్లో ఊట నీరు తెలీ నివాసాలు నిరుపయోగంగా ఉన్నాయని కావునా చట్రాయిపల్లి ప్రత్యేక మోడల్ హౌసింగ్ కాలనీని ప్రభుత్వం నిర్మించి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.అలాగే ఏజెన్సీ 11 మండలాల్లో 6 వేల ఎకరాల్లో తుఫాన్ కారణంగా పంట నష్టం వాటిల్లిందని రైతులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలని అప్పలనరస డిమాండ్ చేశారు.బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు.

## కసింకోట ఎంఈఓ గా వెంకట సురేష్ బాధ్యతలు స్వీకరణ



**కసింకోట సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

కసింకోట మండలం విద్యాశాఖ అధికారిగా పి వెంకట సురేష్ బాధ్యతలు చేపట్టారు. ఈయన వాడ చీపురుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి కసింకోట ఎంఈఓ 1 గా బాధ్యతలు చేపట్టారు. వెంకట సురేష్ ను మూర్తి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నేమాల రమణ, కే సూర్యనారాయణ, రమేష్, కిరణ్, సురేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన కే చిట్టిబాబు పదవీ విరమణ పొందడంతో వెంకట సురేష్ ను కసింకోట ఎంఈఓ గానియమించారు.



## ఫ్లాష్.. ఫ్లాష్.... కాలువలో పడి గిరిజన బాలిక మృతి?

**కొయ్యూరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ గిరిజన బాలిక మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బుదరాళ్ల పంచాయతీ, గోధుమ లంక గ్రామానికి చెందిన పాంగి సన్యాసిరావు, కాసులమ్మ దంపతులకు గల ఆరుగురు పిల్లల సంతానంలో మొదటి సంతానమైన పాంగి హిందూజ (11) ఈ మంగళవారం ఉదయం తల్లిదండ్రులు లేని సమయంలో గ్రామానికి దారిలోని కాలువ వద్దకు వెళ్లి అటుపై తిరిగి రాలేదు. దీనితో కుటుంబీకులు బుధవారం బాలిక ఇందూజ కాలువలో శవమై కనిపించింది. ఈ సంఘటన ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 13న విద్యుత్ అంతరాయం

**పాడేరు, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

ఈ నెల 13 వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ మరమ్మతులు నిమిత్తం పలు మండలాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ పాడేరుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవియన్ఎం అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతగిరి మండలంలో కాశీపట్నం సబ్ స్టేషన్ లోని 11 కెవి కాశీపట్నం ఫీడర్ పరిధి గ్రామాలూ అయినా కాశీపట్నం, సీతంపేట, ఎన్ ఆర్ పురం, చిలకలగెడ్డ, దాసరితోట, జీలుగులపాడు పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉండును. వినియోగదారులు గమనించి సహకరించాలని పాడేరు ఈ ఈ అప్పారావు కోరారు.

## రేపు దుర్గపురం ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార, సెప్టెంబర్, 11,ప్రభాతవార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2 పరిధిలో దుర్గ పురం ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా,నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ పరిధిలో దుర్గాపురం ప్రాంతాల్లో శుక్రవారం నాడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# పరిహారం కోసం రైతులు ఆందోళన.. అడ్డుకున్న పనులు...

## త్యాగం చేస్తున్నాం.. న్యాయం చేయండి: రైతుల డిమాండ్..

**నక్కపల్లి, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**



ఏపీఐఏసి భూసేకరణలో భాగంగా మండలంలోని చందనాడ ప్రాంతంలో ఉన్న రైతులు అక్కడ ఏపీఐఐసీ చేపట్టిన పనులను అడ్డుకొని భూములు ఇచ్చేందుకు త్యాగం చేస్తున్నాం మాకు న్యాయం చేయండి అంటూ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తూ పనులను అడ్డుకున్నారు మంగళవారం భూసేకరణ చేసిన భూముల ప్రాంతాల్లో ఏపీఎఐసి అధికారులు పనులు చేపట్టేందుకు సిద్ధమవుగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సర్పంచ్ తల్లా భార్గవ్ ,ఎంపీటీసీ గంట తిరుపతిరావు, మాజీ సర్పంచ్ తల్లా అప్పలస్వామి లతోపాటు పలువురు రైతులు మహిళలు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు. నిర్వాసితులకు న్యాయం చేసేంతవరకు పనులు చేపట్టడానికి వీలులేదని డిమాండ్ చేశారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తాసిల్దార్ అంబేద్కర్ ఏపీఐఐసీ అధికారులు సిఐలు కే. కుమార్ స్వామి, జి. అప్పన్న లు రైతులు రైతు ఉద్యమ నాయకులతో మాట్లాడారు. నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సేకరిస్తున్న భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని, ఇల్లు లు కోల్పోతున్న వారు కి ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకునే నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు కి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని, నిర్వాసితులకు పదిహేను లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని వీసం రామకృష్ణ, అప్పలరాజులు డిమాండ్ చేశారు. నిర్వాసితులు కోరిన దగ్గర పునరావాసం కల్పించాలని, సాగు భూములకు,చందనాడ దళితుల గుల్ల బట్టీలు,డి- ఫారం భూములకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఎటువంటి పనులు చేపట్టి వద్దని నిర్వాసితులు కోరారు. అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడదాం పనులు చేపట్టడానికి సహకరించమని చెప్పినప్పటికీ ఆందోళనకారులు వెనుకకు తగ్గకుండా పనులు జరుగుతున్న ప్రదేశంలో కొంతసేపు బయటయించి మా సమస్యలను జిల్లా మంత్రి అనితమ్మ తో పాటు జిల్లా కలెక్టర్ సమక్షంలో తెలియజేస్తామని మంగళవారం వరకు సమయం ఇవ్వాలని కోరారు. పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తాసిల్దార్ అంబేద్కర్ తీసుకెళ్లగా సమయవడంతో ఆందోళన విరమించి వారి వద్ద నుంచి తాసిల్దార్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎవరైతే నిర్వాసితులు ఉన్నారో వారికి న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నక్కపల్లి తహశీల్దార్ కు , డిమాండ్ లు పై స్పష్టత వచ్చే వరకు పనులు చేపట్టవద్దని నిర్వాసితులు డిమాండ్ చేశారు.వాదోపవాదాలు, ఉన్నతదికారులతో తహశీల్దార్ ఫోన్ లో చర్చించి నిర్వాసితులు డిమాండ్ మేరకు పనులు నిలుపుదల చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గెడ్డమూరి గోవింద్,తళ్ళ వెంకట రమణమూర్తి,సూరకాసుల గోవింద్, పెదపూడి సువర్ణ రాజు,వాసుపల్లి రాజు,బంగారి,వెన్నేటిరమణ,మడుగుల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.




## తాళ్లపాలెంలో పోషణ మాసోత్సవాలు

**కసింకోట సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

కశింకోట మండలం, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అచ్చెర్ల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నందు పోషణ అభియాన్ లో భాగంగా "పోషణ మాసోత్సవాలు"(సెప్టెంబర్ 1 నుండి 30 వ తేదీ వరకు) సందర్భంగా "అవగాహనా సదస్సు " తల్లులు, పిల్లలు,కౌమారబాలికలు మొదలు గు వారికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. యు.రమేష్, ప్రధాన వైద్యాధికారి, తాళ్లపాలెం పి. హెచ్. సి వారు పోషకాహార ఆవశ్యకత, రక్తహీనత నివారణ మొదలైన అంశాలు గూర్చి విపులంగా వివరించిరి. తర్వాత శ్రీ ఎం.ఎస్.వి. ప్రసాస్, ఆరోగ్యబోధకుడు, విలువైన పోషకాలు గల, తేలికగా, చవకగా లభ్యమయ్యే ఆకుపచ్చని కాయగూరలు, పండ్లు గూర్చిఅవగాహన నిమిత్తం బోధించారు. తర్వాత, శ్రీమతి పి. సుచరిత, అంగన్వాడీ సూపెర్వైసర్, తాళ్లపాలెం సెక్టార్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు గర్భిణులు, బాలింతలు, పిల్లలుకి లభ్యమయ్యే సేవలు పోషకాహార సేవలు, కౌమార సేవలు,బాల్యవివాహల నష్టాలు మొ.గూర్చి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం శ్రీ కె.ఎస్ఆర్. కె. జి .నరసింహారావు, ఎం. పి. హెచ్. ఎస్/ ఆరోగ్య పర్యవేక్షకులు సంపూర్ణ పోషణ ఆవశ్యకత గూర్చి, వ్యాధులు రాకుంటా తీసుకో వాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో స్థానిక అంగన్వాడీ కార్యకర్త శ్రీమతిసిహెచ. కమలాదేవి , ఏ.ఎన్. ఎమ్. శ్రీమతి ఎస్. ధనలక్ష్మి, సి. హెచ్. ఓ/ఎం. ఎల్. హెచ్. పి శ్రీమతి ఎం. శ్యాం,ఆరోగ్య కార్యకర్త శ్రీ నాగేశ్వర రావు,గ్రామ నాయకులు మొదలగు వారు హాజరైనారు.

## ముఠా కార్మికలకు సమగ్ర చట్టం చేయాలి.



**నర్సీపట్నం సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నర్సీపట్నం ముఠా కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం ప్రెసిడెంట్ రుత్తల గోవింద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంకు హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ అసంఘటత కార్మికులైన ముఠా కార్మికులు సుమారు 300 మంది నర్సీపట్నంలో అనేక ఏళ్ళుగా హమాలీ పనులు చేస్తూ జీవిస్తున్నారన్నారు. వీరు చేస్తున్న పనులు వలన ప్రభుత్వాన్నికి కోట్ల రూపాయల అదాయం పన్నుల రూపంలో వస్తుందన్నారు. కానీ కార్మికులకు ప్రమాద బీమా, పెన్షన, ఇళ్ల మంజూరు, వీరి పిల్లల చదువకు ప్రత్యేక రుణ సదుపాయం వంటివి లేదన్నారు. కావున అంఘటిత కార్మికలకు సమగ్ర చట్టం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు డిమాండ్ చేశారు. ఎటువంటి ప్రమాదం జరిగిన కార్మికులు అందించే సహాయం తప్పా ప్రభుత్వ సహాయం లేదన్నారు. కార్మికలపై స్మార్ట్ మీటర్ల బిగించి విద్యుత్ భారం మోపుతుందన్నారు. నగదు బదిలీ తీసుకొచ్చి రేషన్ కార్డులు రద్దు చేయాలని చూస్తున్నారన్నారు. ఈ సమస్యలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం ప్రదాన కార్యదర్శి అడిగర్ల రాజు, కోశాధికారి ఎం.రమణ, కె. నానాజీ, అప్పారావు, రాము, సత్తిబాబు, సాంబ, నాగేశ్వరరావు, కొండ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి ప్రతిపాదించిన స్థలంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు



**ఆనందపురం, సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి ప్రతిపాదించిన స్థలంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో రెల్లి గ్రామంలో ఇప్పటికే సేకరించి ఉన్న స్థలాన్ని గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యామ్నాయంగా కేటాయించాలని నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ మేరకు తొందరలోనే ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్ర విభజనలో భాగంగా ఆంధ్ర రాష్ట్రం గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని కోల్పోయింది. గతంలో ఉన్న శిక్షణ కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి పరిమితమైంది. దీంతో 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల మేరకు రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కేంద్రం గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేస్తూ రూ.219. 16 కోట్లను కేటాయించి తక్షణమే 9.08 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు చందక పంచాయతీ జగన్నాథపురంలో ఉన్న 385 ప్రభుత్వ, డీఫారం భూములను ప్రభుత్వ సేకరించింది. కానీ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పురోగతికి సంబంధించిన నివేదికను కూడా కేంద్రానికి సమర్పించలేదు. కాగా మరలా 2022లో తాజాగా ప్రతిపాదనలు పంపగా అవి కూడా ఆమోదానికి నోచుకోలేదు. కానీ అప్పటికే సుమారుగా రూ.9 కోట్లను రైతులకు భూ నష్టపరహారంగా అందజేశారు. ఈలోగా మారిన పరిస్థితులు దృష్ట్యా గ్రేహౌండ్ శిక్షణ కేంద్రాన్ని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. ఇప్పటికే అక్కడకు సమీపంలో ఉన్న రెల్లి గ్రామంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం గుర్తించిన స్థలాన్ని కేటాయించడానికి నిర్ణయించారు. అందుకోసం తాజాగా రూ. 294.55కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి నివేదించారు. కాగా జగన్నాథపురంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు కానుండడంతో ఆనందపురం మండలం ప్రాంతమంతా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## నాగుల శ్రీనివాసరావు (వందేమాతరం) కు గురుపూజోత్సవ ప్రశంసాపత్రం

**విశాఖపట్నం,సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**






మాజీ సైనికుడు ప్రస్తుతం భారతీయ స్టేట్ బ్యాంకు గృహ రుణ కేంద్రం లో పనిచేస్తున్న అమరావతి సర్కిల్ కార్మిక సంఘ సహాయ ముఖ్య కార్యదర్శి కామ్రేడ్ నాగుల శ్రీనివాసరావు (వందేమాతరం శ్రీనివాస్)కు అరుదైన గౌరవం లభించింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవం సందర్భంగా, ఉత్కళ తెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో గురువే మార్గదర్శి అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన జూమ్ సమావేశంలో కామ్రేడ్ శ్రీనివాస్ పాల్గొని ఆచార్య దేవో భవ అనే శీర్షికతో తన సీస పద్యగానం వినిపించి ప్రశంసలు పొందారు. ఈ మేరకు ఒడిషా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడి కేంద్రంగా ఉత్కళ అధ్యక్షురాలు, కవయిత్రి డా.పాండ్రంగి శారద, పర్యవేక్షకులు నేరెళ్ళ మాల్యాద్రి, కవితా సమీక్షకులు సాదనాల వెంకట స్వామినాయుడు, గేదెల సింహాచలంలు తిరుమలరావు ప్రతిభను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని పంపారు. అజ్ఞానాంధ కారం తరిమివేసి..జ్ఞాన కాంతులు వెదజల్లి...భావిభారత పౌరులుగా పిల్లల్ని తీర్చి దిద్దే ఘనత ఉపాధ్యాయుడిదే నని కామ్రేడ్ శ్రీనివాసరావు తన సీస పద్యంలో చాటిచెప్పారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ర్యాలీ.



**నర్సీపట్నం సెప్టెంబర్, 11, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం నర్సీపట్నంలో దళిత సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా అబీద్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆర్డీవో జయరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఈ తీర్పుపై పునాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

## జీవీఎంసీలో 13న స్థాయి సంఘ సమావేశం నిర్వహణ .

**విశాఖపట్నం సెప్టెంబర్ ప్రభాతవార్త** మహా జీవిశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం సెప్టెంబర్ 13వ తేదీ ఉదయం 10 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించబడునని జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీన జరుగవలసిన స్థాయి సంఘ సమావేశం అనివార్య కారణాల వలన వాయిదా పడినందున ఈ సమావేశం మరలా తిరిగి సెప్టెంబర్ 13వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగునని కార్యదర్శి తెలియజేశారు

## నిమజ్జన ప్రాంతాలను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)** విశాఖలోని వినాయక నిమజ్జనం ప్రాంతాలను పోలీస్ కమిషనర్ శంఖబ్రత సందర్శించి పర్యవేక్షించారు.. ఐదవ రోజు నిమజ్జనాలు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించేందుకు జాలరిపేట సందర్శించారు., నిమజ్జన ప్రాంతాలకు వెళ్ళే రహదారులు ట్రాఫిక్ లేకుండా ఉండేలా, మద్యం మత్తులో ఎవరూ ఆయా ప్రాంతాలలో తిరుగకుండా ఉండేలా, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండి , డబ్బులు డిమాండ్ చేయకుండా నిమజ్జనానికి సహకరించేలా తగు చర్యలు తీసుకున్నారు..,తదుపరి అప్పకొండ వద్ద గల నిమజ్జనం ప్రాంతానికి చేరుకొని పర్యవేక్షించారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ మొదలుకొని ఉనన మండలంలోని బొడ్డవర ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేపడుతున్నారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు చెక్‌పోస్టు వద్ద మరింత విస్తృతంగా వాహనాలు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎందుకంటే అల్లూరి జిల్లా అరుకు ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా వారపు సంతలు జరుగుతుంటాయి. దీంతో కొంతమంది గంజాయి స్మగ్లర్లు వారపు సంతలు సాకుతో ఏజెన్సీ ప్రాంతం నుంచి వ్యాన్, లారీలలో వివిధ రకాల అటవీ ఉత్పత్తులు ఘాటున గంజాఇని తరలిస్తున్నారు. ఈ మేరకు ఏజెన్సీ ప్రాంతం నుంచి వచ్చిన మోటారు సైకిల్ వాహనాలు మొదలుకొని ఆటోలు, కారు, వ్యాన్‌లు, లారీలు తేడా లేకుండా నిత్యం 24 గంటలు ప్రతీ వాహనాన్ని పోలీసులు జల్లెడ పడుతున్నారు. ప్రతీ రోజు చెక్‌పోస్టు వద్ద ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అయిదుగురు సిబ్బంది అలాగే రాత్రి ఎనిమిది గంటలు నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు మకో అయిదుగురు సిబ్బందితో షిఫ్ట్‌లు వారీగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టు వద్ద పోలీసులు గట్టిగానే పహారా నిర్వహిస్తున్నారు.

# డిఎం అండ్ హెచ్‌ఓ భాస్కరరావు ఆకస్మిక తనిఖీ



గజపతినగరం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మరుపలి ప్రాథమిక ఆరగ్యో కేంద్రం వైద్య సిబ్బంది మండలంలోని ఎం.వెంకటాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాస్కరరావు ఆకస్మికంగా చేశారు. ఈ శిబిరం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. సిబ్బంది పనితీరు పరిశీలించి తగు సూచనలు చేశారు. నీ పరివాహక ప్రాంతాలో ఉన్న గ్రామల సమాచారం తెలుసుకుని ఆ ప్రాంతంలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు అవశ్యకత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పాంజలి, డాక్టర సుష్మ, సిహెచ్‌ఓ కల్యాణి, శివాని, ఎఎన్‌ఎం బేగం, ఆరోగ్య కార్యకర్త శంకరరావు పాల్గొన్నారు.

# సిబిఎం సంస్థ అమ్మకాలు ఎలా జరుపుతారు?



బొబ్బిలి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : బొబ్బిలినడిబొడ్డుపై ఉన్న వందేళ్ళ చరిత్రకలిగిన కోట్టరూపాయిలువిలువైన భూమి ఒక పెద్దమషికి ఎలా కట్టబెడతారని అంబేద్కర్‌పోరట సమితి అద్యక్షడు సోరు సాంబయ్య బొబ్బిలి తాహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. 110 సవంత్సరాలు చరిత్ర కలిగిన సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల సుమారు 1ఎకరం 20సెంట్లు భూమి ఇప్పుడు కోట్లరూపాయిలు విలువ చేస్తుందని ఈపాఠశాల నిర్వహిస్తున్న సిబిఎం ట్రస్ట్ కాకినాడ కేంద్రంగా నిర్వహిస్తున్నారు. ఈట్రష్ట సమర్ధవంతంగా పాఠశాలను పూర్తిగా బొబ్బిలి పట్టణంలో నడపక నిర్వీర్యం చేసిన ఘణత సిబిఎందే అన్నారు. వైఎస్‌ఆర్‌పార్టీకి చెందిన తూములభాస్కరరావుకు భూభదలాయింపు జరిగింది. 2023లో 9 నెలక్రితం విజయనగరం జిల్లా చీపుపురుపల్లి సబ్‌రిజిస్టర్‌వారు కార్యాలయంలో అప్పటి పెద్దల అండతో ఆర్‌డిఓ, ఎంఆర్‌ఓ, బొబ్బిలి, చీపురుపల్లి సబ్‌రిజిస్ట్రార్ యొక్క అండతో గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చేయడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు. 20సెంట్లు స్థలం చదరపుగజాలోకి మార్చి1558.9 రిజిస్ట్రేషన్ చేయించారు. ఈసిబిఎం చర్చిలకి సంబం దించి కొన్నివేలమంది సభ్యులుగా ఉన్నా ఎవరికితెలియ కుండా సిబిఎమ్ సంస్థ రహస్యంగా వందకోట్లు విలువ చేసే భూములను కోమటిపల్లిలో పనికిరానిభూములకు బదలాయించు కొన్నామని పత్రికాముఖంగా వివరణ ఇవ్వడం ఎంతవరకు సబబుఅన్నారు. అధికారంలోఉండగా చెరువులు, ప్రభుత్వ భూములు అక్రమించు కొన్నాడని ఆరోపించారు. పేద పిల్లలు చదువుకొంటున్న పాఠశాలను కొనుగోలుచేయడంపై ఆయన విరుచుకుపడ్డారు. సిబిఎం సంస్థఅమ్మటం నేరమే తూముల బాస్కరరావు కొనడం నేరమే దీనిపై సమగ్రధార్యప్తునిర్వహించి పేదవిద్యార్ధుల పాఠశాలను సజావుగా నడిచేవిదంగా చర్యలుతీసుకొవాలని కోరారు. ఈవిషంపై పూర్తిస్తాయి ధర్యాప్తు జరుపుతామని తాహశీల్దార్ ఎం.శ్రీను వివరణ ఇచ్చారు.

# గణనాధునికి లక్ష గరిక పూజలు



పార్వతీపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : గణనాధునికి ఘనంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో లక్ష గరిక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పూజలు సందర్భంగా బుధవారం పట్టణంలో బాలాజీ థియేటర్ ఎదురుగా ఉన్న గణేష్ మండపంలో గణనాధునికి మండపం వద్ద పదోరోజున గణేష్ యూత్ ఉత్సవ కార్యక్రమానికి అర్చకులు వేమకోటి ఉమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. పుజ అనంతరం భక్తులకు తీర్ధ ప్రసా దాలను అందించారు. అనంతరం గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వినాయకుడు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, పార్వతీపురం నియోజక వర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఏ కష్టాలు లేకుండా పూజలు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఆ వినాయకుడు నియోజకవర్గం ప్రజలందరినీ నిరంతరం కాపాడాని పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ పలువురు, కమిటీ మెంబర్స్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# పాత కేసులో ఉన్న 51 మందిపై బైండోవర్ : టౌన్ సిఐ



సాలూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : సాలూరు పట్టణ పరిధిలో పాత నేరస్తులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని టౌన్ సిఐ అప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం నాటుసారా విక్ర యించే వారిపై ఇలాగే వినాయక చవితి ఉత్సవా లలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిని 51 మందిని గుర్తించనున్నారు. అలాగే బైండోవర్ కేసులో నమోదు ఎంఐఎం కోర్టు ఇంకా తహశీల్దార్ వద్ద హాజరు పరచనున్నామన్నారు. అంతేకాకుండా బైండోవర్ ఉత్తర్వులు ఉల్లంఘించి ప్రవర్తిస్తే రెండు లక్షలు జరిమానా విదిస్తామని హెచ్చరించారు. జరగబోవు వినాయక అనుపు ఉత్సవాలలో ఎటువంటి అల్లర్లు సృష్టించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని బైండోవర్ ఉన్నవారికి ఎమ్మార్వో ఎం.వి రమణ, సిఐ హెచ్చరికలు జారీ చేశారు.

# బాల్య వివాహాల చైల్డ్ అబ్యూస్‌పై అవగాహన




గుర్ల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : గ్రామాల్లో బాల్య వివాహాలు, చైల్డ్ అబ్యూస్‌పై అవగాహన కల్పించాలని గుర్ల సిడిపిఒ ఆరుద్ర తెలిపారు. స్థానిక మండల కేంద్రంలో మండల అంగన్వాడీ కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వాటివల్ల కలిగే అర్ధాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పి ప్రదేశాల్లో పిల్లపై లైంగిక వేదింపులు చట్టం 2013 ప్రకారం విక్షలు, జరిమానాలపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలు సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. గర్బిణులు, బాలింతలు, పిల్లలు ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఉపాధ్యాయులు, విద్యార్ధులు సాయం



గరివిడి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : విజయవాడ వరద బాదితుల సహాయానికి కాపు శంబాం ఉన్నత పాఠశాల విద్యార్ధులు, ఉపాధ్యాయులు ముందుకొచ్చారు. తాము బాధితులకు అండగా ఉంటామని తమవంతు విరాళాలు అందించి ఉదారత చాటుకున్నారు. గరివిడి మండ కాపుశంబాం ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు డి.రామ నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని వరద బాధితులకు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, ఉపాధ్యాయులు చల్లా సింహాచలం, కె.గోపాలకృష్ణ, బి.పావని, తదితరులు పాల్గొన్నారు.



# ఐటిఐ కాలనీలో ఘనంగా అన్నదానం

బొబ్బిలి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : స్థానిక ఐటిఐ కాలనీలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. యూత్ సభ్యులు (చిన్నపిల్లలు)జన ప్రవీణ్‌చెందు, కిరణ్, కార్తీక్, అనిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# గురుదేవా చారిటబుల్ ట్రస్టు సేవలు వెలకట్టలేనివి : ఎస్పీ



కొత్తవలస, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాఉ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ వకుల్ జిందాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీష్‌బాబు సేవలు అమోఘమని తెలిపారు. వీరు ముందుగా ట్రస్టును, శ్రీ గురుదేవా హాస్పటల్‌ను నూతనంగా నిర్మిస్తున్న డాక్టర విజయశ్రీ మెమోరియల్ క్యాన్సర్ హాస్పటల్‌ను సందర్శించి చైర్మన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా కృత్రిమ అవయవాలు, కాలిపర్స్‌న్ ఉచితంగా దివ్యాంగులకి ఇవ్వడం జరిగింది. 50 మందికి పైగా అంధులకు పింఛన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ దాపర్తి జగదీష్‌కుమార్, వైస్ చైర్మన్ డాక్టర వి.ఫణీంద్ర, డాక్టర రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 20వ నెంబరు షాపు అద్దెపై ఏసీబీకి ఫిర్యాదు



సాలూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : సాలూరు పట్టణ మున్సిపల్ కాంప్లెక్స్‌లో ఉన్న 20 నెంబర్ షాపు అద్దెలో గోల్‌మాల్ జరిగిందని దానిపై ఏజీబీకి అలాగే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని వైస్ చైర్మన్ అప్పలనాయుడు, కౌన్సిలర్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. బుధవారం రామాథియేటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2017లో నాగోలు సాయి కృష్ణ ఈ షాపు అద్దెకు ఇవ్వడం జరిగిందని అప్పటి నుంచి మున్సిపాలిటీకి 11 లక్షలు అద్దెబకాయి ఉందన్నారు. ఈ షాపు అద్దె బకాయి వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు ఉందన్నారు. ఎందుకంటే ఈ విషయంపై పలుమార్లు అధికారులను నిలదీసినప్పటికీ వారి వద్ద నుంచి ఎటువంటి సమాచారం లేదన్నారు. అందుకే ఈ విషయంపై విజిలెన్స్‌కు ఏసీబీతో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. గిరి రఘు, రాపాక మాధవరావు, పప్పల లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఎస్ ఆధ్వర్యంలో మూడు వేల మందికి అన్నదానం



బలిజిపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని వెంగాపురం గ్రామం బిసి కాలనీలో బుధవారం ఐఎఎస్ ఆధ్వర్యంలో సుమారు మూడు వేల మందికి అన్నదానం కార్యక్రమాన్ని ఐఎఎస్ రీజనల్ పార్టనర్ పెనుగుర్తి నారాయణ స్వామి ఆధ్వర్యంలో బారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఐఎఎస్ అంటే ఇంటిగ్రేల్ యాడ్ సర్వీసెస్ అని, ఇందులో తన ఆధ్వరంలో సుమారు 22వేల మంది ఉద్యోగులు ఉన్నారని తనకు వస్తున్న ఆదాయంను బట్టి నిరుపేదలకు ఇలా మండలంలో వినాయకుని నిధిలో బారీగా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తనపై అధికారి సోషియ తనకు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ఈయనతో పాటు ఐఎస్ రీజనల్ మినిస్ట్రీస్ కెల్ల శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ గులిపల్లి అమ్మడమ్మ, ఎంపిడిసి గుపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో సచివాలయ సేవలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని పాచలవలస గ్రామ సచివాలయ సిబ్బందిని రైతు సేవా కేంద్రం నుంచి ఆరోగ్య కేంద్ర భవనానికి మార్చారు. పేరుకే సచివాలయం ప్రజలకు అదని సేవలు సచివాలయంలో 546 సేవలను ప్రజలు వినియోగించుకోవచ్చని గత ప్రభుత్వం సచివాలయ భవనాలను నిర్మించారు. సచివాలయంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనైనా అవటం లేదని గ్రామస్తులు అంటున్నారు. కనీసం విద్యార్థులకు కుల ఆదాయ దృవీకరణ పత్రం మరణ దృవీకరణ పత్రం రైతు పేరు మీద ఎంత భూమి ఉందని కూడా చెప్పలేమంటున్నారు. ప్రభుత్వ పథకాలు కోసం ప్రజలు దరఖాస్తు అయినా చేయలేమంటున్నారు. ఎందుకంటే సచివాలయంలో కంప్యూటర్లు పని చేయవు ప్రింటర్లు పని చేయవు, రైతు సేవా కేంద్రంలో ఉన్న కంప్యూటర్ కొన్ని రోజులు వాడామని అది కూడా ఇప్పుడు లేదని సిబ్బంది చేతులేత్తేశారు. సచివాలయంలో ఉన్న ఒక్క వస్తువు కూడా సరిగ్గా పని చేయడం లేదని ప్రజలకు మేము ఎలా సేవలు అందిస్తామని సిబ్బంది తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో కాలువలో ఇంటి ముందు దోమల చేరి ఇళ్లల్లోకి రాత్రి సమయంలో చిన్న పిల్లలు వృద్దులకు దోమల కరిచి మంచాన పడ్డారు. ప్రభుత్వ దోమల యంత్రాలు ఇచ్చిన అవి మూలన పడి తుప్పు పట్టేసి ఉన్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఎంపిడివో మీటింగ్ తప్ప గ్రామాలకు ఉపయోగం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాచలవలస సచివాలయానికి కంప్యూటర్లు పింటర్స్ సైబర్ నెట్ సదుపాయం కల్పించాలని పాచలవలస లింగాలవలస గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పదవీ విరమణ చేసిన గౌరునాయుడుకి ఘనంగా సత్కారం



పాచిపెంట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : విధి నిర్వహణలో నిబద్దత క్రమశిక్షణతో తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి 60 ఏళ్ల పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ అయిన దండి గౌరు నాయుడుకి వెలుగు అధికారులు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమం స్థానిక వెలుగు కార్యా లయంలో బుధవారం ఏపిఎం ఈదిబిల్లి జై కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ వెలుగు సిసిగా పని చేసిన డి.జి నాయుడు వివాద రహితుడిగా క్లస్టర్‌లోను కార్యాలయంలో మంచి పేరు సంపాదించుకున్న గౌరునాయుడు కుటుంబానికి ఆయురోగ్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పదవీ విరమణ పొందిన గౌరినాయుడుకు డిపిఎం పలువురు ఇతర ప్రాజెక్టు ఏపిఎంలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జి.అప్పారావు, ఏపిఎం సింహచలం, ఏ జయమ్మ, కె.త్రినాద్, సత్యనారాయణలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను స్పూర్తిగా తీసుకోవాలి



చీపురుపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : సనాతన దర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన స్వామి వివేకానందను నేటి యువత స్పూర్తిగా తీసుకోవాలని చీపురుపల్లికి చెందిన ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ కోరారు. స్వామి వివేకానంద చికాగోలో నగరపణ్యా సాలు చేసి 130 ఏళ్ళు గడుస్తున్న సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 సెప్టెంబర్ 11వ తేదీన చికాగోలో స్వామి వివేకానంద ప్రసంగించారన్నారు. స్వామివివేకానంద బోదనలు అతి గొప్పవన్నారు. తమ మతం మాత్రమే గొప్పదని బావించే వారు బావిలో కప్పలు లాంటి వారని అప్పటిలోనే వివేకానందుడు వ్యాఖ్యానించారన్నారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యుడు దాలినాయుడు వెంకటేష్, యువత పాల్గొన్నారు.

# ఆండ్ర ఎస్ఐగా రాములు బాధ్యతలు స్వీకరణ



మెంటాడ, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ఆండ్ర పోలీస్‌స్టేషన్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నేడు సీతరాములు బాధ్యతలు స్వీకరించారు. గతంలో పార్వతీపురం మన్యం జిల్ల బదిలీ అయి వచ్చారు. శాంతిభద్రతకు భంగా కలిగించకుండా పని చేస్తానని తెలిపారు. సిబ్బంది స్వాగతం పలికారు. గతంలో పని చేసిన ఎస్.ఐ బి.దేవి వేపాడ మండలం వల్లంపూడి బదిలీపై వెళ్ళారు. ఎనిమిది నెలలు పని చేసి ప్రజల మన్ననలు పొందుకున్నారని మండలంలో ప్రజలు కొనియాడారు.

# నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలి



చీపురుపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలో అలజంగి పంచాయతీ విశ్వనాథ పురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని చీపురుపలి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష వైఎస్సార్ సిపి జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడులు కాంట్రాక్టర్లకు సూచించారు. శిథిలావస్థలో చేరుకున్న పాఠశాలను బువారం వారు సందర్శించారు. గతంఒల పాఠశాల ఉస్థితిపైన గ్రామస్తులు ఫిర్యాదు మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పది లక్షలు రూపాయలు నిధులు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసునాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు రేవళ్ల సత్తిబాబు, ప్రబాత్‌కుమార్, తిరుపతి, తదితరులు కూడా పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# విడివికెల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి




పార్వతీపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : వన్‌దన్ వికాస్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేసిన వస్తువులను మార్కెటింగ్ సుదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్.ఎ.శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. జిల్లాలో జీవనోపాధులు కార్యక్ర మాలపై సంబందిత శాఖల అధికారులతో బుధ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వన్‌దన్ వికాస్ కేంద్రాల ద్వారా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువులను తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారు చేయాలని తెలిపారు. జిల్లాలో గల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలు, వసతి గృహాలకు కావాల్సిన వస్తువులను వన్‌దన్‌వికాస్ కేంద్రాలు ద్వారా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వస్తువులను తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారు చేయాలని తెలిపారు. జిల్లాలో గల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు కావాల్సిన వస్తువులను వన్‌దన్ వికాస్ కేంద్రాలు, స్వయం సహాయ సంఘాల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వాటికి సరఫరా చేసేందుకు అవకాశం గల వస్తువులను గుర్తించాలన్నారు. జిల్లాలో లభ్యం అవుతున్న అన్ని పంటలు కొనుగోలుతో పాటు పాడి పశువుల నిర్వహణ, దర్జిపని, సివిల్ కాంట్రాక్ట్ పనులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ వంటి బహుముఖ పనులు చేపట్టవచ్చని ఆయన అన్నారు. జీవనోపాధులలో భాగంగా ప్రతి వారం కొన్ని ప్రొసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం, జాబ్ మేళాలు ఎక్కువగా నిర్వహించడం అన్ని దుకాణాలకు మన ఉత్పత్తులు పంపాలన్నారు. లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్‌ను ఆదేశించారు. ఐటిడిఎ, జిల్లా పరిశ్రమలశాఖ, నాబార్డు, జిల్లా గ్రామీణ అభివృద్ది సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యశాఖ, మెప్మా, చేనేత, జౌళిశాఖ తదతర విబాగాలు తమ పరిధిలో ఉపాధి అవకాశాలు కల్పనను అనిన వనరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అన్ని దుకాణాలకు మన ఉత్పత్తులు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను అరికడతాం : ఎస్పీ



శృంగవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బుధవారం ఎస్.కోట పోలీస్టే షన్‌ను ఎస్పీ సందర్శించారు. ముందుగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాలను, స్టేషన్ గుదులు, రికార్డులను, సిడి ఫైల్‌లను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గంజాయి నియంత్రణ కోసం బొడ్డవర చెక్‌పోస్టును మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ కె.కె.వి. విజయనాథ్, రూరల్ సి.ఐ షణ్ముఖరావు, సి.ఐ వి.నారాయణమూర్తి, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరదలపై రాజకీయాలు మాట్లాడడం తగదు : మంత్రి

గజపతినగరం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : గత ఐదేళ్ళుగా రాష్ట్రంలో ప్రకృతి సహజ వనరులని దోచేసి, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలకు కారుకులైన వారు విజయవాడలో వరదల సందర్భంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి ప్రజల బాగోగులను తీర్చడం ద్వారా సమర్థవంతమైన ప్రభుత్వంగా కీర్తించబడుతున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని రాష్ట్ర సూక్ష్మ చిన్న మద్య తరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధుల సాధికారత, సంబందాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నిన్న విజయనగరంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం పట్ల మంత్రి ఘాటుగా స్పందించారు. గత ఐదేళ్ళలో ర్ష్టాంలో ఏ వైపరీత్యం వచ్చినా ప్రభుత్వం స్పందించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా? చెప్పాలని కొండపల్లి శ్రీనివాస్ నిలదీశారు. దాదాపు మూడేళ్ళ క్రితం అన్నమయ్య డ్యాం గెతిపోతే నేటి వరకు వారిని పరామర్శించిన వారు లేరని ఆదుకున్న దాఖలాలు లేవని, ప్రజల క్షేమాన్ని, బాగోగులను గాలికి వదిలేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో బాగస్వాములైన వ్యక్తులు ప్రస్తుతం సమర్థంతంగా పనిచేస్తూ ప్రజలను మన్నలను పొందుతున్న ప్రభుత్వాన్ని విమర్శించడం, ప్రజల పట్ల బాద్యత లేని తనాన్ని గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. ప్రజల బాధలు, కష్టాలు, కడగంట్ల వేదన వారిని ఏవిధంగా ఆదుకోవాలన్న విషయంపై అవగాహన లేకుండా విమర్శలు చేయడం బొత్స అప్పలనర్సయ్య అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మంత్రి ఆ ప్రకటలో తెలియజేశారు.

# ఈ నెల 14న భూ సదస్సును జయప్రదం చేయండి

## - జిల్లా వ్యావసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : ఈ నెల 14న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఎల్.కోట మండల కేంద్రంలో సిఐటియు నాయకులు సదస్సుకు సబందించిన గోడ పత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు దక్కాల్సిన డి పట్టా ప్రభుత్వ బంజరు పోరంబోకు పోడు ఇనాం భూములు పెద్ధల్లో చేతికి వెళ్ళి అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. ఇలా అనేక విషయాలు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సదస్సును రైతులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తరిని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టి కేసులు బుక్ చేసిన ఎల్.కోట పోలీసులు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలో ప్రధాన రహదారులపై ఉన్న దుకాణాల వద్ద వాహనాలు నిలిపే ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తున్నారనే కారణంగా పలువురి దుకాణ దారులపై పెట్టి కేసులు బుధవారం ఎల్.కోట పోలీసులు నమోదు చేశారు. మొత్తం 80 మందిపై ఈ కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి పాపారావు పాల్గొన్నారు.

# నేడు దుప్పలపూడిలో గ్రామ సందర్శన

రామభద్రపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని దుప్పలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉదయం 10.30 గంటలకు గ్రామ సందర్శన కార్యక్రమం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని ఎల్.కోట అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సూపర్‌వైజర్ బాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాఇంతలు గర్బిణీలకు పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ఆభాలను తెలియజేసేటట్లు ఆమె తెలిపారు. మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ పోషకాహార ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గర్బిణీలకు సీమంతాలు నిర్వహించి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వార ఇచ్చే ఆహారాన్ని తప్పక స్వీకరించాలని సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. కార్యకర్త రామలక్ష్మి ఆయా బాలింతలు గర్బిణీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి అరుదైన అవకాశం

### - విట్‌లో ఉచితంగా బీటెక్ సీటు



**వీరఘట్టం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ విద్యనభ్యసించిన కొత్తవలస ఆశకు అమరావతి లోని విట్ యూనివర్శిటీలో ఉచితంగా బీటెక్ సీటు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డీజీఎస్‌వి త్రినాథ్ బుధవారం విలేకర్లకు తెలిపారు. మండలంలోని కత్తుల కవిటి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని ఆశకు ఇంటర్మీడియెట్ ఎంపీసీ గ్రూపులో ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 930 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన ఆశకు అరుదైన అవకాశం లభించిందన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని ఇందుకు ఇదే నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి అభివృద్ధి చెందాలని కళాశాల అధ్యాపకులు మాచర్ల కుమారస్వామి, ఎం.కమలకుమారి, టి.బాలమురళీకృష్ణ, ఉమామహేశ్వరరావు, పాపారావు తదితులు అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలలపై నమ్మకం పెంచే విధంగా అధ్యాపకులు పని చేసి వీరఘట్టం జూనియర్ కళాశాల ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తామన్నారు. గత ఏడాది నుంచి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన అధ్యాపకులు మాచర్ల కుమారస్వామి హయాంలో కూడా ఒక విద్యార్థిని విట్‌లో సీఎస్ఈలో ఉచిత సీటును సాధించినట్లు గుర్తు చేశారు.

## ఘనంగా రాధాకృష్టమి వేడుకలు



**కంచిలి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

స్థానిక రాధాకృష్ణ మందిరంలో బుధవారం రాధాష్టమి వేడుకలను కమిటీ సభ్యులు ఘనంగా జరిపించారు. రాధాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ దేవాలయంలో రాధాకృష్ణమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కోలాటం నిర్వహించారు. కంచిలికి చెందిన మహిళలు, శ్రీకృష్ణ భక్తులు రాధాకృష్ణమందిరం పూజా కమిటీ సభ్యులచే ఊయల కార్యక్రమం నిర్వహించారు. ఊయలలో రాధా మూర్తిని సేవ చేస్తూ భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాధా మూర్తికి ఊయల వేసిన చీరను వేలంపాట జరపగా కంచిలికి చెందిన వైద్యులు నర్తు కృష్ణంరాజు 5116లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర, ఇప్పిలి కృష్ణారావు, బంగారు కురయ్య, సాలిన లక్ష్మణమూర్తి, దట్టి అజయ్, కొర్రాయి వాసుదేవ్, మామిడి శ్రీనివాస్, మామిడి విశ్వనాథం, వంజరాపు కసవయ్య, బతకల ధర్మారావు, ఎం.ధర్మారావు, గోవింద్, ప్రభు, స్థానిక వైద్య సంఘం సభ్యులు కోలాటం గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## గణనాధునికి పూజలు.. ఊరేగింపులు..



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలో పలు చోట్ల కొలువుదీరిన గణనాధులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. అలాగే అన్న దానాలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి వివిధ రూపాల్లోని ప్రతిమలను దర్శించుకుంటున్నారు. కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు శబ్దాలు, యువకుల కేరింతల నడుమ ఊరేగింపు సందడి సాగింది. ముఖ్యంగా మేజర్ పంచాయతీ పరిధిలో విద్యుత్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రముఖ వైద్యులు డాక్టర్ బలగ మురళి కుటుంబంతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సుమారు 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు లఖినేని కరుణాకర్, ఎల్.గోవింద రావు, పి.మాధవరావు, అప్పన్నలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వినాయక నవరాత్రులు సందర్భంగా మండల కేంద్రంలో గల పెద్ద పొందరవీధి, కొత్తపేట, ఇందిరమ్మ కాలనీలలో గల వినాయక మండపాల వల్ల ఆయా కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలం ఊడికలపాడు గ్రామంలో యూత్ సభ్యులు ఆధ్వర్యంలో సుమారు 3వేల మందికి దుర్గంపేట గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో సుమారు 2వేల మందికి, మంచాలపేట గ్రామంలో సుమారు 3వేల మందికి అన్నదాన కార్యక్రమాలు కమిటీ సభ్యులు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జయకృష్ణ జన్మదిన వేడుకలు



**వీరఘట్టం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**


పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరిగాయి. జయకృష్ణకు అభినందించేందుకు పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికారులు భారీ ఎత్తున తరలి వచ్చి జయకృష్ణను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అయితే ఈ జన్మదినం వేడుకలు తన స్వగృహం మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో కాకుండా నియోజకవర్గం కేంద్రం పాలకొండలోని పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఒకరికొకరు పోటీ పడి అభినందనలు తెలిపేందుకు విరివిగా రావడంతో ట్రాఫిక్‌కు కొంత మేరకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా భారీ కేకు కోసి దుశ్శాలువలతో సన్మానించి అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పారిచర్ల వెంకటరమణ, వీరఘట్టం టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు బల్ల హరిబాబు, సీనియర్ టీడీపీ నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, వి.కుమారస్వామి, వెలగాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమదాలవలస, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

మండలంలో గాజుల కొల్లివలస 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మునగవలస, గాజుల కొల్లివలస, ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో చెట్లు కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్స్ మరమ్మతులు కారణంగా ఈ అంతరాయం కలుగుతుందన్నారు. దీని వలన మండలంలో ఉన్న గాజులకొల్లివలస, చినన జొన్నవలస, పెద్ద జొన్న వలస, మునగవలస, రాధాకృష్ణపురం, రామచంద్రాపురం, పొన్నంపేట, చిట్టివలస, సైలాడ, కుమ్మరిపేట, చవ్వాకులపేట, అక్కులపేట, తాళ్లవలస, మండాది తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.


## మిస్సింగ్ కేసు నమోదు



**పాతపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలం తెంబూరు గ్రామానికి చెందిన సందిపేట వెంకటరమణ (55) కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగిన గొడవల కారణంగా మంగళారం ఉదయం ఇంటి నుంచి పొలానికి వెళ్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య సంధిపేట కృష్ణవేణి, కుమారుడు సందిపేట విక్రం బుధవారం మధ్యాహ్నం పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి.లావణ్య తెలిపారు.

## యూనియన్ బ్యాంక్ ఎస్ఎస్‌టి సంస్థ సేవలు మరువలేనివి



**కొత్తూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కర్నూలుకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్ల పనితీరు, అందిస్తున్న సేవలు భేషుగ్గా ఉన్నాయని గురండి సర్పంచ్ శిష్టు తులసినాయుడు ప్రశంసించారు. మండలంలోని గురండి పంచాయతీ పరిధిలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అవగాహ కార్యక్రమానికి హాజరైన సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళల్లో, రైతుల్లో చాలా అంశాలపై అవగాహన లేమి తక్కువగా ఉంటుందన్నారు. ఇందుకు అక్షరాస్యత శాతం తక్కువగా ఉంటుందన్నారు. నిరక్షరాస్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడం సంతోషదాయకమన్నారు. కౌన్సిలర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు రైతన్నలకు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, బ్యాంకు ఇన్సురెన్స్ పథకాలు, పింఛన్ పథకాలు, ఎటిఎం వినియోగం సమయాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలు, ఓటిపి నెంబర్లు అపరిచిత వ్యక్తులకు చెప్పడం వలన కలిగే అనర్థాలు, డిజిటల్ బ్యాంకింగ్, నామినీ సదుపాయం వలన కలిగే ప్రయోజనం తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్ఎస్‌టి సంస్థ కౌన్సిలర్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్య పరుస్తున్న యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్‌టి సంస్థ కౌన్సిలర్లుకు ఆయనతో గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెల్పడం విశేషం. కార్యక్రమంలో గురండి సర్పంచ్ శిష్టు తులసీనాయుడు, ఎస్ఎస్‌టి (ఎన్‌జీఓ) సంస్థ కౌన్సిలర్లు పి.వెంకటేశ్వరరావు, పి.హేమలత, వెలుగు గ్రామైఖ్య సంఘం సహాయకురాలు శిష్టు రత్నకుమారి, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘం సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరఘట్టంలో అందరినీ ఆకట్టుకున్న వేషధారణ



**వీరఘట్టం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రం వీరఘట్టంలోని కురాకులవీధిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల వేషధారణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కాళికామాత, లక్ష్మీదేవి, అయోధ్య రామయ్య, బ్రహ్మ విష్ణు మహేశ్వర్లు వేషధారణ పలువురిని అబ్బురపరిచాయి. సహజ రూపంలో ఉన్న దేవుళ్ల మాదిరిగానే వేషదారులు కూడా ఉండడంతో వీటిని చూసేందుకు జనాలు తండోపతండాలుగా రావడంతో మెయిన్‌రోడ్డంతా కిక్కిరిసిపోయింది. అలాగే కూరాకులవీధిలో శ్రీకృష్ణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 11 అడుగుల మట్టి వినాయకుడిని ముందుగా ఏర్పాటు చేశారు. వినాయకుని దర్శించుకునేందుకు వందలాది మంది తరలి వచ్చి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కూరాకులవీధి పెద్ద, వీరఘట్టం పట్టణ టీడీపీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిపించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై జి.కళాధర్ తన సిబ్బందితో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## జాతీయ స్థాయిలో శిక్షణ పొందిన ఏపీఎం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం ద్వారా 60...40 భాగస్వామ్యంతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సమైఖ్యలు వీటిని బలోపేతం చేసే దిశగా ప్రతి సభ్యురాలికి వారిని ఆదాయాలు పెంచే విధంగా వ్యాపార ప్రణాళిక తయారు చేసి ప్రతి ఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేసి అంత మందిని లాక్ పతి దీదీలుగా తయారు చేయాలన కేంద్ర ప్రభుత్వం ఎస్ఈఆర్‌పి - ఎన్ఆర్ఎల్ఎం (పేదరిక నిర్మూలన సంస్థ - జాతీయ జీవనోపాదుల మిషన్) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ హైదరాబాద్‌లో మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఈఆర్‌పి-ఎన్ఆర్ఎల్ఎం ప్రోగ్రాం డైరెక్టర్ అండ్ మెంబర్ డాక్టర్ సిహెచ్.రాధికారాణి, రిసోర్స్ పర్సన్స్ గోపాలకృష్ణ, బాబూరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విద్యార్థులు ఆర్థికసాయం



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన విజయవాడ వరద బాధితులకు నౌపడ సత్యసాయి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. విద్యార్థుల నుంచి మొత్తం పదివేల రూపాయలు విరాళాలు సేకరించామని ఈ మొత్తం యూనియన్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తామని కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు.

## రేగిడి నూతన ఎస్ఐగా నీలావతి



**రేగిడి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

రేగిడి ఆముదాలవలస మండల నూతన ఎస్సైగా నీలావతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక విలేకర్లతో నూతన ఎస్సై నీలావతి మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యే నిఘా ఉంటుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఇంత వరకు విధులు నిర్వహించిన ఎస్సై శ్రీనివాసరావు ఇచ్ఛాపురం బదిలీ అవ్వడంతో ఆ స్థానంలో నీలావతి నూతన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దిశా నుంచి రేగిడి ఆమదాలవలస ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నట్లు ఆమె స్థానిక విలేకర్లకు తెలిపారు.

### విజయవాడ వరద బాధితులకు

## నలంద పబ్లిక్ స్కూల్ పిల్లలు ఆర్థిక సాయం



**మెళియాపుట్టి, సెప్టెబర్ 11 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన మెళియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయవాడ వద్ద ఉన్న బుడమేరు వాగు నీటి ప్రవాహం వలన నీట మునిగి అతలాకుతలమైన ప్రజలకు నగదు సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. టీవీ, వార్తాపత్రికల ద్వారా చూసిన నలంద పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు బుధవారం మెళియాపుట్టి పంచాయతీలోని పురవీధుల్లో తమ వంతు సహాయంగా ఇంటింటికి తిరిగి కొంత నగదు సేకరించారు. ఈ సేకరించిన నగదు జిల్లా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం (ఆప్సా) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని నిరాశ్రయులైన ప్రజలకు చేరేటట్లు తమ వంతు కొంత నగదు సేకరించి సహాయం చేస్తామని నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జెజెఎస్ ప్రతాప్ తెలియజేశారు. అంతే గాక ప్రతి ఒక్క విద్యార్థి దీనిలో భాగస్వామ్యం అయ్యేటట్లు ఒక్కొక్కరు విద్యార్థి పది రూపాయలు చొప్పున సుమారు 13వేల రూపాయలు దీనిలో జమ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, ధర్మారావు, భాస్కరరావు, ఉపాధ్యాయినిలు శారద, నీలిమ, స్వాతి, నమిత, శివాని, యామిని, మౌనిక, శ్రావణి, ప్రీతి పాల్గొన్నారు.


## సౌత్‌జోన్ అథ్లెటిక్ పోటీలకు జ్ఞానభారతి క్రీడాకారులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

ఈ నెల 14 నుంచి 17వరకు తెలంగాణ నల్గొండ జిల్లా ఏకశిల స్కూల్‌లో జరగనున్న సిబిఎస్ఈ సౌత్‌జోన్ క్లస్టర్ 8 అథ్లెటిక్ పోటీలకు స్థానిక జ్ఞాన భారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ క్రీడాకారులు తరలి వెళ్లారు. 800 మీటర్లు, వంద మీటర్లు, 200 మీటర్లు, 400రిలే, రన్నింగ్‌తో పాటు డిస్కస్‌త్రో, షార్ట్‌ఫుట్ పోటీలకు అండర్ 17 విభాగంలో ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అలీంఖాన్, కైలాస్‌పండా, రామురెడ్డి, తదితరులు అభినందించారు.

## రేపు విద్యుత్‌కు అంతరాయం



**జలుమూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

33/11 కెవి చల్లవానిపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కెవి తిలారు ఫీడర్‌లో చెట్లు కొమ్మలు నరికివేత సందర్భంగా ఈ నెల 13 శుక్రవారం ఉదయం 8 గంటల ఉంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జలుమూరు మండల పరిధిలో గల తిలారు, టెక్కలిపాడు, రావిపాడు, రావడపేట, హరికృష్ణంపేట, సౌదం, ధరివాడ, లింగాలవలస తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ప్రజలు సహకరించాలని టెక్కలి విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు కోరారు.

## కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, జీఓ నెంబర్ 115కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రిలో పని చేస్తున్న స్టాఫ్ నర్సులు బుధవారం నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన తెలుపుతూ విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం కూడా నల్లరిబ్బన్‌లు ధరించి నిరసన తెల్పడం జరుగుతుందని వారు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం కలిశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న గ్రామీణ రోడ్లు, చెరువులకు సంబంధించి వినతి పత్రాన్ని కలెక్టర్ కు ఎమ్మెల్యే అందించారు. ఆ అంశాలపై చర్యలకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. అలాగే నియోజకవర్గంలో నెల్కొన్న పాలన పరమైన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి బాబ్జి, ముప్పిడి సురేష్ ,లంక శ్యామల రావు, జీరు రామారావు, పిన్నింటి మధుబాబు, బాడాన జనార్ధన్, గాలి రెడ్డి, నూకరాజు, ఆబ్బు, అమ్మి నాయుడు, రౌతు శ్రీనివాసరావు, గాడు రామారావు, యర్రయ్య ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



### 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌లో చైర్మన్‌గా

## మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు ఎన్నిక



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త :**

పౌర విమానయానంపై జరిగిన 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌లో చైర్మన్‌గా ఎన్నిక కావడం.. దేశం తరపున తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని కేంద్ర పౌర విమాన యాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు అన్నారు. ఈ అవకాశం లభించినందుకు ఎంతో అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నాన్నారు. పౌర విమానయానంలో ప్రజా భాగస్వామ్యాన్ని, సానుకూల వాతావరణాన్ని పెంపొందించడానికి.. విమానయాన అభివృద్ధికి అర్థవంతమైన ఫలితాలను తీసుకురావడానికి నావంతు కృషి చేస్తానన్నారు. భారత పౌర విమానయాన రంగంలో సుస్థిరతే ప్రధానాంశంగా.. ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సింగపూర్ రవాణా శాఖ మంత్రి చీ హాంగ్ టాట్‌తో సుస్థిర విమానయాన ఇంధనాలపై ఫలవంతమైన చర్చ జరపడం జరిగిందన్నారు. భారతీయ విమానయాన రంగంలో కాలుష్య నియంత్రణ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ సంప్రదాయ విమాన ఇంధనాలపై మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. దీనిపై వియత్నాం రవాణా శాఖ సహాయ మంత్రి లీ అన్హ్ తువాన్‌తో కూడా సమావేశమై, చర్చలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## భారీ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే అశోక్



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

హాస్పిటల్ రోడ్డులో కొలువుదీరిన 18 అడుగుల భారీ వినాయక విగ్రహాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికింది. అనంతరం మాజీ సైనికోద్యోగుల సంక్షేమ కార్యాలయానికి వెళ్లి సంఘ సభ్యుల సమస్యలు ఇళ్ల స్థలాల విషయమై చర్చించారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.నారాయణ, దక్కత విశ్వనాథరెడ్డి, శంకరరావు, హరి, బైరాగి, బ్రహ్మం, ఈశ్వరి, దుర్గారావు, దాసరిరెడ్డి, మాధవరెడ్డి, ఆశి లీలారాణి, నందికి జాని, చిడిపోతు పితాంబర్‌రెడ్డి, జన్నెల సంతోష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో నృత్య ప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

శ్రీశైల దేవస్థానంలో నృత్య ప్రదర్శనకు స్థానిక వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ చిన్నారులు తరలి వెళ్లారు. ఈ నెల 13న నృత్య ప్రదర్శన ఇవ్వను న్నారు. చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో శృతి పట్నాయక్, కావ్య, శైలు, పూజశ్రీ, జయలక్ష్మి, శ్వేతారాణి, ప్రీతి, లక్ష్మి, సింధు, పల్లవి, లిఖిత, దీక్షిత, ప్రణవి, స్నేహశ్రీ, సోనాక్షి, మధు, జయశ్రీ, కాత్యాయని, సౌమ్య, సాన్విక, తదితరులు వెళ్లారు.

## వంశధార నదిలో పడి భవాని భక్తుడు మృతి



**ఆమదాలవలస, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస సమీపంలో ఉన్న వంశధార రైట్ కెనాల్‌లో పడి భవాని భక్తుడు గుండ చంద్రుడు (44) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం మండలం పొన్నం గ్రామానికి చెందిన గుండ చంద్రుడు తోటి భవానీ భక్తులతో వంశధార నదిలో స్నానం చేస్తుండగా నీరు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నదిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. తోటి భక్తులు రఘురాం, రమణమూర్తితో కలిసి చంద్రుడు స్నానం చేస్తుండగా ఈ అఘయిత్యం జరిగిందని తోటి భక్తులు తెలిపారు. మృతుడు భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. చంద్రుడు మృతి చెందడంతో పొన్నం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు చంద్రుడును పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్‌డబ్ల్యూపీసీ నిర్మాణాలను వేగవంతం చేయాలి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

మండలంలో పలు పంచాయతీల్లో ఇంతవరకు నిర్మాణాలు కాని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని స్థానిక ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎంసీసీ కార్యాలయం సమావేశంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సాంకేతిక క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో దుప్పలపాడు మసాహెబ్‌పేట, కన్నేవలస, యలమంచిలి, గంగారం, వాండ్రాడ, జర్జంగి, కొత్తపేట గ్రామపంచాయతీలో ఈ నిర్మాణాలు జరగలేదని ఈ కేంద్రాల నిర్మాణాన్ని వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే సంవత్సరంలో 100 రోజులకు దగ్గరగా ఉన్న వేతనదారులకు ప్రతి గ్రామపంచాయతీలో పనులు కల్పించి వంద రోజులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శైలజ, ఏపీఓ జి.హరిప్రసాద్, ఈసీ టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**జలుమూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడిన ఎంటిఎస్ ఉపాధ్యాయుడు మెట్ట రాంబాబును స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు మరియు మండలస్థాయి ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

## 15వ తేదీలోగా పంట నమోదు చేసుకోవాలి

**మెళియాపుట్టి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

రైతులు ఖరీఫ్ 2024లో తాము పండిస్తున్న అన్ని రకాల పంటలకు రైతుసేవా కేంద్రంలో ఈ నెల 15వ తేదీలోగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంకా ఎవరైనా రైతులు పంట నమోదు చేసుకోని యెడల తక్షణమే మీ దగ్గర ఉన్న రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహాయకులు దగ్గర పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం బయోమెట్రిక్ వేసి ధృవీకరణ చేసుకోవాలని తెలిపారు.

## డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సమావేశం వేదిక



**రణస్థలం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**

వరిలో అధిక దిగుబడి సాధించి చీడపీడలు నుంచి అధిగమించాలన్న సీడ్ డ్రిల్ యంత్రంతో సాగు చేయాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ తవిటినాయుడు అన్నారు. బుధవారం లావేరు మండలం తాళ్లవలస గ్రామంలో ఆయన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిని సీడ్ డ్రిల్ యంత్రంతో నేరుగా సాగు చేయడం వలన 15 కేజీల విత్తనాన్ని ఆదా చేయవచ్చని, చేను వరుసల్లో ఉండటం వలన పురుగులు, తెగుళ్ల బెడత తక్కువగా ఉండటమే కాక మేలైన దిగుబడులు సాధించవచ్చని ఆయన రైతులకు సూచించారు. రైతులకు ఎటువంటి సమస్య ఉన్న నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడవచ్చని, 30 రోజుల వ్యవధిలో చేపట్టాల్సిన ఎరువులు యాజమాన్యంపై తెలుసుకోవచ్చని ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీస్ సమన్వయ కర్త ఆర్.కృష్ణ రైతులకు తెలియజేశారు. అనంతరం డ్రిల్ యంత్రంతో నేరుగా సాగు చేసిన వరి ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త పి.రమణ అభ్యుదయ రైతులు ఐ.సత్యనారాయణ, కె.రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

12-9pg10.qxd:12-9pg10.qxd 1/1/02 5:50 AM Page 1





# ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లు ఖరారు

## భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం

## ఫస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో టీమిండియా ఢీ

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనే టీమ్‌లు ఖరారయ్యాయి. ఈ ట్రోఫీ కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. పాకిస్థాన్, ఆఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. అయితే భారత్ జట్టు పాకిస్థాన్‌తో ఆడుతుందా లేదా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రంచ కప్‌లు గెలిచిన రెండు టీమ్‌లు లేకపోవడం గమనార్హం. ఈ రెండింటిలో వెస్టిండీస్, శ్రీలంకక జట్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు టీమ్‌లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించ లేదు. పాకిస్థాన్ వెళ్లి అక్కడ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి టీమిండియాకు లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా పాక్‌లు వెళ్లి అక్కడ మ్యాచ్ ఆడేందుకు భారత్ సర్కార్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు. ఇదే సమయంలో ఇప్పటికే ఈ టోర్నీకి ఆతిధ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. ఈ నేపధ్యంలో ఒక వేళ భారత్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం కూడా ఉంది. వన్ డే ఇంటర్నేషనల్ (ఒడిఐ) ప్రపంచ కప్-2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉండగా, వెస్టిండీ్ టీమ్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించ లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుండి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజనులో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించ లేదు. కానీ ఈ టోర్నీలో ఆఫ్గనిస్థాన్ జట్టు తొలి సారి ఆడనుంది. వన్డే ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్ జట్టు 6వ స్థానంలో నిలిచిలింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్గనిస్తాన్‌కు చోటు దక్కింది. దక్షిణాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. తదుపరి 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక-భారత్ జాయింట్ విన్నర్స్‌గా, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్గనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య ఫిబ్రరి 20న జరగనుంది. ఇక మార్చి 1వ తేదీన షెడ్యూల్ ప్రకారం ఇండియా పాకిస్థాన్ హై వోల్టేజీ మ్యాచ్ జరగనుంది.



## కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో..

# నైట్ రైడర్స్ జయభేరి

### లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో సెయింట్ లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జయభేరి మోగించింది. సొంత మైదానంలో తొలుత బ్యాటింగ్ చేసిన లూయిస్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఈ లక్ష్య సాధనలో నైట్ రైడర్స్ 19.1 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో 189 పరుగులు చేసి విజయం సాధించింది. నైట్ రైడర్స్ తరపున వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ కీరన్ పోలార్డ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. సిక్సర్ల వర్షం కురిపిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. కేవలం 19 బంతుల్లోనే 52 పరుగులు సాధించి సత్తా చాటాడు.

కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)-2024లో భాగంగా సెయింట్ లూసియా కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో పోలార్డ్ తుఫాన్ న్నింగ్స్‌తో అదరగొ ట్టాడు. కాగా సీపీఎల్ తాజా ఎడిషన్‌లో పోలార్డ్ ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఓపెనర్లు, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 26 బంతుల్లో 34 పరుగులు, జె చార్ల్స్ 14 బంతుల్లో 29 పరుగులు చేసి శుభారంభం అందించగా, రోస్టన్ చేజ్ హాఫ్ సెంచరీతో రాణించారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన చేజ్ 40 బంతుల్లో 56పరుగులతో అజేయంగా నిలిచాడు. అతడికి తోడు భను క రాజపక్స 29బంతుల్లో 33పరుగులు చేసి ఫర్వాలేద నిపించాడు. ఫలితంగా లూసియా కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 187 పరుగులు సాధించింది. ట్రిన్‌బాగో బౌలర్లలో సునీల్ నరైన్, వకార్ సలామ్‌ఖీల్ రెండేసి వికెట్లు తీయగా, టెర్రాన్స్ హిండ్స్, పోలార్డ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ క్రమంలో లూసియా కింగ్స్ విధించిన లక్ష్య ఛేదనకు దిగిన ట్రిన్‌బాగోకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్లు జేసన్ రాయ్ 15 బంతుల్లో 16 పరుగులు, సునీల్ నరైన్ 8 బంతుల్లో 14 పరుగులతో విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ షకెరె పారిస్ 33 బంతుల్లో 57 పరుగులతో రాణించి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. మిగిలిన వాళ్లలో నికోలస్ పూరన్ 17 పరుగులు, కేసీ కార్టీ 15 పరుగలతో పూర్తి నిరాశపరచగా, పోలార్డ్ రంగంలోకి దిగిన తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. ప్రత్యర్థి జట్టు బౌలర్లను ముప్పు తిప్పలు పెడుతూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఏడు సిక్సర్ల సాయంతో 19 బంతుల్లో 52 పరుగులు చేసి జేయంగా నిలిచాడు. 19వ ఓవర్లోనే నాలుగు సిక్సర్లు బాది జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇక ఆఖరి ఓవర్‌లో అకీల్ హొసేన్ ఫోరు బాదడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే ట్రిన్‌బాగో గెలుపు ఖాయమైంది. లూయిస్ కింగ్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిసిన పోలార్డ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు..

# బుచ్చిబాబు టోర్నీలో.. జోరు కొనసాగిస్తున్న హైదరాబాద్

### ఛత్తీస్‌గఢ్ ముందు 518 పరుగుల భారీ లక్ష్యం

**ఢిల్లీ:** ఆలిండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు తమ జోరు కొనసాగిస్తోంది. చెన్నైలో చత్తీస్‌గఢ్ జట్టుతో జరుగుతున్న ఫైనల్లో హైదరాబాద్ ప్రత్యర్థి జట్టుకు 518 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్ మూడో రోజు హైదరాబాద్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 281 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ నాహుల్ సింగ్ 68 పరుగులు, 8 ఫోర్లు, 2 సిక్స్‌లు, రాహుల్ రాధేశ్ 41 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించారు. చత్తీస్‌గఢ్ బౌలర్ జీవేశ్ 6 వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు చత్తీస్‌గఢ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70.2 ఓవర్లలో 181 పరుగులకు ఆలౌట్ కావడంతో హైదరాబాద్‌కు 236 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్‌రెడ్డి 4 వికెట్లు తీయగా, రోహిత్ నాయుడు, తనయ్ త్యాగరాజన్‌లకు తలో 3 వికెట్ల చొప్పున లభించాయి. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 118.4 ఓవర్లలో 417 పరుగులు చేసింది. రోహిత్ రాయుడు155 పరుగులు, 8ఫోర్లు, 8 సిక్స్‌లతో భారీ సెంచరీ సాధించాడు. అభిరత్ 85 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్, రాహుల్ రాధేశ్ 48 పరుగులు, 7ఫోర్లు చేసి ఆకట్టుకున్నారు. ఇక తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఆరంభ మ్యాచ్‌లలో టీమిండియా స్టార్లు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం శ్రేయస్, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీతో బిజీగా ఉండగా, సూర్య, ఇషాన్ గాయాల బారిన పడ్డారు.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పైకి రోహిత్, కోహ్లీ, జైస్వాల్

### ఆడకపోయినా మెరుగుపడిన ర్యాంకింగ్స్!

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పలువురు టీమిండియా ప్లేయర్లు తమ స్థానాన్ని మెరుగుపరచుకున్నారు. ఈ వారం ర్యాకింగ్స్‌లో శ్రీలంక ఆటగాళ్లు భారీగా ర్యాకింగ్స్‌ను మెరుగుపర్చుకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో భారీ లబ్ధి పొందిన లంక ప్లేయర్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఈ టెస్ట్ ర్యాంకింగ్స్‌కు సంబంధించి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధారం ప్రకటించింది. ర్యాంకింగ్స్‌లో భారత్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ తలో స్థానాన్ని మెరుగుపరుచుకున్నారు. ఈ ముగ్గురు తాజా ర్యాకింగ్స్‌లో 5, 6, 7 స్థానాలకు ఎగబాకారు. గత కొంతకాలంగా భారత్ టెస్ట్ క్రికెట్ ఆడనప్పటకీ ఈ ముగ్గరి ర్యాంకింగ్స్ మెరుగుపడటం గమనార్హం. వీరితో పాటు, టాప్-10లో ఉస్మాన్ ఖ్వాజా, మొహమ్మద్ రిజ్వాన్, ఖర్నస్ లబూషేన్ కూడా తో స్థానం మెరుగుపర్చుకుని 8, 9, 10 స్థానాలకు ఎదిగారు. అలాగే జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టివ్ స్మిత్ టాప్-4 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక ఈ వారం ర్యాంకింగ్స్‌లో లంక ప్లేయర్లు తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో సత్తా చాటిన ధనంజయ డిఇసిల్వ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి, అదే టెస్టులో రాణించిన కమిందు మెండిస్ ఆరు స్థానాలు పైకి ఎగబాకి 20వ స్థానానికి చేరకున్నారు. తాజా ర్యాంకింగ్స్‌లో పై పైకి ఎగబాకిన లంక ఆటగాళ్లలో పథుమ్ నిసాంక ముందు వరుసలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో సెంచనీ చేసిన నిసాంక ఏకంగా 42 స్థానాలు మెరుగుపర్చుకుని 39వ స్థానానికి ఎగబాకాడు. కాగా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లోనూ లంక ఆటగాళ్లు భారీగా లబ్ధి పొందారు. మిలన్ రత్నాయకే 26వ స్థానం, విశ్వ ఫెర్నాండో 13, లహీరు కుమార 10 స్థానాలు మెరుగుపర్చుకుని 85, 31, 32 స్తానాలకు ఎగబాకారు. ఇక ఈ విభాగంలో రవిచంద్రన్ అశ్విన్, జోష్ హాజిల్‌వుడ్, జస్ప్రిత్ బుమ్రా టాప్-3లో కొనసాగుతున్నారు. భారత్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7వ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హ్యాట్రిక్

### మలేసియాపై గ్రాండ్ విక్టరీతో సెమీ ఫైనల్స్

**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో భారత్ హాకీ జట్టు హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు నెగ్గిన టీమిండియా, బుధవారం మలేషియాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చలాయించిన భారత్ 8-1 తేడాతో భారీ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లోఓ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. అతడు తొలి మూడు క్వార్టర్స్‌లో అదరకొట్టాడు. రాజ్‌కుమార్ 3వ నిముషం, 25వ నిముషం, 33వ నిముషం బంతిని నెట్స్‌లోకి పంపాడు. అత్యుత్తమ ఆట తీరుతో ఈ విజయంలో రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. ఇక పెనాల్టీ కార్నర్ ద్వారా అరజీత్ సింగ్ హుందాల్ ౨6వ నిముషం, 39వ నిముషంగా రెండు గోల్స్‌తో ఆకట్టుకున్నాడు. జుగ్‌రాజ్ సింద్ 7వ నిముషంలోను, హర్మన్ ప్రీత్ సింగ్ 22వ నిముషం, ఉత్తమ్ సింగ్ 40వ నిముషంలో ఒక్కో గోల్స్‌తో రాణించారు. మరోవైపు గత ఏడాది రన్నర్స్ మలేషియా ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో ఓటమి చెందగా, మరొటి డ్రా చేసుకుంది. దీంతో మలేషియా సెమీ ఫైనల్స్ ఆశలు సంక్లిష్టంగా మారాయి. మలేషియా చివరి రెండు మ్యాచ్‌ల్లో జపాన్, కొరియాను ఢీకొట్టనుంది. కాగా ఇదే టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో చైనాపై 3-0, రెండో మ్యాచ్‌లో జపాన్‌పై 5-1 తేడాతో నెగ్గింది. ఇక ఈ టోర్నీలో భారత్ తదుపరి మ్యాచ్‌లు కొరియాతో ఈ నెల 12న, పాకిస్థాన్‌తో 14న ఆడనుంది.

## వాణిజ్యం

# ఇండియన్ మేడ్ చిప్ మా కల: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్‌లో చిప్‌లకు ఎప్పుడూ కొరత రాదని భరోసా ఇచ్చారు. ఢిల్లీలో సెమికాన్ 2024 కాన్ఫరెన్స్‌లో సెమీకండక్టర్ల రంగానికి చెందిన కంపెనీల ప్రతినిధులు, నిపుణులను ఉద్దేశించి ఆయనప్రసంగించారు. దేశంలో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా వారిని కోరారు. 'ప్రపంచంలో ప్రతి పరికరంలో భారత్‌లో తయారైన చిప్ ఉండాలన్నది మా కల. భారత్‌ను సెమీ కండక్టర్ పవర్‌హౌస్‌కు మార్చేందుకు చేయాల్సిదంతా చేస్తాం. దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్‌ఉంది. ఆ మూడు సంస్కరణలకు అనుకూల ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహమార్కెట్. టెక్నాలజీ రుచి ఏంటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరో చోట దొరకడం కష్టం' అని భారత్‌లో వృద్ధికి అనుకూలంగా ఉన్న వాతావరణం గురించి మోడీ వారికి వెల్లడించారు. 'ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అత్యంత ముఖ్యం. ఆర్థిక వ్యవస్థల్లో వివిధ రంగాల్లో అలాంటి సరఫరా గొలుసును సృష్టించడానికి భారత్ కృషి చేస్తోంది. కొవిడ్ సమయంలో ఈ విషయంలో మనకు ఎదురుదెబ్బలు తగిలాయి. మీరు భారత్‌లో పెట్టుబడులు పెడితే, 21వ శతాబ్దంలో చిప్స్ కొరత ఎప్పటికీ రాదు. ఒక డయోడ్ దాని శక్తిని ఒక దిశలోనే తీసుకెళ్తుంది. కానీ భారత్ చిప్ పరిశ్రమకు ప్రత్యేక డయోడ్లు ఉన్నాయి. వాటికి శక్తి రెండువైపులా వెళ్తుంది. మీరు పెట్టుబడి పెట్టండి. విలువను సృష్టించుకోండి. మీకు ప్రభుత్వం స్థిరమైన విధానాలను అందిస్తుంది. మీ వ్యాపారాఆన్ని సులభతరం చేస్తుంది' అని మోడీ హామీ ఇచ్చారు. కరోనాకు పుట్టినిల్లయిన చైనాలో వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయడంతో ఆదేశ దిగుమతులపై ఆధారపడిన పలు దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అలా ఇబ్బందులకు గురైన విభాగాల్లో సెమీకండక్టర్ల రంగం ఉంది.



## 200 మంది ఎగ్జిక్యూటివ్‌లకు శాంసంగ్ ఉద్వాసన!

**ముంబై, సెప్టెంబర్ 11:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థ శాంసంగ్ ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వ్యాపారం మందగించడంతో భారత్‌లోని కార్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్‌లుగా విధులు నిర్వహిస్తున్న 200 మందిని తొలగించనుంది. మొత్తం 2వేల మందికిపైగా ఉన్న ఎగ్జిక్యూటివ్‌లలో దాదాపు 10శాతం మందిపై ఈ ప్రభావం పడనుంది. సంబంధిత వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించారు. యూజర్ల డిమాండ్ తగ్గడంతో శాంసంగ్ విక్రయాలు క్షీణించాయి. దీంతో స్మార్ట్‌ఫోన్ వ్యాపారంలో శాంసంగ్ వాటా క్రమంగా తగ్గింది. ఈ క్రమంలో కంపెనీ ఖర్చులను తగ్గించే పనిలో పడింది. అందులో భాగంగా లేఆఫ్‌ల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సపోర్ట్ ఫంక్షన్ విభాగంలోనే తొలగింపులు ఉండనున్నాయి. ఉద్యోగం కోల్పోయిన వారికి ఒప్పందం ప్రకారం మూడు నెలల వేతనం, ఇతరత్రా ప్యాకేజీలు ఇవ్వనున్నారు. అయితే ఈ ప్రకటనను కంపెనీ వెల్లడించక ముందే ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాన్వేషణ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శాంసంగ్ గతంలో వృద్ధిపథంలో దూసుకుపోతున్న తరుణంలో ఉద్యోగుల జీతాలను దాదాపు రెట్టింపు



చేసింది. ప్రస్తుతం వ్యాపారం గణనీయంగా మందగించడంతో దిద్దుబాటు చర్యలకు సిద్ధమైంది. అయితే దీపావళి తర్వాత కూడా విక్రయాల్లో పురోగతి కనిపించకపోతే లేఆఫ్‌లు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గతేడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ విభాగంలో శాంసంగ్ వాటా 18.4శాతంగా ఉండేది. ఈ యేడాది అదే సమయానికి 18.1 శాతానికి పడిపోయింది. గత త్రైమాసికంలో షావోమీ 18.9 శాతం వాటా, వివో 18.8శాతం వాటా కలిగి ఉంది.

## నాలుగేళ్ల కనిష్టానికి క్రూడ్ ధరలు

**ముంబై, సెప్టెంబర్ 11:** గ్లోబల్ మార్కెట్లలో క్రూడాయిల్ ధరలకు అనుగుణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయ ధరలను చమురు కంపెనీలు మార్పులు చేస్తుంటాయి. అయితే ఈ క్రమంలో క్రూడ్ ధరలు ఏకంగా 4 యేళ్ల కనిష్టానికి చేయడంతో భారతీయ వాహన ప్రియుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. దీపావళిలోపు రేట్ల తగ్గింపు గిఫ్ట్ మోడీ ప్రభుత్వం అందించాలని ఆశిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి త్వరలో శుభవార్త వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ప్రపంచ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు వేగంగా పడిపోవడం ఆశలను పెంచుతున్నాయి. వాస్తవానికి డిమాండ్ పడిపోవచ్చనే అంచనాలు క్రూడాయిల్ ధరలను దాదాపు 33 నెలల కనిష్టానికి తగ్గించాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డబ్ల్యూటిఐ ముడిచమురు అక్టోబర్ ఫ్యూచర్స్ 3.5శాతం పడిపోయి బ్యారెల్‌కు 66.34 డాలర్లకు చేరుకుంది. అలాగే బ్రెంట్ ముడి చమురు నవంబర్ ఫ్యూచర్స్ కూడా బ్యారెల్ 69.70 డాలర్లకు పడిపోయింది. దీంతో క్రూడాయిల్ ధరలు 70 డాలర్ల కంటే తక్కువగా 2021 స్థాయికి తగ్గడం విశేషం. ముడి చమురు ధరల పతనానికి అనేక కారణాలున్నాయి. చైనాలో వినియోగం క్షీణించడం ఒపెక్ దృక్పథాన్ని బాగా ప్రభావితం చేసింది. దీని కారణంగా వారి డిమాండ్ అంచనా గతనెలలో కూడా తగ్గింది. ప్రపంచ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్న ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పెరుగుదల కారణంగా చైనాలో డిమాండ్ తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద ముడి చమురు కొనుగోలుదారైన చైనా కొనుగోళ్లను తగ్గిస్తోంది. దీంతోపాటు ఫ్రాన్సిస్ తుపాను కూడా సరఫరాపై ప్రభావం చూపుతోంది. ఇక భారతదేశం విషయానికి వస్తే, ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు ఈ యేడాది మార్చిలో ఇంధన ధరలను తగ్గించాయి. మార్చి 14, 2024న పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు రూ.2 తగ్గింది. ఈ విషయాన్ని ప్రభుత్వ చమురు మార్కెటింగ్‌కంపెనీలు ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రకటించాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి తగ్గింపులను వారు వాహనదారులకు అందించ లేదు. అయితే క్రూడాయిల్ భారీగా పతనం కావడంతో ఇంధన ధరలు తగ్గుతాయన్న అంచనాలు మరోసారి పెరిగాయి.





## 20 లక్షల కోట్లకు భారత్ 'ఇవి' మార్కెట్: నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇదే స్థాయిలో కొనసాగితే 2023 నాటికి దేశ ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని తెలిపారు. అలాగే అదే సమయానికి యేటా కోటి ఇవి వాహనాలు అమ్ముడవుతాయని అంచనా వేశారు. సియామ్ వార్షిక సదస్సులో మాట్లాడిన రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ, 2030 నాటికి ఇవి ఫైనాన్సింగ్ మార్కెట్ రూ.4 లక్షల కోట్లకు చేరవచ్చు. అలాగే భారత ఆటోమొబైల్ రంగం 5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యం ఉంది. ప్రస్తుతం దేశంలో 30 లక్షల ఇవిలు రిజిస్టర్ అయ్యాయి. మొత్తం అమ్మకాల్లో 56శాతం టూ-వీలర్లు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇవి విక్రయాలు 45 శాతం పెరిగాయని గడ్కరీ చెప్పారు. ఇదే సమావేశంలో పాత వాహనాల స్క్రాపేజ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు స్క్రాపేజ్ చేసే వాహనాలకు బదులు కొత్త వాటిపై 3శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నాయి. మరిన్ని ప్రయోజనాలతో పరిశ్రమ స్క్రాపేజ్ విధానాన్ని ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో మరో రెండేళ్లలో ఇవి ధరలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో సమానంగా మారుతుందని గడ్కరీ ప్రస్తావించారు.


## అదానీతో ఒప్పందంపై కెన్యాలో విమానాశ్రయ సిబ్బంది ఆందోళన

**కెన్యా, సెప్టెంబర్ 11:** కెన్యా ప్రభుత్వం, అదానీ గ్రూప్ మధ్య జోమో కెన్యాట్టా అంతర్జాతీయ విమానాశ్రయ సుందరీకరణ, అభివృద్ధిపై జరగనున్న ఒప్పందాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు. బిల్డ్ అండ్ ఆపరేట్ విధానంలో జరగనున్న ఈ ఒప్పందం కింద ఎయిర్‌పోర్టు 30యేళ్ల పాటు అదానీ గ్రూప్ నిర్వహణలో ఉండనుంది. ఎయిర్‌పోర్టులో అత్యాధునిక సౌకర్యాలు, అదనపు రన్‌వే, టెర్మినల్‌ను నిర్మించనున్నారు. కెన్యా ఎయిర్‌పోర్టు వర్కర్స్ యూనియన్ మాత్రం ఈఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది జరిగితే చాలా ఉద్యోగాలుపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఒప్పందంలోని నియమ నిబంధనలు కెన్యాకు ప్రతికూలంగా ఉన్నాయని చెబుతోంది. వాస్తవానికి గత వారమే అదానీ గ్రూప్‌తో మిగిలిన చర్చలను విరమించుకోవాలని ఉద్యోగ సంఘం హెచ్చరించింది. లేకపోతే సమ్మెకు వెళతామని తేల్చి చెప్పింది. ఉద్యో గుల సమ్మె కారణంగా విమానాల రాకపోకల్లో జాప్యం నెలకొందని కెన్యా ఎయిర్‌వేస్ ప్రకటిం చింది. కొన్ని సర్వీసులు రద్దయ్యే అవకాశం కూడా ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సోమవారం కెన్యా కోర్టు ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. లాసొసైట్, కెన్యా మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన కేసు విచారణ జరిగే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకే తాల మధ్య నష్టాల్లో మొదలైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. సెన్సెక్స్ ఉదయం 81,928.12 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లో కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 398 పాయింట్లు నష్టపోయి 81,523 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 122 పాయింట్లు



నష్టపోయి 24,918 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఒఎన్‌జిసి, విప్రో, ఎస్‌బిఐ, హిండాల్కో, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, అదానా ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, కోల్‌ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.